# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 08, మార్చి 2026 | 16 పేజీలు






2లో

## మహిళా సాధికారతే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ

### మహిళా దినోత్సవ వేడుకల్లో మేయర్,కలెక్టర్, మంత్రి కొండా సురేఖ

వరంగల్ సిటి మార్చి7 ప్రభాతవార్త మహిళా సాధికారతే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర అటవీ,పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. శనివారం వరంగల్‌లోని సాయి కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం ముస్లిం మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్ల ను వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,జి డబ్ల్యూ ఎం సి నగర మేయర్ గుండు సుధారాణితో కలిసి మంత్రి కొండా సురేఖ పంపిణీ చేశారు.

- కార్యాలయంలో లేని పహనీలు..
- బయట వ్యక్తుల వద్ద ప్రత్యక్షం..!
- రెవెన్యూ రికార్డుల నిర్వహణలో తీవ్ర అలసత్వం..
- విచారణకు బాధితుల డిమాండ్..!

## తహసీల్దార్ కార్యాలయంలో రికార్డుల

# మాయం?




2లో

మహదేవపూర్, ప్రభాతవార్త జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల రెవెన్యూ కార్యాలయం వివాదాలకు నిలయంగా మారుతోంది. రైతుల భూములకు రక్షణగా ఉండాల్సిన ప్రభుత్వ రికార్డులు కార్యాలయం నుండి మాయమవ్వడం ఇప్పుడు మండలంలో కలకలం రేపుతోంది. ముఖ్యంగా గత దశాబ్ద కాలానికి సంబంధించిన కీలకమైన పహనీలు కార్యాలయంలో అందుబాటులో లేకపోవడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## వనాన్ని వదిలి.. ఆయుధాలు విడిచి..

## 130మంది మావోయిస్టుల

# లొంగుబాటు..

### ఎర్ర.. ఎర్ర దారుల్లో.. ఎర్రాని దారుల్లో.. నాడు ఎదిరించి పోరాడిరమ్మ.. నేడు జనంలోనే కలిసిపోయిరమ్మ.. శాంతికి తెలంగాణలో పెద్దపీట.. సిఎం రేవంత్‌రెడ్డి

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో :

అసలే ఎండకాలం.. ఆపై దండకారణ్యంలో ఆకులు రాల్చేకాలం.. ఇది మావోయిస్టులకు ప్రతియేట కరువుకాలం.. గత కొద్ది రోజులుగా ండకారణ్యంలో చెట్ల నుండి ఆకులు రాలిపోతున్న శబ్దాలే వినిపిస్తున్నాయి. తుపాకుల తూటాల శబ్దాలు కనుమరు గయ్యాయి. ఇప్పుడు అరణ్యంలో పక్షుల కిలకిల రాగాలు.. కౄరజంతువులు అరుపులు.. రాలిపోతున్న ఎండుటాకుల శబ్దాలు కొద్దొగొప్పా వాగుల్లో.. వంకల్లో.. సెలయేరుల్లో... జాలువారిపోతున్న జలాల శబ్దాలు.. వాగుల వెంట పశుపక్షాతులు తప్ప.. నీటి కోసం వచ్చేవారు కానీ, ఆ నీటిలో స్నానాలు చేసేవారు కానీ, దండకారణ్యాలలో ఆ దృశ్యాలు కనుమరుగైపోయాయి.



2లో



2లో

- మహిళల అభివృద్ధే దేశాభివృద్ధి
- నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం

## సహనానికి మారు పేరు అమ్మ

మహబూబాబాద్ ప్రతినిధి, మార్చి7,ప్రభాతవార్త: మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తే సమాజ అభివృద్ధితో పాటు దేశం అభివృద్ధి దిశగా పయనిస్తుంది. నేటి సమాజంలో పురుషులకు దీటుగా మహిళలు అన్ని రంగాల్లో రాణించడం శుభపరిణా మంగా చెప్పుకొవచ్చు. మొదటగా 1917లో సెయింట్ పీటర్స్ బర్గ్లో మహిళ దినోత్సవాన్ని జరుపుకోవడం తో ఈ వేడుక ప్రారంభమైంది. దేశిభివృద్ధిలో మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ఎంతగానో దోహదపడుతున్నారు.

## తహసీల్దార్ కార్యాలయంలో

# రికార్డుల మాయం..!?

- కార్యాలయంలో లేని పహనీలు..బయట వ్యక్తుల వద్ద ప్రత్యక్షం..!

- రెవెన్యూ రికార్డుల నిర్వహణలో తీవ్ర అలసత్వం...

- విచారణకు బాధితుల డిమాండ్..!

**మహదేవపూర్, మార్చి 7, ప్రభాతవార్త** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల రెవెన్యూ కార్యాలయం వివాదాలకు నిలయంగా మారుతోంది. రైతుల భూములకు రక్షణగా ఉండాల్సిన ప్రభుత్వ రికార్డులు కార్యాలయం నుండి మాయమవ్వడం ఇప్పుడు మండలంలో కలకలం రేపుతోంది. ముఖ్యంగా గత దశాబ్ద కాలానికి సంబంధించిన కీలకమైన పహనీలు కార్యాలయంలో అందుబాటులో లేకపోవడంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### -ఏయే ఏళ్ల రికార్డులు మాయం..?

విశ్వసనీయ సమాచారం ప్రకారం..కార్యాలయంలో కాళేశ్వరం గ్రామానికి చెందిన 2012-13, 2013-14, 2015-16, 2017-18 సంవత్సరాలకు సంబంధించిన పహనీలు కనిపించడం లేదు. ప్రభుత్వ రికార్డు గదిలో భద్రంగా ఉండాల్సిన ఈ పత్రాలు అదృశ్యం కావడం వెనుక పెద్ద నెట్‌వర్క్ పనిచేస్తోందనే ఆరోపణలు వస్తున్నాయి.

### -ఆఫీసులో లేవు.. బయట మాత్రం ఉన్నాయి..!

చిత్రమేమిటంటే సామాన్య రైతులు తమ భూముల వివరాల కోసం కార్యాలయానికి వెళ్తే "రికార్డులు లేవు" అని సమాధానం చెబుతున్న అధికారులు, అదే రికార్డులు బయట కొంతమంది ప్రైవేటు వ్యక్తుల వద్ద, బ్రోకర్ల వద్ద ప్రత్యక్షమవ్వడం చర్చనీయాంశంగా మారింది. కార్యాలయంలోని కొందరు సిబ్బంది కుమ్మక్కై కీలక పత్రాలను బయట వ్యక్తులకు చేరవేస్తున్నారా..? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

### -ఒకే ఏడాదికి రెండు రకాల పహనీలు..?

మరింత విస్తుగొలిపే విషయం ఏమిటంటే కాళేశ్వరం గ్రామ శివారు 2015-16 సంవత్సరానికి సంబంధించి రెండు రకాల పహనీలు చలామణిలో ఉన్నట్లు తెలుస్తోంది. ఒకే సర్వే నంబర్‌కు వేర్వేరు పేర్లతో రికార్డులు సృష్టించడం లేదా దిద్దుబాట్లు చేయడం వంటి అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు వస్తున్నాయి. దీనివల్ల అసలైన భూ యజమానులు కోర్టుల చుట్టూ, కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీనిపై బాధితులు పలు మార్లు తహసీల్దార్‌కు ధరఖాస్తు చేసుకున్న కూడా అందుబాటులో ఉన్న రికార్డులు మాత్రమే ఇచ్చాము. మా దగ్గర లేని వాటిని మేమేల ఇస్తాము అని సమాధానం చెప్తున్నారు. మీ కార్యాలయంలో రికార్డులు లేవు సరే వేరే వ్యక్తుల వద్ద ఆ పహనీలు ఎలా ఉన్నాయని ధరఖాస్తు పూర్వకముగా కోరినప్పటికీ ఎలాంటి స్పందన రాలేదని భాదితులు తెలియజేశారు. రికార్డుల మాయం వెనుక ఉన్న అసలు సూత్రధారులెవరో తేల్చాలని బాధితులు కోరుతున్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక విచారణ జరిపి, రికార్డులను పునరుద్ధరించడమే కాకుండా, బాధ్యులైన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

### వనాన్ని వదిలి.. ఆయుదాలు విడిచి..

# 130మంది మావోయిస్టుల లొంగుబాటు..

ఎర్ర.. ఎర్ర దారుల్లో.. ఎర్రాని దారుల్లో..

నాడు ఎదిరించి పొరాడిరమ్మ.. నేడు జనంలోనే కలిసిపోయిరమ్మ..

శాంతికి తెలంగాణలో పెద్దపీట.. సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో :**

అసలే ఎండకాలం.. ఆపై దండకారణ్యంలో ఆకులు రాల్చేకాలం.. ఇది మావోయిస్టులకు ప్రతియేట కరువుకాలం.. గత కొద్ది రోజులుగా దండకారణ్యంలో చెట్ల నుండి ఆకులురాలిపోతున్న శబ్దాలే వినిపిస్తున్నాయి. తుపాకుల తూటాల శబ్దాలు కనుమరుగయ్యాయి. ఇప్పుడు అరణ్యంలో పక్షుల కిలకిల రాగాలు.. కౄరజంతువులు అరుపులు.. రాలిపోతున్న ఎండుటాకుల శబ్దాలు కొద్దొగొప్పొ వాగుల్లో.. వంకల్లో.. సెలయేరుల్లో... జాలువారిపోతున్న జలాల శబ్దాలు.. వాగుల వెంట పశుపక్షాతులు తప్ప.. నీటి కోసం వచ్చేవారు కానీ, ఆ నీటిలో స్నానాలు చేసేవారు కానీ, దండకారణ్యాలలో ఆ దృశ్యాలు కనుమరుగైపోయాయి. ఆదివాసీ ప్రజలు.. అన్నల కోసం అంతోఇంతో ఆకలితో వస్తే.. ఏళ్లతరబడి అన్నంపెట్టిన ఆ పేదింటి చేతులు.. ఇప్పుడు ఎవరికైన పెడుదామన్న అడవులలో అన్నలు లేకుండాపోయారు. ఆకలి అంటూ వచ్చేవారు కరువయ్యారు. ఇంతకాలం కన్నతల్లిలా కడుపులో పెట్టుకున్న పచ్చటిచెట్లు, పొదల పొదల గట్లు తొమ్మిదిగుట్టలుగా ఉన్న కర్రగుట్టలు సిన్నబోతున్నాయి. అడవుల్లో అన్నల అడుగుల శబ్దాలు కరువైపోయాయి. అనాడు ప్రజల కోసం.. ఎర్ర ఎర్ర దారుల్లో.. ఎర్రని దారుల్లో.. నాడు ఎదిరించి పొరాడిరమ్మ.. నేడు దేశ కాలగతులకు తలొగ్గి అడవిని వదిలి.. ఆయుదాలు విడిచి జనంలోనే కలిసిరమ్మ.. మావోయిస్టుల చరిత్ర రానున్న కాలంలో పాఠ్యపుస్తకాలకే పరిమితకానున్నదా..? దేశంలో మావోయిస్టు, దాని అనుబంధ విప్లవ గ్రూపులను 2026మార్చి 31కల్ల కూకటివేళ్లతో పీకివేయాలన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ధిష్ట ప్రణాళికలతో చేపట్టిన ఆపరేషన్ కగార్ 1, ఆపరేషన్ కగార్ 2 రెండు సంవత్సరాల కాలంలో పాలకప్రభుత్వాలు సత్ఫలితాలనే ఇచ్చింది. అందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం ఆధేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మావోయిస్టులు వనం విడిచి జనంలోకి రావాలని..

పునరవాసం కల్పిస్తామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పెట్టిన పథకాలు మావోయిస్టులను ఎంతగానో ఆకర్షించింది. దీనికితోడు దండకారణ్యాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భద్రత బలగాలు అరణ్యాలను నలుదిక్కుల చుట్టుముట్టి డేఘా కండ్లతో పగలు, రేయి అనే తేడా లేకుండా జల్లెడ పడుతుండడంతో మావోయిస్టు దళాలకు అక్కడ పరిస్థితులు ప్రతికూలంగా మారడం.. పొరాటంలో ప్రాణాలు కోల్పోవడం తప్ప.. ఇక తుపాకి గొట్టం ద్వారా రాజ్యాధికారం ఇక రాదు.. బుల్లెట్‌ను పక్కనపెట్టి ప్రజాస్వామ్య బ్యాలెట్ వైపు మావోయిస్టు పార్టీకి చెందిన అగ్రనేతలు కేంద్ర, రాష్ట్ర కమిటీల సుప్రీమ్ నేతలు లొంగుబాటు దిశగా అడుగులు వేయడంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, చత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర, కర్ణాటక లాంటి రాష్ట్రాలలో ప్రజాప్రభుత్వాలు మావోయిస్టు పార్టీ సభ్యులకు లొంగుబాట్లకు సానుకూలంగా వాతవారణం కల్పించారు. అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, డిజిపి శివధర్ రెడ్డి, ఎస్ఐబి చీఫ్ సుమతి, గ్రేహౌండ్స్ అధికారులు విజయ్‌కుమార్, అనిల్‌కుమార్‌లు కొంతకాలం క్రితం లొంగిపోయిన మావోయిస్టులకు మంచి పునరావాసం, వారి ఆరోగ్యం, ఆర్థిక పరిస్థితి సానుకూల వాతవారణం ప్రజాస్వామ్యంపై పరిపూర్ణమైన భరోసా కల్పించడంతో లొంగిపోయిన వారిచేతనే అజ్ఞాతంలో ఉన్నవారితో సంప్రదింపులు జరిపి లొంగుబాట్లకు మార్గాలు సుగమనం చేసారు. దీనితో శనివారం 130మంది మావోయిస్టు పార్టీ నేతలు తెలంగాణ రాష్ట్ర రాజధాని హైద్రాబాద్‌లోని బంజారాహిల్స్ కమాండ్ కంట్రోల్ రూం సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో 126మంది ఆయుదాలను అప్పగించి ప్రభుత్వం ముందు లొంగిపోయారు. తెలంగాణ ప్రాంతానికి చెందిన కేంద్ర కమిటీ నేత దేవ్‌జీ అలియాస్ తిప్పిరి తిరుపతికి చెందిన పిఎల్జిఏ మొత్తం కమిటీ సభ్యులు, ఆయన గన్‌మెన్‌లు మావోయిస్టు రాష్ట్ర కీలకనేతలు బడే చొక్కారావు, నూనే నర్సింహారెడ్డి, మల్లారెడ్డిలకు చెందిన గన్‌మెన్‌లు భద్రచాలం ప్రాంతానికి చెందిన ఇద్దరు గద్వాల ప్రాంతానికి చెందిన మరో ఇద్దరు మావోయిస్టు నేతలు, తెలంగాణకు చెందిన 30మంది మావోయిస్టులు, చత్తీస్‌ఘడ్‌కు చెందిన టెక్నికల్ కంప్యూటర్ అపరేటర్స్, సిగ్నల్ ఆపరేటర్స్ లొంగిపోయినవారిలో ఉన్నారు. ఎక్కువ మంది మావోయిస్టులు తెలంగాణ ప్రభుత్వం ముందు లొంగిపోవడం ఇక్కడి ప్రభుత్వం మావోయిస్టులకు కల్పిస్తున్న పునరవాస కార్యక్రమం అంత గొప్పదిగా భావిస్తున్నారు. ఇది ఇలా ఉండగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మావోయిస్టు రాష్ట్ర కార్యదర్శి ప్రముఖ దివంగత సినీ నటుడు కాకరాల సత్యనారయణ కూతురు మాధురి అలియాస్ షకీలతో పాటు ఎవోబి ప్రాంతానికి చెందిన మరో అగ్రనేత చలసాని నవత అలియాస్ చంద్రలు లొంగిపోవడం విశేషం. లొంగిపోయిన 130మందిలో 126 మంది మావోయిస్టులు అధునాతన ఆయుదాలు ఒక ఎల్జిఎం, ఎకె 47 31, నిస్సాస్ 21, ఎస్ఎల్ఆర్ 21లతో పాటు అనేక వివిద రకాలకు చెందిన ఆయుదాలు అప్పగించి ప్రభుత్వం ముందు లొంగిపోయారు.

**శాంతి చర్చల ద్వారానే ఎదైన సాధ్యం.. రాష్ట్ర ముఖ్యమంత్రి**

అటు దేశంలోను, ఇటు రాష్ట్రంలోను నేడు ప్రపంచ పశ్చిమాసియాలో నెలకొని ఉన్న సమస్యలు ఎమైన శాంతిచర్చల ద్వారానే ఇరువర్గాలు సామరస్యదోరణిలో శాంతియుత వాతవారణంలో ప్రతిసమస్యకు పరిష్కారం లభిస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి లొంగిపోయిన మావోయిస్టుల ఉద్దేశించి సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో మొదటి నుండి మావోయిస్టులకు నాటి 1993 మావోయిస్టుల పునరవాస పథకాన్ని పున:రుద్ధరించి గడిచిన రెండు సంవత్సరాలుగా ఎక్కడ ఎవరికి తుపాకి గుండు పేలకుండా శాంతియుత చర్చల ద్వారానే సమస్యల పరిష్కారం దొరుకుతుందని విప్లవంతో తుపాకి గొట్టం ద్వారానే అన్ని సమస్యలు పరిష్కారం కావని, అజ్ఞాతాన్ని వీడి, ఆయుదాలు వదిలి జనజీవన స్రవంతిలోకి రావాలని తాము ఇచ్చిన పిలుపుకు ఇప్పటి వరకు రాష్ట్రంలో 721మంది ఆయుదాలు వదిలి లొంగిపోయారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. లొంగిపోయిన వారికి రాష్ట్రంలో వారు కోరుకున్న చోట ఇంటిస్థలం, ఇండ్లు, ఆర్థికంగా పురోగతి పునరవాసం కల్పిస్తున్నామన్నారు. అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టు కేంద్ర కమిటీ అగ్రనేత నాటి కొండపల్లి సీతరామయ్య తర్వాత అంతటి హోదా ఉన్న మావోయిస్టు అగ్రనేత ముప్పాల లక్ష్మణ్‌రావు అలియాస్ గణపతి తన అనుచరగణంతో జనజీవన స్రవంతిలోకి రావాలని, వృద్ధాప్యంలో ఉన్న మీకు ఆరోగ్యరిత్యా వైద్యం, నివాసం అన్ని విధాల ఏర్పాట్లు చేసే బాధ్యత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని రాష్ట్రంలో మరో ఏడుగురు మావోయిస్టులు ఉన్నట్లు పోలీస్ ఇంటలిజెన్స్ వర్గాలు వెల్లడిస్తున్నాయన్నారు. కొద్ది రోజుల క్రితం లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేతలతో తాను చర్చలు జరిపానని, వారి ఆలోచన విధానాలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లానని, రాష్ట్రస్థాయిలో స్వచ్ఛందంగా ఆయుదాలతో లొంగిపోతున్న మావోయిస్టులకు తెలంగాణ రాష్ట్ర పరిదిలో ఉన్న అన్ని నిబంధనలను వర్తింపజేస్తామని, వారు కోరిన విధంగా లొంగిపోయిన వారికి ఆర్థికంగా మరింత పెద్ద మొత్తంలో వెసులుబాటు కల్పిస్తామని సిఎం రేవంత్ రెడ్డి వారికి అభయం ఇచ్చారు. బుల్లెట్‌తో ఏ సమస్య పరిష్కారం కాదని, ఆయుదాలు ఉండవల్సింది.. కేవలం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రక్షణ సిబ్బంది, పోలీసుల వద్ద మాత్రమే ఆయుదాలు ఉండాలని మరెవరి చేతిలో ఆయుదాలు ఉండరాదని బుల్లెట్ ద్వారా సమస్యలు పరిష్కారం కాదని, ప్రజలు నమ్ముకున్న బ్యాలెట్ ద్వారానే మనమంత ముందుకు సాగుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లొంగిపోయిన మావోయిస్టులకు భరోసా కల్పించారు.



## మహిళా సాధికారతే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ

మహిళా దినోత్సవ వేడుకల్లో మేయర్, కలెక్టర్, మంత్రి కొండా సురేఖ

**వరంగల్ సిటి మార్చి7 ప్రభాతవార్త** మహిళా సాధికారతే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర అటవీ,పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. శనివారం వరంగల్‌లోని సాయి కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం ముస్లిం మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్ల ను వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,జి డబ్ల్యూ ఎం సి నగర మేయర్ గుండు సుధారాణితో కలిసి మంత్రి కొండా సురేఖ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముస్లింల అభ్యున్నతి,వారి సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. ఒకప్పుడు మహిళలను వంటింటికే పరిమితం చేసేవారని,కానీ నేడు ప్రపంచ ప్రగతికి మహిళలు రథచక్రాలుగా మారారని పేర్కొన్నారు. మహిళా సాధికారత కోసం తెలంగాణలో రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, అందుకు తానే ఒక ఉదాహరణనని మంత్రి సురేఖ తెలిపారు. గతంలో మహిళా సంఘాలు అంటే స్వయం ఉపాధి మాత్రమే ఉండేదని, కానీ ప్రజా ప్రభుత్వంలో మహిళా సంఘాలు పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి చేరుకున్నాయని అన్నారు. మహిళలు కేవలం కుట్లు, అల్లికలకు మాత్రమే పరిమితం కాదని, వారు సంపద సృష్టికర్తలని మంత్రి సురేఖ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం స్ఫూర్తి సమాన పనికి సమాన వేతనం అనే నినాదమని,లింగ వివక్షత లేకుండా మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు.రానున్న రోజుల్లో మహిళల అభివృద్ధి కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడతామని మంత్రి కొండా సురేఖ తెలిపారు.అనంతరం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 లో భాగంగా 35 డివిజన్ లో ఏర్పాటు చేసిన స్వచ్ఛత కార్యక్రమం లో మంత్రి కొండా సురేఖ నగర మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలిసి పాల్గొన్నారు. నగర పరిశుభ్రతకు కలిసి కట్టుగా కృషి చేయాలని మంత్రి కోరారు.నగరంలో స్వచ్ఛత కార్యక్రమాలు సిబ్బంది పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు.

# సహనానికి మారు పేరు అమ్మ

- మహిళల అభివృద్దే దేశాభివృద్ధి

- నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**మహబూబాబాద్ ప్రతినిధి, మార్చి7,ప్రభాతవార్త:** మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తే సమాజ అభివృద్ధితో పాటు దేశం అభివృద్ధి దిశగా పయనిస్తుంది. నేటి సమాజంలో పురుషులకు దీటుగా మహిళలు అన్ని రంగాల్లో రాణించడం శుభపరిణామంగా చెప్పుకొవచ్చు. మొదటగా 1917లో సెయింట్ పీటర్స్ బర్గో మహిళ దినోత్సవాన్ని జరుపుకోవడంతో ఈ వేడుక ప్రారంభమైంది. దేశిభివృద్ధిలో మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ఎంతగానో దొహదపడుతున్నారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా వందకు పైగా ఈ ఉత్సవాన్ని జరుపుకుంటున్నారు. నేటి తరం మహిళలు ఆనాటి ఝాన్సీలక్ష్మిబాయి, రాణి రుద్రమదేవి, చాకలి ఐలమ్మ లాంటి వారి పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలి. మహిళలు తమ కుటుంబాలను తీర్చిదిద్దడంతో పాటు సమాజంలో మెరుగైన పాత్ర పోషిస్తూ దేశాభివృద్ధిలో తమ వంతు ప్రాత పోషిచేస్తున్నారు. మహిళ విద్యావంతురాలు అయితే ఆ కుటుంబానికి కాకుండా దేశానికి ఎంతో మేలు జరుగుతుంది. మహిళలు విద్య, ఉపాధి, ఆరోగ్య రంగాల్లో మహిళా సాధికారత సాదించాలి. స్త్రీ శక్తి చాలా గొప్పది, స్త్రీ లేకుంటే సృష్టే లేదు, ఓపిక, సహనానికి మారుపేరు అమ్మ. ఒక కుటుంబంలో స్త్రీ ఒక అమ్మగా, అక్కగా, చెల్లిగా, భార్యగా, కుమార్తెగా అన్ని రకాల పాత్రలను పోషిస్తూ సమాజం కొరకు, దేశం కొరకు పాటు పడుతున్న స్త్రీ యొక్క కృషి ఆమోగం. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నేడు ప్రపంచ దేశాల్లో ఘనంగా జరుపుకోనున్నారు.

# వరంగల్ లో భారీ అగ్నిప్రమాదం

వరంగల్ సిటి మార్చి7 ప్రభాతవార్త

వరంగల్ నగరంలో నిత్యం జనం తో అత్యంత రద్దీగా ఉండే జె.పి.ఎన్ రోడ్ లో శనివారం మధ్యాహ్నం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది.దత్తాత్రేయ ఫర్నిచర్ షాపులో అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో నగరం లో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు.ప్రముఖ దత్తాత్రేయ ఫర్నిచర్ షోరూమ్ షాపులో అగ్నిప్రమాదం సంభవించింది.ఆ షాప్ లో ఫర్నిచర్ (చెక్క సామాగ్రి) ఎక్కువగా ఉండటంతో మంటలు వేగంగా వ్యాపించాయి.దట్టమైన పొగలు పరిసర ప్రాంతాలను కమ్మేశాయి.దట్టమైన పొగ షాపులో నుండి బయటికి రావడం తో




ఎగిసిపడుతున్న మంటలను గమనించిన స్థానికులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని ఫైర్ ఇంజిన్ల తో మంటలను అదుపు చేసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. అగ్నిప్రమాదానికి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ప్రధాన కారణం అని దత్తాత్రేయ ఫర్నిచర్ షాపు యజమాని సతీష్ తెలిపారు.రెండు రోజుల క్రితం కరెంట్ సమస్య ఉంటే రిపేర్ చేపించానని అన్నారు.వేములవాడ తీర్థయాత్ర కోసం మేము ఉండగా ఈ సంఘటన జరిగిందని తెలిపారు.అగ్ని ప్రమాదం లో దాదాపు 50 లక్షల వరకు నష్టం జరిగిందని తెలిపారు.

# సమస్యల పరిష్కారానికే ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక

ఖానాపురం, మార్చి 7, ప్రభాతవార్త

ఖానాపురం గ్రామపంచాయతీ పరిధిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ఉపయోగపడుతుందని సర్పంచ్ దాసరి రమేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంతో పాటు, మనుబోతుల గడ్డ, ధర్మారావుపేట గ్రామాల్లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని సర్పంచ్‌లు దాసరి రమేష్, ఆబోతు శ్రీలత అశోక్, మాద్రాజు వెంకన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఖానాపురం మండల కేంద్రంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్‌ను సర్పంచ్ దాసరి రమేష్ ఉప సర్పంచ్, వార్డు సభ్యులతో కలిసి ప్రారంభించారు. అనంతరం అంగడి సెంటర్‌లో పారిశుధ్య కార్మికులతో కలిసి రోడ్లను ఊడ్చి చెత్తను పోగు



చేశారు. అనంతరం స్కూల్స్, బస్టాండ్ ఆవరణలో శుభ్రత పనులను చేపట్టినట్లు సర్పంచ్ రమేష్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ తో గ్రామంలో పేరుకుపోయిన పారిశుధ్య, పరిసరాల పరిశుభ్రత, సంస్థాగత నిర్వహణ, పాలనపై ప్రజలకు అవగాహన ఉంటుందని ముఖ్యంగా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. పారిశుధ్య,డ్రైనేజీ సమస్యాత్మకంగా సమస్యలకు నిలువైన వార్డులను గుర్తించి తక్షణమే పరిష్కారం చేయడం జరుగుతుందని అన్నారు. ఈ యాక్షన్ ప్లాన్ మార్చి 06 నుండి జూన్ 12 వరకు ఉంటుందని గ్రామస్తులు మహిళా సంఘాల సభ్యులు, ముఖ్యంగా యువకులు అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్‌లు ఉప్పు రాజు, గొడుగు రామ యాకన్న, కొనకటి రాజు, వార్డు సభ్యులు పల్నాటి నిర్మల, కందుల రమాదేవి కామిశెట్టి లక్ష్మి, గుండ్లపెల్లి విజయ్ వేములపల్లి వెంకటప్రసాద్ రావు, భూక్య స్రవంతి ఈలపొంగు కొమురమ్మ అరిఫా ఎండి అజహార్ పంచాయతీ సిబ్బంది పేర్ల రాములు,షఫీ సిబ్బంది గాజుల వీరస్వామి,వెంకటమ్మ, ఐలయ్య, యాకుబీ, పార్వతమ్మ, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి పరామర్శ

దుగ్గొండి, మార్చి 7, ప్రభాతవార్త

మండలంలోని నాచినపల్లి గ్రామానికి చెందిన పటకం సాంబయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. శనివారం మృతుడి కుటుంబాన్ని స్థానిక సర్పంచ్ పెండ్యాల రాజు పరామర్శించారు. ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృతుడి కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ పరామర్శలో ఉపసర్పంచ్ నగరబోయిన కట్టయ్య, బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు జంగ రంగారెడ్డి, మాజీ సొసైటి చైర్మన్ గుడిపెల్లి జనార్ధన్‌రెడ్డి,నాయకులు రాము, అశోక్, కటకం సతీష్, అంద్రు రత్నాకర్‌రెడ్డి, సమ్మయ్య, బలబద్ర రమేష్, మామిడాల వేణు, కటకం రామచంద్రు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని నాచినపల్లి గ్రామానికి చెందిన



మేకల స్వరూప భాస్కర్ దంపతుల కుమార్తె కీర్తన వివాహానికి స్థానిక సర్పంచ్ పెండ్యాల రాజు వివాహానికి హాజరై అక్షింతలు వేసి రూ.10వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెండ్యాల మమత తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

నెక్కొండ, మార్చి 7, ప్రభాతవార్త

నెక్కొండ మండల కేంద్రంలో శనివారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరుల కోసం ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసం పరస్పర ప్రేమ, ఐక్యత, సహనానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. సమాజంలో హిందూ ముస్లిం సోదరభావంతో అందరూ కలిసిమెలిసి జీవించాలని పిలుపునిచ్చారు. మత భేదాలు లేకుండా పరస్పర గౌరవంతో ముందుకు సాగితేనే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. అలాగే బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో రాష్ట్రంలోని మైనార్టీల సంక్షేమానికి ప్రాధాన్యం ఇచ్చి విద్య, వైద్య రంగాల్లో పలు సంక్షేమ పథకాలను అమలు చేసినట్లు గుర్తుచేశారు. మైనార్టీ విద్యార్థుల అభ్యున్నతికి



ప్రత్యేక పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. మాజీ ఎంపీపీ గటిక అజయ్ కుమార్ మాట్లాడుతూ మండల కేంద్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు బీఆర్ఎస్ పార్టీ ముందువరుసలో నిలిచిందన్నారు. భవిష్యత్తులో కూడా ముస్లిం సోదరుల అభివృద్ధికి ఎల్లవేళలా తోడుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సంగని సూరయ్య, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అబ్దుల్ నబి, కొమ్ము రమేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి తాటిపల్లి శివకుమార్, మాజీ జడ్పీటీసీ లావుడ్య సరోజ హరికిషన్, మాజీ వైస్ ఎంపీపీ ధోనికేనా సారంగపాణి, ముస్లిం సోదరులు యండి రఫీ, షబ్బీర్, హమీద్, అమీర్ తదితరులు, పార్టీ కార్యకర్తలు, ముస్లిం మత పెద్దలు, యువకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# విద్యార్థినిలు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి



నర్సంపేట, మార్చి 7, ప్రభాతవార్త

విద్యార్థినిలు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించాలని సిటి ఎస్ఐ స్వాతి అన్నారు. శనివారం నర్సంపేట పట్టణంలోని బాలాజీ మహిళా డిగ్రీ కళాశాలలో ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపల్ మోర్లాల రామరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థినిలు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించడానికి నిరంతరం కృషి చేయాలన్నారు. నేడు మహిళలు కూడా అన్ని రంగాలలో రాణించి దేశ అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషిస్తున్నారని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థినిలు సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండి చదువుతోపాటు క్రీడా సాంస్కృతిక రంగాలలో కూడా రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్‌తో పాటు అధ్యాపకులు రవీందర్, ప్రవీణ్, సురేష్, బిక్షపతి, మధు, రాజ్ కుమార్లతోపాటు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



దుగ్గొండి, మార్చి 7, ప్రభాతవార్త

మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా పరిషత్ సీఈవో రామ్‌రెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం 99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిషత్ తహసీల్దార్ కార్యాలయం చుట్టు,గ్రామ పంచాయతి కార్యాలయం చుట్టు పిచ్చి మొక్కలు లేకుండా శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం గ్రామ పంచయతీ సిబ్బంది చెత్తా చెదారం లేకుండా తొలగించారు. డోజర్‌తో శుభ్రం చేశారు. శనివారం నుండి మార్చి 15 వరకు గ్రామాల్లో పరిశుభ్రత కార్యక్రమాలను చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో లెక్క అరుందతి. ఎంఆర్వో రాజేశ్వర్‌రావు, సర్పంచ్ కామిశెట్టి ప్రశాంత్, పంచాయతీ కార్యదర్శి నూనె వేణు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన వార్డు సభ్యుల శిక్షణ



చెన్నారావుపేట, మార్చి 7, ప్రభాతవార్త

మొదటి విడత చేపట్టిన వార్డు సభ్యుల శిక్షణ శిబిరం శనివారం ముగిసింది. నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ వార్డు సభ్యులకు ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలపై శిక్షణ ఇచ్చి అవగాహన కల్పిస్తుంది. ఇందులో భాగంగా మండలంలో మూడు విడదలుగా శిక్షణ ఏర్పాటు చేశారు. ఐదు రోజులపాటు కొనసాగిన శిక్షణ అనంతరం వార్డు సభ్యులకు సర్టిఫికెట్లు మెటీరియల్ అందించారు. అనంతరం ఎంపీడీవో వెంకటసాయి శివానంద్ వారిని ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఆయేషా పర్వీన్, మాస్టర్ ట్రైనర్లు గొడిశాల వికాస్ గౌడ్, బాదావత్ నిట్టు, మహమ్మద్ హుస్సేన్, సుధాకర్ లు పాల్గొన్నారు.




# గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యం

-గ్రామాల్లో ఘనంగా

'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక'

-ప్రభుత్వ పాఠశాలలో పారిశుద్ధ్య

పనులు చేపట్టిన యంత్రాంగం

-ప్రజల భాగస్వామ్యంతోనే

ప్రగతి సాధ్యం...

మహదేవపూర్, మార్చి 7, ప్రభాతవార్త

తెలంగాణలోని గ్రామాలు, పట్టణాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' కార్యక్రమం మహదేవపూర్, కుదురుపల్లి, పెద్దంపేట గ్రామ పంచాయతీ పరిధిల్లో ఉత్సాహంగా సాగుతోంది. ఇందులో భాగంగా ప్రభుత్వం ప్రకటించిన 99రోజుల కార్యాచరణ ద్వారా



మౌలిక సదుపాయాల కల్పన, స్థానిక సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాల పంపిణీపై అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించారు. కార్యక్రమంలో భాగంగా మహదేవపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక సారిశుద్ధ్య డ్రైవ్ నిర్వహించారు. పాఠశాల ఆవరణలను క్లీన్ చేయడంతో పాటు పేరుపోయిన పాత సామాగ్రిని తొలగించి విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించారు. పెద్దంపేట గ్రామ పంచాయతీ పరిధిలో గల అంగన్‌వాడీ కేంద్రంను శుభ్రపరిచారు. కుదురుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలను శుభ్రపరిచారు. కార్యక్రమంలో మహదేవపూర్ సర్పంచ్ హసీనా బాను-అక్బర్ ఖాన్, పెద్దంపేట సర్పంచ్ బీసుల లావణ్య-రాజేష్, కుదురుపల్లి సర్పంచ్ చల్ల సమ్మిరెడ్డి, ఉపసర్పంచ్, మండల పంచాయతీ అధికారి, కుదురుపల్లి పంచాయతీ కార్యదర్శి ఇందిరా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రావుల సంపత్, వార్డు సభ్యులు, కార్మిక సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.



## మండలంలో జోరుగా 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' పనులు

-గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు నిర్వహించిన సర్పంచ్‌లు

మహముత్తారం, మార్చి 7, ప్రభాతవార్త



మహముత్తారం మండలంలోని రెడ్డిపల్లి, పోలారం గ్రామపంచాయతీల్లో 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా శనివారం పారిశుద్ధ్య కార్యక్రమాలు ముమ్మరంగా సాగాయి. గ్రామాల్లోని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను శుభ్రం చేస్తూ ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. రెడ్డిపల్లి గ్రామంలో సర్పంచ్ సగులం అనసూర్య-నర్సింహ ఆధ్వర్యంలో ప్రైమరీ స్కూల్, అంగన్‌వాడీ సెంటర్ ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి, పరిసరాలను శుభ్రం చేశారు. అదేవిధంగా పోలారం గ్రామ పంచాయతీ పరిధిలోని ఉట్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో సర్పంచ్ రాజబాబు ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. పాఠశాల ఆవరణలో పరిసరాలను శుభ్రం చేసి విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించేలా చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ రుక్మిణీ-చందర్, వార్డు సభ్యులు హట్కర్ సరిత-రమేష్, అమిలి సత్తెమ్మ, ఏసుగు మౌనిక-రాజేందర్, వేల్పుల రాజేశ్వరి, సంతు, పంచాయతీ కార్యదర్శి గౌసొద్దిన్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయంలో 'ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక' స్వచ్ఛతా కార్యక్రమం

-పరిసరాల పరిశుభ్రతలో భాగస్వాములైన కార్యాలయ సిబ్బంది

కాటారం, మార్చి 7, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన '99 రోజుల ప్రజా పాలనప్రగతి ప్రణాళిక' యాక్షన్ ప్లాన్‌లో భాగంగా శనివారం కాటారం మండల తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో భారీ ఎత్తున శుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎ.నాగరాజుతో పాటు కార్యాలయ సిబ్బంది అందరూ ఉత్సాహంగా పాల్గొని శ్రమదానం చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు కార్యాలయాల్లో పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను క్లియర్ చేయడంతో పాటు, కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడమే లక్ష్యంగా ఈ డ్రైవ్ చేపట్టారు. సిబ్బంది స్వయంగా చీపుర్లు పట్టి కార్యాలయ ఆవరణలోని పిచ్చి మొక్కలను తొలగించి, చెత్తాచెదారాన్ని శుభ్రం చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ నాగరాజు మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన సేవలందించడంతో పాటు కార్యాలయ వాతావరణం ఆహ్లాదకరంగా ఉండాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. 99 రోజుల ప్రణాళికలో భాగంగా నిర్దేశించిన అన్ని లక్ష్యాలను పూర్తి చేసి, ప్రజా పాలనను విజయవంతం చేస్తామని ఆయన పేర్కొన్నారు. నాయబ్ తహశీల్దార్ రామ్మోహన్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## పదో తరగతి విద్యార్థులకు అండగా 'స్వయంకృషి'

-జడ్పీ పాఠశాలలో విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత

-పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

-స్వయంకృషి ఫౌండర్ కొట్టే సతీష్ పిలుపు

కాటారం, మార్చి 7, ప్రభాతవార్త



స్వయంకృషి సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కాటారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు మరియు ఇతర స్టేషనరీ సామాగ్రిలను స్వయంకృషి ఫౌండర్ కొట్టే సతీష్ ఆధ్వర్యములో శనివారం పంపిణీ చేశారు. సంస్థ ఫౌండర్ కొట్టే సతీష్ మాట్లాడుతూ..నేటి బాలలే రేపటి పౌరులుగా విద్యార్థులు పట్టుదలతో చదివి మీ తల్లిదండ్రులకు చదువు నేర్పిన గురువులకు జన్మనిచ్చిన ప్రాంతానికి గొప్ప పేరు తీసుకురావాలని, విద్యార్థులే దేశానికి పట్టుకొమ్మలు అని దేశాభివృద్ధిలో భాగ్యస్వామ్యం కావాలని విద్యార్థులు అన్ని అవకాశాలను వినియోగించుకొని రానున్న 10వ తరగతి పరీక్షలలో మంచి మార్కులు సాధించి, ఉన్నత శిఖరాలను అందుకోవాలని విద్యార్థులకు ఉపయోగపడే విధంగా 10వ తరగతి వార్షిక పరీక్షల సమీపిస్తున్న సమయంలో విద్యార్థులకు పరీక్షల సామాగ్రి ఇస్తున్నామని, వాటిని సరిగా వినియోగించుకుని మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. విద్యార్థులకు అండజేయటంలో కృషిచేసిన స్వయంకృషి ఫౌండర్ కొట్టే సతీష్ మరియు వారి బృందానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమములో స్వయంకృషి సభ్యులు సుమన్, సందీప్, బాలరాజు , రాజబాపు, సంజయ్ పాల్గొన్నారు.

## కేయు మహిళ బాక్సింగ్ జట్టు ఎంపిక

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 7 ప్రభాతవార్త :

కాకతీయ యూనివర్సిటీ ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ మహిళా బాక్సింగ్ జట్టును ఎంపిక చేసినట్లు యూనివర్సిటీ క్రీడా కార్యదర్శి ఆచార్య వై.వెంకయ్య తెలిపారు. పంజాబ్ రాష్ట్రంలోని ఎల్పియు యూనివర్సిటీలో జరిగే పోటీలలో ఈ జట్టు పాల్గొంటుందని ఆచార్య వెంకయ్య తెలిపారు.



## ప్రభుత్వ బడుల రూపురేఖలు మార్చడమే లక్ష్యం

కాటారం, మార్చి 7, ప్రభాతవార్త



ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం కాటారం మండల కేంద్రంలోని ప్రైమరీ, జడ్పీహెచ్ పాఠశాల ఆవరణలో స్వచ్ఛతహీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో ఉన్న పిచ్చి చెట్లను తొలగింపజేశారు. అదేవిధంగా పేరుకుపోయిన చెత్తను తొలగించేసి శుభ్రపరిచారు. గంగారం. చిదినేపల్లి జీపి పరిధిలోని దంతాలపల్లి పాఠశాలలో స్వచ్ఛతహీ కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలో పారిశుద్ధ్య పనులను చేపట్టారు. కార్యక్రమంలో గంగారం సర్పంచ్ బండం శోభరాణి, చిదినేపల్లి సర్పంచ్ బాల్నే జగదీశ్వర్ రెడ్డి, ఉప సర్పంచ్ నగేష్, వార్డు సభ్యులు మహేందర్, స్థానిక ప్రజాప్రతినిధులు, కాటారం, గంగారం, చిదినేపల్లి పంచాయతీ కార్యదర్శులు మహమ్మద్ షఫీర్ ఖాన్, బీరెల్లి కరుణాకర్, దేవేందర్, చిదినేపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరివెద్ది సత్యనారాయణ, ఉపాధ్యాయురాలు సౌమ్య, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## దామెరకుంటలో అంబేద్కర్ యువజన కమిటీ ఏర్పాటు

కాటారం, మార్చి 7, ప్రభాతవార్త



అంబేద్కర్ యువజన సంఘం మండల అడ్ హక్ కమిటీ అధ్యక్షుడు ఇసునం మహేందర్ అధ్యక్షతన దామరకుంట గ్రామంలో గ్రామ కమిటీ ఏర్పాటు చేసుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా కోడిపెల్లి వెంకటయ్య కోడిపెల్లి సారయ్యలు, గ్రామ అధ్యక్షులుగా కోడిపెల్లి సందన్, ఉపాధ్యక్షులుగా తోటపల్లి తిరుపతి, జంగం సందీప్, ప్రధాన కార్యదర్శిగా కనుకుట్ల సుదర్శన్, కోశాధికారిగా కనుకుంట్ల అంజి, కోడి రమేష్‌లు, అదే విధంగా గ్రామ కమిటీ సభ్యులుగా తోటపల్లి శ్రీను, దుర్గం మల్లేష్, అప్పాల సాగర్, అప్పాల రంజిత్, రామ లక్ష్మణ్, కనుకుంట్ల జగన్, తోటపల్లి రమేష్, జిల్లెల్ల అంజి, తోటపల్లి అన్వేష్, కనుకుట్ల శ్రీహరి, కొండ్ర చత్రపతి, అనపర్తి వినేష్, అప్పాల ఉపేందర్ , సీనియర్ నాయకులు కోడిపల్లి బాలయ్య, కోడి బాలయ్య, జిలెల్ల శంకర్, జిల్లెల్ల లింగయ్య, తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా హడక్ కమిటీ అధ్యక్షులు ఇసునం మహేందర్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కొరకు అందరూ కృషి చేయాలని ఏప్రిల్ 14న జరగబోయే అంబేద్కర్ జయంతిని ఘనంగా జరుపుకోవాలని రాజ్యాంగ పరిరక్షణకు కృషి చేయాలని కులవక్ష అంటరానితనం ఆర్థిక రాజకీయ అసమానతలు తొలగిపోవాలని అన్నారు.

## మండలకేంద్రంలో ఉచిత వైద్య శిబిరం

**కొడకండ్ల, మార్చి 7 ప్రభాతవార్త :**



కొడకండలలో డాక్టర్ హరికృష్ణ పర్యవేక్షణలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యనిపుణులు గైనకాలజిస్ట్, ఈఎన్టీ స్పెషలిస్ట్, జనరల్ ఫిజీషియన్, డెంటల్, ఆప్తాల్మజిస్ట్, ఆర్థోపెడిక్ వైద్యులు మొత్తం 494మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కంటి పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్, ఉపసర్పంచ్ ఎండీ.షన్న, డిప్యూటీ డీఎంహెచ్‌వో డా.సుధీర్‌కుమార్ పాల్గొన్నారు. డీఐవీ డా.శ్యామ్ శిబిరాన్ని ఇన్స్పెక్షన్ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. సర్పంచ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున వైద్యనిపుణులు వచ్చి గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు, సలహాలు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు.

## సీసీరోడ్డు నిర్మాణం పనులు ప్రారంభం

**బచ్చన్నపేట, మార్చి 7 ప్రభాతవార్త :**

గంగాపురం గ్రామంలో సర్పంచ్ జిల్లెల్ల భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం సుమారు 14లక్షల వ్యయంతో నూతన సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రమేష్‌రెడ్డి, ఉపసర్పంచ్ జిలుకరా కుమారస్వామి, వార్డు సభ్యులు బందారం కవిత, కాసార్ల అనసూర్య, పిట్టల మమత, పిట్టల రాధిక, బందారం రవళిక, ఎడ్ల తిరుపతి రెడ్డి, బందారం భారతమ్మ, బిఆర్ఎస్ నాయకులు బందారం వినయ్ కుమార్, పిట్టల శ్రీహరి, జిల్లెల్ల నర్సింహా రెడ్డి, శాంతికుమార్, పాల్గొన్నారు.

## ఏఎల్ఎంఎస్‌సీ నూతన కమిటీ ఎన్నిక

**నర్మెట, మార్చి 7 ప్రభాతవార్త :**

అమ్మాపూర్ గ్రామంలో అంగన్వాడిస్థాయి పరివేక్షణ సహాయక కమిటీని సర్పంచ్ బోలగాని రేఖ బాపిరాజును మూడవ అంగన్వాడి కేంద్రానికి చైర్‌పర్సన్ గా శనివారం ఎన్నుకున్నారు. అంగన్వాడీ టీచర్ బండితార, తల్లులు బోలగాని రేఖ బాబు రాజును శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కుంటి మల్లయ్య బోలగాని నరేష్, నీలం యాదగిరి, పంచాయతీ కార్యదర్శి తాళ్లపెల్లి భవాని తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని ఇప్పలగడ్డ, రత్నతండా లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక రెండవరోజు గ్రామసర్పంచ్ ధరావత్ రాజమణి ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రంలొ వాటి చుట్టుపక్కల ప్రాంతాలలో పరిశుభ్రత s నిర్వహించారు. గడ్డిమొక్కలను తొలగించి శుభ్రపరిచారు.కార్యక్రమంలో ధరవత్ రాజు నాయక్, ఉపసర్పంచ్ ఇట్టబోయిన సురేష్, గ్రామ కార్యదర్శి ప్రశాంత్, అంగన్వాడీ టీచర్లు ధరావత్ సుశీల బానోత్ శైలజ ఏఎన్ఎం, విజయ ఆశా వర్కర్లు ప్రేమలత,వార్డు సభ్యులు, ఇట్టబోయిన శ్రీనివాస్, బానోత్ కుమార్, బానోత్ సరిత పాల్గొన్నారు.

## ఘనంగా స్వయంపరిపాలన దినోత్సవం

**కొడకండ్ల, మార్చి 7 ప్రభాతవార్త :**

ఏడునూతుల గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాభావం పెంపొందించేందుకు స్వయంపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఒకరోజు పాటు ప్రభుత్వ అధికారుల పాత్రలను స్వీకరించి పాఠశాల నిర్వహణలో పాల్గొన్నారు. ఎం. నవ్య కలెక్టర్‌గా, ఎం.డి. రబ్బానీ డీఈఓగా, ఎ.చందు ఎంఈఓగా, ఆర్.స్ఫూర్తి ప్రధానోపాధ్యాయురాలిగా బాధ్యతలు నిర్వహించారు. కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మురారిశెట్టి ఉమారాణి, ఏపీపీ చైర్మన్ జె. జ్యోతి హాజరై విద్యార్థులను అభినందించారు. ప్రధానోపాధ్యాయులు నారబోయిన యాకయ్య ఉపాధ్యాయులు కమల్ కుమార్, రాంబాబు, ఈర్య, మమత, సోమేశ్వర్, ఎం.రజిత, యాదగిరి, విజయ, కవిత, భాస్కర్, విజయశ్రీ పాల్గొన్నారు.

## వీఎస్ఆర్ నగర్‌లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక

**బచ్చన్నపేట, మార్చి 7 ప్రభాతవార్త :**

మండలంలోని వీఎస్ఆర్ నగర్‌లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొడుగు రేణుక కమలకర్, ఉప సర్పంచ్ ఉత్కం సంతోష, వార్డు సభ్యులు చింతల శ్రీనివాస్, గొడుగు మహాలక్ష్మి, చావన్ జైహింద్, బోడ్డు యాదయ్య, పంచాయతీ కార్యదర్శి రూబిన సుల్తానా, ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య, గ్రామస్థులు, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ, ప్రైమరీస్కూల్ పరిసరాల్లో పరిశుభ్రత

**రఘునాథపల్లి, మార్చి 7 ప్రభాతవార్త :**

కుసుంబాయి తండలో ప్రైమరీ స్కూల్ భవనం, అంగన్వాడి కేంద్రం వాటి చుట్టుపక్కల ప్రాంతాలలో పరిశుభ్రత సర్పంచ్ కొర్ర స్వరూప రాజేందర్‌నాయక్ చెత్తను తొలగించి, గడ్డి మొక్కలను తొలగించి శుభ్రపరిచారు. సర్పంచ్ మాట్లాడుతూ సిబ్బంది తమ విధులను బాధ్యతగా నిర్వహించి గ్రామానికి మంచిపేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో అధికారులు, ఇంచార్జ్ కార్యదర్శి, వార్డ్ సభ్యులు, కారోబార్, పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవ వేడుకలు



**చెన్నారావుపేట, మార్చి 7, ప్రభాతవార్త**

చెన్నారావుపేట మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల విద్యాలయంలో శనివారం మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకను పురస్కరించుకొని సిద్ధార్థ విద్యాసంస్థల అధినేత్రి కంది విజయ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మహిళలు ఎంతో శక్తిమంతులని అలాంటి వారిని గౌరవించాలన్నారు. మహిళా ఒక శక్తి అని మహిళ లేనిదే ప్రపంచం లేదన్నారు. ప్రభుత్వాలు మహిళల కోసం మరిన్ని సంక్షేమ పథకాలను కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అండెం కరుణాకర్ రెడ్డి, క్నుడె రోజా రాణి, బొజ్జ స్వప్న, పతకమురి శైలజ,నామాల సృజన, కొండపర్తి దివ్యజ్యోతి, దొంతి స్రవంతి, కాచవరపు సంధ్య, శిరీష, కవిత, లావణ్య ,స్వాతి ,పద్మ ,జ్యోతి రమాదేవి, ప్రియాంక పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవ వేడుకలు

**దేవరుప్పుల, మార్చి 7 ప్రభాతవార్త :**



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని దేవరుప్పుల మండలం నీర్మాల హరిజన కాలనీ ప్రాథమిక పాఠశాలలో ముందస్తు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామసర్పంచ్ పల్లెర్ల సంధ్యారాణి నవీన్, గ్రామానికి చెందిన అంగన్వాడి టీచర్‌లు నల్ల నిర్మల, రాజోలి లక్ష్మి, ఏఎన్ఎం సుకన్యలను పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శివగారి కిరణ్ కుమార్ అధ్యక్షత వహించారు. సమావేశంలో సర్పంచ్ పల్లెల సంధ్యారాణి మాట్లాడుతూ పురుషులకు సమానంగా స్త్రీలు అన్ని పనులు చేస్తున్న మహిళలకు సరియైన గుర్తింపు లేదన్నారు. మహిళలను గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సన్మాన కార్యక్రమం అనంతరం విద్యార్థుల తల్లులకు పాఠశాల ఆవరణలో ఆటల పోటీలు నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన మహిళలకు సర్పంచ్ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లులు మేడ రమ, గౌరగల్ల శారద, బింగి జ్యోతి, మేడ ప్రవళిక, నల్ల మల్లమ్మ, కట్ట మమత, నల్ల అవని, మొహమ్మద్ సుల్తానా, బింగి మాధవి పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల ధర్నా

**బచ్చన్నపేట, మార్చి 7 ప్రభాతవార్త :**



రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్మికుల వేతనాలను పంచాయతీల ద్వారానే చెల్లించాలని నిర్ణయిస్తూ ఈనెల 2న జారీ చేసిన మెమోను తక్షణమే రద్దు చేయాలని గ్రామపంచాయతీ సిబ్బందికి ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో ప్రతీనెల గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని కార్మికుల వ్యక్తిగత ఖాతాలలో జమ చేయాలని వేతనాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని, బకాయి వేతనాలు చెల్లించాలని, ఎండలు తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో కార్మికుల భద్రతను దృష్టిలో పెట్టుకొని ఒక్కపూట పని కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని, రాష్ట్ర ప్రభుత్వానికి ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఎంపిడివో, ఎంపివోలకు వినతి పత్రం అందచేశారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కాళ్ల ప్రభాకర్, కొమురెల్లి శ్రీనివాస్, గొల్లపల్లి బాబు, ముక్క నాగయ్య, మండల నాయకులు గుగ్గిళ్ల శ్రీనివాస్, సురేష్, చంద్రశేఖర్, లలిత, శ్యామల, రాజు సిబ్బంది అంజి, దయాకర్, శ్రీనివాస్, సోమయ్య పాల్గొన్నారు.

## వెల్ది మోడల్‌స్కూల్‌లో మిల్లెట్ ఫుడ్ ఫెస్ట్

**రఘునాథపల్లి, మార్చి 7 ప్రభాతవార్త :**

గ్రీన్ కార్ప్స్ డే వేడుకల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్ వెల్దిలో శనివారం మిల్లెట్ ఫుడ్ ఫెస్ట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మిల్లెట్లతో వివిధ రకాల వంటకాలను స్వయంగా తయారు చేసి ప్రదర్శించారు. విద్యార్థులు తయారు చేసిన వంటకాలను ఉపాధ్యాయులు రుచి చూసి, వారి వంట నైపుణ్యాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పాలకుర్తి శ్రీధర్ వైస్ ప్రిన్సిపాల్ జయశ్రీ గడ్డం, సైన్స్ టీచర్లు వసంత మాధురి, సౌజన్యప్రియ, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## జల్దిలో అంగన్‌వాడి కేంద్రం సందర్శన



**చెన్నారావుపేట, మార్చి 7, ప్రభాతవార్త**

మండలంలోని జల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ యాట సుధాకర్ ఉపసర్పంచ్ మెరుగు బాబులు శనివారం సందర్శించారు. ప్రజా పాలన రెండో రోజు కార్యక్రమంలో భాగంగా కేంద్రానికి వెళ్లి రిజిస్టర్లు పరిశీలించారు కేంద్రాన్ని ఎలా నిర్వహిస్తున్నారో తెలుసుకున్నారు. అలాగే పశువైద్యశాలను పరిశుభ్రపరచడం, ప్రభుత్వ పాఠశాలను పరిశుభ్రపరచడం, తనిఖీ చేయడంతో పాటు మధ్యాహ్న భోజనం నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ పంచాయతీ కార్యదర్శి అవినాష్, ప్రభుత్వ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సర్పంచ్ సహకారంతో బియ్యం పంపిణీ



**చెన్నారావుపేట, మార్చి 7, ప్రభాతవార్త**

చెన్నారావుపేట గ్రామ శివారు రాజీవ్ నగర్ కాలనీలో బాధిత కుటుంబానికి సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య రెడ్డి సహకారంతో శనివారం బియ్యం పంపిణీ చేశారు. కాలనీకి చెందిన పెద్ద బర్ల దేవదాసు ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు. ఈ మేరకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాలతో సర్పంచ్ ఇచ్చిన 50 కిలోల బియ్యాన్ని స్థానిక కాలనీకి చెందిన కాంగ్రెస్ నాయకులు వారి కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెండవ పెద్దమనిషి కొంకటి రవి, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కందిక ప్రవీణ్ కుమార్, వార్డు సభ్యులు కొమ్ముల పూల బాబు, కందిక సునీల్, బొల్లపల్లి మల్లస్వామి, జంగిలి సమ్మయ్య, పృథ్వీరాజ్, జంగిలి ఏసోబు, బారపాక నవీన్, మందుల సాగర్, ఆకులపల్లి సుదర్శన్, సాదు రవి, మిల్కర్ ఇశ్రాయేలు తదితరులు పాల్గొన్నారు.

## తాలుకా లీగల్ సర్వీసెస్ అథారిటీపై అవగాహన



**చెన్నారావుపేట, మార్చి 7, ప్రభాతవార్త**

తాలూకా లీగల్ సర్వీసెస్ అథారిటీ నర్సంపేట ఆధ్వర్యంలో జయముఖి కళాశాలలో లీగల్ అవేర్నెస్ క్యాంపు నిర్వహించారు. ఈ సమావేశం కాలేజీ హెచ్ఓడి డీన్ హమీద్ పాషా, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సదస్సుకు హాజరైన న్యాయవాదులు దొంతి సాంబయ్య, టి.సునీత, దాస్యం.రంగనాథ స్వామిలు మాట్లాడుతూ ఈరోజుల్లో విద్యార్థులు తప్పుడు వ్యసనాలకు అలవాటు పడి కొన్ని కొన్ని కేసులలో ఇన్వాల్వ్ అవుతున్నారని, అట్టి కేసులకు, నేరాలకు విద్యార్థిని విద్యార్థులు దూరంగా ఉండి వారి బంగారు భవిష్యత్తును కాపాడుకోవాలని తెలిపారు. ఇట్టి సదస్సుకు చెన్నారావుపేట సబ్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఎక్కువగా సైబర్ క్రైమ్స్, డ్రంక్ అండ్ డ్రైవ్ అదే విధంగా మత్తు పానీయాలకు అలవాటు పడుతూ, మొబైల్ వాడకం తమ జీవితాలను అన్యాయం చేసుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలేజీ యజమాన్యం లీగల్ సర్వీస్ అథారిటీ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికతో జిల్లా మరింత అభివృద్ధి

**. మంత్రి సీతక్క**

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త





నూతనంగా ఏర్పడిన ములుగు మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా శనివారం ములుగు మున్సిపాలిటీ 5వ వార్డులో మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో ఇప్పటికే పలు అభివృద్ధి పనులు చేపట్టామని, మరికొన్ని పనులకు రూ.15 కోట్లతో టెండర్లు పూర్తయ్యాయని తెలిపారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని, లబ్ధిదారులు వెంటనే ఇళ్ల నిర్మాణం ప్రారంభించాలని సూచించారు. అనంతరం ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో మంత్రి సీతక్క పాల్గొని, అర్హత సాధించిన నిరుద్యోగులకు నియామక పత్రాలను అందజేశారు. ఉద్యోగాలు పొందిన యువతను అభినందిస్తూ, అవకాశాలు రాని వారు నిరాశ చెందకుండా మరింత కృషి చేయాలని సూచించారు. ఇదే సందర్భంగా కలెక్టరేట్‌లో జరిగిన సమీక్ష సమావేశంలో మంత్రి మాట్లాడుతూ 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. ములుగు జిల్లాను రాష్ట్రంలో ఆదర్శ జిల్లాగా నిలపడానికి సమన్వయంతో పనిచేయాలని, యువతలో మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీ పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## ములుగు ప్రజలకు క్షమాపణ చెప్పాలి

**మహిళా కౌన్సిలర్లు.**



**ములుగు ప్రభాత వార్త,** ములుగు మున్సిపాలిటీ ప్రజల మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడిన గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెంటనే బేషరతుగా ములుగు ప్రజలకు క్షమాపణ చెప్పాలని మున్సిపాలిటీ మహిళా కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ అభివృద్ధి నిధులు ప్రజలకు చెందినవని, వాటి వినియోగంపై చర్చించే హక్కు ప్రజలు ఎన్నుకున్న కౌన్సిలర్లకే ఉంటుందని వారు తెలిపారు. మున్సిపాలిటీ టెండర్ల విషయంలో గ్రంథాలయ చైర్మన్ జోక్యం చేసుకోవడం సరైనది కాదని పేర్కొన్నారు. టెండర్ల ప్రక్రియకు ముందు మున్సిపల్ బాడీ ప్రతిపాదనలు అవసరమని, పూర్తి వివరాలు తెలియజేయకుండా టెండర్లు పిలవడంపై తాము కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడించారు. మహిళా కౌన్సిలర్లను కించపరిచేలా మాట్లాడితే సహించబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో 2వ వార్డు కౌన్సిలర్ కోయిల లక్ష్మి, 7వ వార్డు కౌన్సిలర్ బైకాని సునీత, 15వ వార్డు కౌన్సిలర్ రెసోజు పద్మ వేణుగోపాలచారి, 17వ వార్డు గోనెల భరత్ కుమార్, 18వ వార్డు బైకాని అనూష సాగర్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**: కలెక్టర్ దివాకర టి.ఎస్.**



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,** విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంతో పాటు ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలు, ప్రభుత్వ కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులకు సూచించారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం ములుగు మున్సిపాలిటీ 18వ వార్డు పత్తిపల్లి రహదారి వద్ద రోడ్డు విస్తరణ పనులు, విద్యుత్ లైన్ షిఫ్టింగ్ అంశాలను కలెక్టర్ పరిశీలించారు. పనుల సమయంలో ప్రజా ప్రతినిధులకు సమాచారం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. అనంతరం సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాన్ని సందర్శించి త్రాగునీటి శుద్ధి కేంద్రం, వంటగది, భోజన నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు మెరుగైన భోజనం అందించాలని, విద్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ప్రిన్సిపాల్‌కు సూచించారు. ఇరిగేషన్, మిషన్ భగీరథ కార్యాలయాలను కూడా పరిశీలించి పెండింగ్ ఫైళ్లను త్వరగా పరిష్కరించాలని, కార్యాలయాల్లో పరిశుభ్రత పాటించాలని ఆదేశించారు. అనంతరం లైసెన్స్డ్ సర్వేయర్ల శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించి భూ సర్వేలో ఎలాంటి పొరపాట్లు లేకుండా జాగ్రత్తగా పనిచేయాలని సూచించారు.

## అగ్ని ప్రమాదాల నివారణపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

ప్రభాతవార్త ఏటూరు నాగారం మార్చి 7:



మండల కేంద్రంలోని శ్రీ వివేకానంద విద్యానికేతన్ పాఠశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా శనివారం రోజున కరస్పాండెంట్ పెండ్యాల ప్రభాకర్ అధ్యక్షతన డిస్టిక్ ఫైర్ ఆఫీసర్ నాగరాజు ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాల నివారణపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూఅగ్ని ప్రమాదాల నివారణకు ఎలక్ట్రికల్ పరికారాలను జాగ్రత్తగా వాడాలని, గ్యాస్ సిలిండర్లను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని, అగ్నిమాపిక పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలని ఏదైనా విపత్తు జరిగినప్పుడు వన్ జీరో వన్ కు ఫోన్ చేయాలని, వంట గదిలో వంట చేసేటప్పుడు గమనిస్తూ ఉండాలని, వంట పూర్తయిన తర్వాత సిలిండర్ను ఆఫ్ చేయాలని, ఇంట్లో గాని ఆఫీసులో గాని అగ్నిమాపక యంత్రాలను ఉపయోగించాలని అన్నారు. సిలిండర్లో మంటలు వచ్చినప్పుడు బకెట్ సహాయంతో కప్పివేయాలని అప్పుడు మంటలు ఆరిపోతాయని విద్యార్థులతో ప్రాక్టికల్ గా చేసి చేపించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ పెండ్యాల ప్రభాకర్, నగావత్ కిరణ్ ప్రధానోపాధ్యాయురాలు అశ్విని జ్యోతి, అనూష, శ్రావణి, పుష్పలత, జబీనా, నాగేంద్రమ్మ, మాధవి, అక్షయ, ఫైర్ సిబ్బంది పి.శ్రీనివాస్, సి.హెచ్ రవికుమార్ ఆర్ అనిల్ ఎన్. శ్రవణ్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులు ఆయిల్ ఫామ్ సాగు వైపు దృష్టి సారించండి.

**జిల్లాలో ఫ్యాక్టరీ రావడం శుభపరిణామం డి సంజీవరావు.**



**మంగపేట మార్చి7, ప్రభాతవార్త.** ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణంలో మంగపేట ముందంజ లో ఉందని ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారి డి.సంజీవరావు పిలుపునిచ్చారు. సంవత్సరంలో ఫ్యాక్టరీ పూర్తవుతుందన్న ఏరియా మేనేజర్ హేమంత్ రెడ్డి మంగపేట మండలంలోని రాజుపేట రైతు వేదికలో ఉద్యాన వనశాఖ అధికారి కొప్పిరి లావణ్య అధ్యక్షతన ఆయిలపామ్ పై రైతులకు అవగాహన సధస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులు గా జిల్లా ఉద్యనవన శాఖ అధికారి సంజీవరావు, కె ఎన్ బయో సైన్సెస్ కంపెనీ ఏరియా మేనేజర్ హేమంత్ రెడ్డి హాజరయ్యారు. సంజీవరావు మాట్లాడుతూ తరతరాలుగా రైతులు సాంప్రదాయా వ్యవసాయం చేస్తూ నష్టాలను చవిచుస్తున్నారని ఉద్యనపంట ఐన ఆయిల్ ఫామ్ పై రైతులు దృష్టి సారిస్తే మంచి లాభాలు వస్తాయన్నారు. ఇతర పంటలకు ప్రత్యామ్నాయంగా ఆయిల్ ఫామ్ సాగవుతుందన్నారు. జిల్లాలో పామాయిల్ ఫ్యాక్టరీ రావడం శుభ పరిణామమని సాగు విస్తీర్ణంలో మంగపేట ముందంజలో ఉందని ప్రకటించారు. సాగు లో పాటించవలసిన మెలకువలు, ప్రభుత్వం అందిస్తున్న అనేక రాయితీల గూర్చి వివరించారు. కేఎన్ బయోసైన్స్ కంపెనీ ఏరియా మేనేజర్ హేమంత్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంత రైతులు చైతన్యవంతులని ప్రభుత్వ చూచనలు పాటిస్తూ ముమ్మందు సహచర రైతులను సైతం ఆయిల్ పామ్ పంట సాగుచేసేలా కృషి చేయాలన్నారు. ప్యాక్టరీ నిర్మాణపనులు జరుగుతున్నాయని సంవత్సరం లోపు ప్రారంభించే అవకాశం ఉందన్నారు. ఏటూరునాగారం డివిజన్ ఉద్యనశాఖ అధికారి కోపిరి లావణ్య మాట్లాడుతూ పంట సాగు విధానం మొదటి దశ లో అంతరపంటల సాగు పంట కోత దశ తదితర విషయాల గురించి పూర్తి గా రైతులకు వివరించారు ఈ కార్యక్రమం లో స్థానిక ఏ ఈ ఓ మోనిక, కంపెనీ ఎగ్జిక్యూట్ ఆఫీసర్స్ సాంబశివరావు, సురేష్ రాజుపేట, బ్రాహ్మణపల్లి, సంగంపల్లి, నర్సింహసాగర్, వాడగూడెం, బోర్ నర్సాపురం, మల్లూరు గ్రామాల రైతులు పాల్గొన్నారు

## 50వ పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేసిన కాకులమర్రి లక్ష్మణ్ బాబు శ్రీలత.

మంగపేట మార్చి7, ప్రభాత వార్త. మంగపేట మండలం కమలాపురం గ్రామనికి చేందిన సిద్ధంశెట్టి ఆనందం మహాలక్ష్మి 50వ వివాహ వార్షికోత్సవం (గోల్డెన్ జూబ్లీ) సందర్భంగా వారికి శాలువా కప్పి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, శ్రీలత దంపతులు. సిద్ధంశెట్టి ఆనందం మహాలక్ష్మి పరస్పర ప్రేమ, పరస్పర గౌరవం, కుటుంబ విలువలతో కలిసి జీవిస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. వారు ఇలాగే నిండు నూరేళ్ల ఆరోగ్యంగా, ఆనందంగా మరెన్నో సంవత్సరాలు సుఖశాంతులతో జీవించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమలాపురం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తుక్కాని శ్రీనివాస్ సీనియర్ నాయకులు పప్పు వెంకటరెడ్డి సిద్ధంశెట్టి లక్ష్మణరావు యలవర్తి శ్రీనివాసరావు కర్ర రవీందర్ కాజా పాషా కుమ్మరి చంద్రబాబు రెడ్డి ప్రమీళ కాకుల మర్రి అరుణ తదితర బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# గ్రామ పరిపాలనపై అవగాహన కలిగి ఉండాలి

## మంత్రి సీతక్క



**వెంకటాపూర్ (రామప్ప) వార్త :** గ్రామ పరిపాలన పై నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు వార్డు సభ్యులకు అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం వెంకటాపూర్ మండల కేంద్రంలో మంత్రి సీతక్క నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన 32 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం శనివారం వెంకటాపూర్ మండలం లక్ష్మి దేవి పేట గ్రామము లో ఉపాధి హామీ పథకం 10 లక్షల రూపాయల నిధులతో మహిళ సమాఖ్య భవన నిర్మాణ పనులకు, ఎల్లారెడ్డి పల్లె గ్రామంలో గ్రామ పంచాయతీరాజ్ శాఖ ద్వారా సుమారు 17 లక్షల 50 వేల రూపాయల నిధులతో అంతర్గత సిసి రోడ్లు, సైడ్ డ్రైనేజ్ నిర్మాణాలను 20 లక్షల రూపాయలతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని మంత్రి సీతక్క ప్రారంభించారు. అదే గ్రామానికి చెందిన పూసల యాదమ్మ కుమారస్వామి గారి ఇందిరమ్మ ఇంటి కి గృహప్రవేశం చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గ్రామ పరిపాలనపై ప్రజాప్రతినిధులకు నూతనంగా ఎన్నికైన వార్డ్ సభ్యులకు పూర్తి అవగాహన ఉండాలని అన్నారు. గ్రామపంచాయతీ సమావేశాలలో తరచూ పాల్గొంటూ తమ వార్డు సమస్యలపై అధికారులతో మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి బాటలు వేయాలని తెలిపారు. గతంలో ప్రతి గ్రామంలో శ్రమదానం అనే కార్యక్రమాన్ని నిర్వహించుకునే వాళ్లమని గుర్తు చేస్తూ ప్రస్తుత పరిస్థితుల్లో కూడా అవసరమైనప్పుడు ప్రజాప్రతినిధులు తమ వార్డులతో పాటు గ్రామంలో పారిశుద్ధ్య పనులు, శ్రమదానం వంటి కార్యక్రమాలు నిర్వహించుకోవాలని సూచించారు. ప్రభుత్వ పథకాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించడానికి అధికారులకు ప్రజలకు మధ్య ఒక వారధిలా ప్రజాప్రతినిధులు పనిచేస్తూ ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, పంచాయతీ రాజ్ స్టేట్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ కొండ రవీందర్ రెడ్డి, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, పి ఆర్ ఈ ఈ అజయ్ కుమార్, డి ఈ లింగారెడ్డి, యం పి డి ఓ, రాజు యం పి ఓ, రాజు సర్పంచ్ లు మామిడి శెట్టి సుగుణ స్వామి, బొమ్మ కంటి వంశవతి రమేష్, బాషబోయిన పోషాలు ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏటూర్‌నాగారం వార్త

## హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోండి

### : పసర ఎస్.ఐ. తాజుద్దీన్.




**గోవిందరావుపేట ప్రభాతవార్త.**

హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలనిపసర ఎస్ ఐ తాజుద్దీన్ అన్నారు. శనివారం 163 వ జాతీయ రహదారి సోమల గడ్డ క్రాస్ పరిధిలో ఉన్న పి ఎస్ ఆర్ గార్డెన్ లో, పసర, గోవిందరావుపేట, చల్వాయి, గ్రామాలలో ఉన్న, స్థానిక స్థానికులను రహదారిపై వెళ్లేటప్పుడు హెల్మెట్ ధరించాలని, ద్విచక్ర వాహనదారులు నిర్లక్ష్యంగా ప్రయాణించకుండా, సురక్షితంగా ఇంటికి చేరడం వలన ఇంటిల్లిపాది ఆనందంగా ఉంటారని, ప్రాణం విలువ తెలుసుకొని పయనించాలని ఎస్సై తాజుద్దీన్ అన్నారు. అలాగే జాతీయ రహదారిపై పోలీసుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పసర ఎస్ ఐ తాజుద్దీన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలన్నారు. హెల్మెట్ తలకు రక్షణ కవచమని అది లేకుండా మోటార్ సైకిల్ తోలవద్దని హితవు పలికారు. ద్విచక్ర వాహనదారులు సురక్షితంగా ఇంటికి వెళ్లడమే ప్రధాన ధ్యేయంగా భావించాలని, తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం ద్వారా ఆకస్మికంగా ప్రమాదం జరిగినపుడు ప్రాణాపాయం నుంచి బయటపడవచ్చని అన్నారు. వాహనదారులు వేగాన్ని నియంత్రించుకుంటూ సురక్షితంగా ప్రయాణించాలన్నారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వడం వలన ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందన్నారు. వాహనాదారులు తప్పనిసరిగా లైసెన్స్, ఇన్సూరెన్స్ తదితర పత్రాలను వెంట ఉంచుకోవాలని సూచించారు. మండలంలో ఉన్న ద్విచక్ర వాహనదారులు నిర్లక్ష్యంగా ప్రయాణించకుండా సురక్షితంగా ఇంటికి చేరడం వలన ఇంటిల్లిపాదీ ఆనందంగా ఉంటారని అన్నారు. ప్రాణం విలువ తెలుసుకొని ప్రయాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గోవిందరావుపేట మండల లారీ అసోసియేషన్ వాహనదారులు, మండల ఆటో యూనియన్ వాహనదారులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ మత్తులో యువత భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు

## అప్రమత్తంగా ఉండాలి

### పోలీసుశాఖ పసఎస్. హెచ్.ఓ.తాజుద్దీన్




**గోవిందరావుపేట ప్రభాతవార్త.** యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడేందుకు పసర పోలీస్ వారి ఆధ్వర్యంలో లారీ డ్రైవర్స్. ఆటో డ్రైవర్. డీసీఎం డ్రైవర్స్ యజమానులతో డ్రగ్స్. రోడ్ సేఫ్టీ పై అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా ఎస్పీ కేకేఎన్ సుధీర్ ఆదేశాల మేరకు, ములుగు డీఎస్పీ కిషోర్ కుమార్ మార్గదర్శకత్వంలో, పసర సీఐ దయాకర్ సూచనలతో పసర ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో శనివారం అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై తాజుద్దీన్ మాట్లాడుతూ, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాయని తెలిపారు. డ్రగ్స్ వినియోగం వల్ల ఆరోగ్య సమస్యలు మాత్రమే కాకుండా కుటుంబాలు, సమాజం కూడా తీవ్రంగా నష్టపోతాయని అన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి చదువు, క్రీడలు మరియు మంచి అలవాట్ల వైపు దృష్టి పెట్టాలని సూచించారుముఖ్య సూచనలు డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలిని, పాఠశాలలు, కళాశాలల వద్ద అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, డ్రగ్స్ సరఫరా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తెలిపారు. అలాగే యువత తమ భవిష్యత్తును కాపాడుకోవాలని పోలీసులు సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తేనే ప్రమాదాలు తగ్గుతాయిరోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు మరియు వాహనదారుల్లో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించేందుకు ములుగు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వల్లే ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రతి వాహనదారు రోడ్డు భద్రతా నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని చెప్పారు. ముఖ్య సూచనలు హైవేపై లెఫ్ట్ సైడ్‌లో భారీ వాహనాలు నిలపరాదని, మద్యం సేవించి వాహనాలు రహదారిపై నడపవద్దని, ట్రాఫిక్ సిగ్నల్ లైట్లు మరియు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అన్నారు. ద్విచక్ర వాహనాలపై త్రిబుల్ రైడింగ్ చేయవద్దన్నారు. మైనర్లకు పిల్లలకు, తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వవద్దని, హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ వినియోగం తప్పనిసరిగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ హెచ్ ఓ తాజుద్దీన్. ఎస్సై నాగరాజు. ఏ ఎస్సై నరోత్తమ రెడ్డి. హెడ్ కానిస్టేబుల్ రవి నాయక్. లారీ అసోసియేషన్ యూనియన్ నాయకులు శ్రీనివాస్. పస్రా గోవిందరావుపేట .చల్వాయి . ఆటో. లారీ. డీసీఎం. డ్రైవర్స్ యజమానులు స్థానిక ప్రజలు, యువకులు, వాహనదారులు పాల్గొన్నారు.

# ఘనంగా వన ప్రవేశం.

## ముగిసిన నాగులమ్మ మహా జాతర.

## పూజారులు ప్రత్యేక పూజలు.

## హాజరైన భక్తులు.



**మంగపేట మార్చి7, ప్రభాతవార్త.** ఐదు రోజులుగా సాగిన మహా జాతర భారీ గా పాల్గొన్న ఆదివాసీలు, భక్తులు ఆదివాసీ సాంప్రదాయ బద్ధం గా ఐదు రోజులు ప్రత్యేక పూజలు మంగపేట మండలం వాగొడ్డుగూడెం గ్రామపంచాయతీ పరిధి లో గల లక్ష్మీనర్సాపూర్ గ్రామం లో ఐదు రోజుల పాటు నాగులమ్మ మహా జాతర అంగరంగ వైభవంగా ఆదివాసీ సాంప్రదాయ బద్ధంగా జరిగింది. ఐదు రోజుల పాటు జరిగిన జాతర లో ములుగు జిల్లా తో పాటు ఇతర జిల్లాల నుండి ఛత్తీస్ ఘడ్, మహారాష్ట్ర నుండి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై నాగులమ్మ అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. జాతర లో చివరి రోజున మణి రూపం లో ఉన్న నాగులమ్మ అమ్మవారికి ,సడాలమ్మ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసిన పూజారులు గండోర్రె గుట్టకు నాగులమ్మ ను, ఎర్రట్టల గుట్ట కు సడాలమ్మ ను డోలు వాయిద్యాల నడుమ సాగనంపారు. ఈసందర్భంగా భక్తులు చల్లగా కాపాడమని నాగులమ్మ కు వేడుకున్నారు. అమ్మవార్ల వనప్రవేశం తో జాతర ముగిసింది . ఈ కార్యక్రమం లో ఆలయ ధర్మకర్త, మెనిజింగ్ ట్రస్టీ ప్రధాన పూజారి బాడిశ రామకృష్ణ స్వామి ,పూజ కార్యక్రమాలను పర్యవేక్షించగా నాగులమ్మ ఆలయ ప్రధాన పూజారి బాడిశ నాగరమేష్ ఆధ్వర్యం లో పూజలు నిర్వహించగా పూజారులు సోడి సత్యం, కుర్సం పుల్లయ్య, కట్టం సమ్మక్క, చౌళం భవాని, మడకం సుప్రజ, పోలిశెట్టి స్వరూప, వడ్డెలు కోర్స శ్రీకాంత్ ,మూయబోయిన శివ, తుర్స చిన్నబ్బాయి, కారం రాజేష్ పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి కులపెద్దలు కుర్సం విష్ణుమూర్తి, మడకం రాజేశ్వర్ రావు, చౌళం వెంకటేశ్వర్లు, కొమరం మాధవ రావు, కొమరం పాపారావు, ఇరప రామకృష్ణ, ఇందారపు రమేష్ తదితరులు పాల్గొన్నారు. జాతర కు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరున ధన్య వాదములుఆలయ మేనేజింగ్ ట్రస్ట్, ఆలయ ధర్మకర్తబాడిశ రామకృష్ణ స్వామీజీ ఐదు రోజుల గా సాగిన నాగులమ్మ మహా జాతర కు సహకరించిన మిత్రులకు, విద్యుత్ శాఖ అధికారులకు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్త్ నిర్వహించిన ఏటూర్ నాగారం సీఐ అనుముల శ్రీనివాస్, మంగపేట టివిఆర్ సూరికి ,రాజకీయ నాయకులకు, అధికారులకు, ఆదివాసి కులపెద్దలకు, జాతర లో మెడికల్ క్యాంపు నిర్వహించిన బ్రాహ్మణపల్లి పి హెచ్ సి సిబ్బంది కి ,తదితరులకు నాగులమ్మ ఆలయ ధర్మకర్త ,ఆలయ ప్రధాన పూజారి బాడిశ రామకృష్ణ స్వామీజీ, పూజారులు వడ్డెలు పేరు పేరున ధన్యావాదాలు తెలిపారు



# కాజీపేట హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



కాజిపేట్ మార్చి07(ప్రభాత వార్త)

అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని పురస్కరించుకుని హనుమకొండ జిల్లా కాజీపేటలోని ఎన్ఐటీ సమీపంలో ఉన్న హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ శాఖలో ఘనంగా వేడుకలునిర్వహించారు.బ్యాంకు అధికారుల ఆహ్వానం మేరకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు,నాయిని. రాజేందర్ రెడ్డి కుమార్తె డాక్టర్, శ్రీగోధ విష్ణు రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా బ్యాంకులో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులతో కలిసి కేక్ కట్ చేసి వారికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతూ సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని ఆమె పేర్కొన్నారు.నేటి సమాజంలో మహిళలకు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు,గుర్తింపు లభించడం గర్వకారణమని తెలిపారు. వంటింటి నుంచి అంతరిక్షం వరకు మహిళలు తమ ప్రతిభను చాటుతూ ప్రతి రంగంలో రాణిస్తున్నారని ఆమె అన్నారు.స్థానికంగా మహిళలకు ఎటువంటి సమస్యలు ఉన్నా తమ కుటుంబం ఎప్పుడూ అండగా ఉంటుందని, తమ ఇంటి తలుపులు,ఎల్లప్పుడూ ప్రజలకు తెరిచే ఉంటాయని మహిళా ఉద్యోగులకు భరోసా కల్పించారు.ఈ బ్యాంకు పూర్తిస్థాయిలో మహిళా ఉద్యోగుల చేత నిర్వహించబడుతున్న శాఖ కావడం విశేషమని, ఇది మహిళాసాధికారతకు మంచిఉదాహరణగా నిలుస్తుందని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు మహిళా సిబ్బంది, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి నా యొక్క లక్ష్యం

రాయపర్తి ప్రభాతవార్త మార్చి 07

హైదరాబాద్‌లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారిని వారి కార్యాలయంలో పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పాలకుర్తి నియోజకవర్గంలోని పలు వ్యవసాయ సమస్యలు మరియు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి .. పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరు, పాలకుర్తి, కొడకండ్ల మండలాల్లో ఉన్న వ్యవసాయ మార్కెట్‌ల అభివృద్ధి కోసం అవసరమైన నిధులను ప్రభుత్వం మంజూరు చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారిని కోరారు.రైతులు తమ పంటలను విక్రయించేందుకు సరైన వసతులు కల్పించేందుకు మార్కెట్ యార్డులలో మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని వారు వివరించారు.ముఖ్యంగా రైతులకు తగిన నిల్వ గోదాములు, తాగునీటి సదుపాయం, షెడ్లు, రహదారులు, ఇతర సౌకర్యాలు కల్పించేందుకు నిధులు



అవసరమని ఎమ్మెల్యే మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.ఎమ్మెల్యే గారి వినతిపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సానుకూలంగా స్పందించి, పాలకుర్తి నియోజకవర్గంలోని వ్యవసాయ మార్కెట్‌ల అభివృద్ధికి సంబంధించి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను తక్షణమే ఆదేశించారు. రైతులకు ఉపయోగపడే విధంగా మార్కెట్ యార్డుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు.పాలకుర్తి నియోజకవర్గ రైతుల అభ్యున్నతే లక్ష్యంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రభుత్వం దృష్టికి సమస్యలను తీసుకువెళ్తూ రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందేలా నిరంతరం కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు.

# భద్రతకు మరో పేరు ఆర్టీసీ హనుమకొండ ఏసిపి నరసింహారావు

మార్చ్ 07, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్



:ప్రయాణికుల భద్రత విషయంలో ఆర్టీసీ డ్రైవర్ లది కీలకమైన పాత్రయని, భద్రతకు మరో పేరు ఆర్టీసీ అని హనుమకొండ ఏసిపి నరసింహారావు అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు–2026 సందర్భంగా టీజీఎస్ ఆర్టీసీ వరంగల్ రీజియన్ ఆధ్వర్యంలో శనివారం వరంగల్ 1 డిపోలో జరిగిన జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల ప్రత్యేక కార్యక్రమానికి హనుమకొండ ఏసిపి నరసింహారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రమాద రహితంగా సేవలు అందిస్తున్న ఉత్తమ డ్రైవర్లను ఘనంగా సన్మానించారు. సంస్థలో సుదీర్ఘకాలంగా ఎటువంటి ప్రమాదాలు జరగకుండా అత్యంత జాగ్రత్తగా, బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తూ ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ సేవలు అందించిన ముగ్గురు డ్రైవర్లు రీజనల్ స్థాయిలో ఉత్తమ డ్రైవర్లుగా ఎంపికయ్యారు. పరకాల డిపోకు చెందిన పి.డి. రెడ్డి, వరంగల్–1 డిపోకు చెందిన ఎస్. రమేష్, నర్సంపేట డిపోకు చెందిన పి. భాస్కర్ కి ఈ గౌరవం దక్కింది. వీరిని వరంగల్ రీజనల్ మేనేజర్ డి. విజయభాను ఘనంగా సన్మానించి ప్రశంసాపత్రాలు అందజేశారు. ముఖ్య అతిథి గా పాల్గొన్న హన్మకొండ ఏసీపీ నరసింహారావు పాల్గొని మాట్లాడుతూ, రోడ్డు భద్రత విషయంలో డ్రైవర్లు అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు.




ప్రయాణికుల ప్రాణాలను భద్రంగా గమ్యస్థానాలకు చేర్చడం ఒక గొప్ప బాధ్యత అని పేర్కొంటూ, ప్రమాద రహితంగా సేవలు అందిస్తున్న డ్రైవర్లు ఇతరులకు ఆదర్శప్రాయులని అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా జాగ్రత్తగా విధులు నిర్వహిస్తూ రోడ్డు భద్రతపై మరింత అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు.వరంగల్ రీజనల్ మేనేజర్ డి. విజయభాను మాట్లాడుతూ, సంస్థలో విధులు నిర్వర్తిస్తున్న ప్రతి డ్రైవర్ కూడా ప్రయాణికుల భద్రతను అత్యంత ప్రాముఖ్యతగా తీసుకోవాలని సూచించారు. ప్రమాద రహితంగా సేవలు అందించిన డ్రైవర్లను సన్మానించడం ద్వారా ఇతరులకు ప్రేరణ కలుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఆపరేషన్స్) కేశరాజు భానుకిరణ్, వరంగల్ 1 డిపో మేనేజర్ అర్పిత, హనుమకొండ డిపో మేనేజర్ భూక్య ధరమ్ సింగ్, పరకాల డిపో మేనేజర్ జి. రాంప్రసాద్, నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి, తొర్రూరు డిపో మేనేజర్ పద్మావతి. మహబూబాబాద్ డిపో మేనేజర్ వి. కళ్యాణి, జనగామ డిపో మేనేజర్ స్వాతి, హనుమకొండ ఏటీఎం మల్లేశం, ఆర్ఎం ఆఫీస్ ఎం ఎఫ్ గోపాల్ రెడ్డి, వరంగల్ 2 డిపో అసిస్టెంట్ మేనేజర్ భవాని, హనుమకొండ ఎమ్ ఎఫ్, జనగాం ఎమ్ ఎఫ్, పరకాల ఎం.ఎఫ్, పరకాల ఎస్ టి ఐ కృష్ణకుమారి తదితరులతోపాటు అవార్డు తీసుకున్న డ్రైవర్లు, 9 డిపోల డిఐలు, సేఫ్టీ వార్డెన్లు పాల్గొన్నారు.

## పవిత్ర రంజాన్ పండుగ రోజు కాజీపేట ఈద్గా మౌలిక సదుపాయాలు కల్పించాలి

కాజిపేట్ మార్చి07(ప్రభాత వార్త)

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం క్యాంప్ ఆఫీస్ కార్యాలయంలో కాజీపేట లో రంజాన్ పవిత్ర మాసం నడుస్తున్న సందర్భంగా రంజాన్ పండుగ రోజు దాదాపు 30 గ్రామాల ప్రజలు కాజీపేట ఈద్గా విచ్చేసి నమాజ్ చదువుతారు కావున పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని.రాజేందర్ రెడ్డి కాజీపేట ఈద్గా వద్ద రంజాన్ పండుగనాడు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరుల ఉపవాస దీక్షలు(రోజా),ప్రార్థనలు ప్రశాంతంగా సాగడానికి, మసీదుల వద్ద తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, రాత్రిపూట లైటింగ్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ నాయిని.రాజేందర్ రెడ్డి అల్లుడు అయినా విష్ణువర్ధన్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు.ఈ యొక్క కార్యక్రమంలో 63వ డివిజన్ కార్పొరేటర్ విజయ్ శ్రీ రజాలితో పాటు సయ్యద్ ఆసిఫ్ 62వ డివిజన్ మహిళా అధ్యక్షురాలు, నీల, అస్మ, ట్రెసిన్, తదితరులు పాల్గొన్నారు.




## ఉన్నత లక్ష్యసాధనకు పేదరికం అడ్డు కాదు

ధర్మసాగర్, మార్చి 7 (ప్రభాతవార్త):



ఉన్నత లక్ష్యాలను సాధించడంలో పేదరికం ఏ మాత్రం అడ్డు కాదని, పట్టుదలతో ముందుకు సాగితే విజయాన్ని సాధించవచ్చని వంశీ రెడ్డి ఫౌండేషన్ డైరెక్టర్ కె. మురళీధర్ రెడ్డి తెలిపారు. వేలేరు తెలంగాణ గురుకుల పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు రూ.50 వేల విలువైన ఎగ్జామ్ మెటీరియల్ మరియు పోటీ పరీక్షల పుస్తకాలను గ్రంథాలయానికి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంపొందిస్తే వారు మట్టిలో మాణిక్యాలుగా వెలుగుతారని అన్నారు. పేద విద్యార్థులకు మెడికల్, ఇంజనీరింగ్ వంటి ఉన్నత విద్యలో ఆర్థిక సహాయం అందించేందుకు తమ సంస్థ సిద్ధంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రౌతు అజయ్ కుమార్ అధ్యక్షత వహించగా, ధర్మసాగర్ కళాశాల ప్రిన్సిపాల్ విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులు అందించిన పుస్తకాలను సద్వినియోగం చేసుకుని పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. కార్యక్రమంలో వంశీ రెడ్డి ఫౌండేషన్ ప్రతినిధులు వేణుమాధవ్, పిన్నింటి విజయ్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధురాలు ఇంటికి వెళ్లి ఎఫ్.ఐ.ఆర్ నమోదు

కాజిపేట్ మార్చి07(ప్రభాత వార్త)



మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న వృద్ధురాలైన వస్కుల.శాంత, భర్తపేరు ఉప్పలయ్య,వయస్సు 72 సంవత్సరాల నివాసం మడికొండ రైల్వే లో పనిచేసి రిటైర్డ్ అయింది. ఆమెకు 5 గురు మగ సంతానం కలరు. శుక్రవారం 06/03/2026 వ రోజు ఉదయం 10 గంటల సమయంలో వస్కుల.శాంత మూడవ కుమారుడైన వస్కుల.రామును భోజనం పెట్టమని అడుగగా అతడు కోపంతో ఇష్టం వచ్చినట్టుగా తిట్టాడు. వెంటనే పక్కనే ఉన్న అతని భార్య సుమలత,నాల్గవ కుమారుని భార్య కల్పన, ముగ్గురు వచ్చి ఇష్టం వచ్చినట్టుగా కొట్టారు. ఆమె కుమారుడు తలపైన రాయితో కొట్టి కింద పడవేయగా ఆమె తల పగిలింది. ఎడమ చేయి విరిగింది. ఈ విషయం తెలిసి ఆమె మరొక కుమారుడు శంకర్ వస్కుల.శాంతను ఎంజీఎం తీసుకుని వెళ్ళాడు.శాంత నడవలేని స్థితిలో ఉండి 100 కు ఫోన్ చేయగా మడికొండ పోలీస్ ఇన్స్పెక్టర్,పుల్యాల.కిషన్,స్వయంగా వృద్ధురాలు వస్కుల.శాంత ఇంటికి వెళ్ళి ఆమె చెబుతుండగా దరఖాస్తూ రాసుకుని శాంతను కొట్టినందుకుగాను భారతీయ న్యాయ సంహిత చట్టంలోని సెక్షన్ లతో పాటు వృద్ధుల సంరక్షణ చట్టం 2007 ప్రకారం కేసు నమోదు చేయడమైనది.తెలంగాణ పోలీస్ వారు తీసుకుని వచ్చారు. ఈ అవకాశాన్నిప్రజలందరూ,వినియోగించుకోవాలని కోరారు.వృద్ధులను దూషించిన కొట్టిన వారికి ఏ విధమైన ఇబ్బంది కల్గించిన వారిపై చట్టపరంగా చర్యలుతీసుకుంటామని హెచ్చరించారు. ఎఫ్.ఐ.ఆర్ నమోదు అనంతరం ఒక ఎఫ్.ఐ.ఆర్ కాపీ ని భాధిత మహిళ వస్కుల శాంత కి అందించారు.



# క్రీడలతో మానసిక ఉల్లాసం

**క్రీడలలో చురుకుగా పాల్గొన్న న్యాయమూర్తులు ఉద్యోగులు**

**వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి. బి. నిర్మలా గీతాంబ**



వరంగల్ క్రైం మార్చి 7 ప్రభాతవార్త

నిత్యం పని ఒత్తిడిలో నిమగ్నమై ఉండే మహిళలకు మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో తోడ్పడతాయని వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి. బి. నిర్మలా గీతాంబ అన్నారు. శుక్రవారం వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కోర్టు ప్రాంగణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలు వెనుకబడి లేరని అన్ని రంగాల్లో ముందు నిలుస్తున్నారని అన్నారు. మహిళలు ఎందులో తీసిపోలేరని ఉద్యోగాలు, బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని, ఎన్నో అవరోధాలను దాటి, ఉన్నత స్థానంలో నిలిచినందుకు మహిళా న్యాయమూర్తులు, సిబ్బంది, న్యాయవాదులకు అభినందనలు తెలిపారు. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా న్యాయమూర్తులకు, కోర్టు మహిళా ఉద్యోగినులకు చెస్, క్యారమ్స్, షటిల్, మ్యూజికల్ చైర్ తదితర ఆటలపోటీలు నిర్వహించి, విజేతలకు ప్రథమ, ద్వితీయ బహుమతులను అందించారు. అనంతరం హనుమకొండ జిల్లా ఇంఛార్జి ప్రధాన న్యాయమూర్తి బి.అపర్ణ దేవి మాట్లాడుతూ అంతర్జాతీయంగా మహిళలు తమ హక్కులను గుర్తించి మహిళా సమానత్వం, సాధికారత, సామాజిక మార్పుపై అవగాహన తోపాటు వీటి సాధనకోసం ఉద్యమించాల్సిన కర్తవ్యాన్ని గుర్తు చేసుకునే రోజు అన్నారు. లింగ సమానత్వం, సమాజంలో మహిళల పాత్ర, మహిళలపై వేధింపులు, మహిళలకు సమాన హక్కులు వంటి వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కోపరేటివ్ ట్రిబ్యునల్ ఛైర్మన్ పి.నారాయణ బాబు, మూడవ అదనపు జిల్లా న్యాయమూర్తి క్షమాదేశ్ పాండే, వరంగల్, హనుమకొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శులు యం.సాయి కుమార్ మరియు జి.రామలింగం, వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయమూర్తులు, కోర్టు మహిళా ఉద్యోగినులు తదితరులు పాల్గొన్నారు.




## అంగన్వాడీ, ప్రైమరీ పాఠశాలల్లో శ్రమదానం నిర్వహించిన సర్పంచ్ సాంబయ్య

వర్ధన్నపేట/మార్చి 07 ప్రభాత వార్త



రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలనప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమంలో భాగంగా నేడు ప్రభుత్వం నిర్దేశించిన 10 రోజుల షెడ్యూల్ ప్రకారంగా అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, మార్కెట్లు,బస్టాండ్ సెంటర్లో శుభ్రత కార్యక్రమంలో భాగంగానే నేడు పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో చుట్టూ ప్రక్కల ఉన్నటువంటి పిచ్చి మొక్కలను తొలగించిన సర్పంచ్ బేతి సాంబయ్య. కార్యదర్శి రామారావు,ఉపసర్పంచ్ బొచ్చు జ్యోతియాదగిరి,అంగన్వాడీ 4 సెంటర్ నిర్వహకులు భాగ్యలక్ష్మి మ్మ, సుజాత,పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## దేవుడి సొమ్ముతో దావత్‌లా?

**వర్ధన్నపేట ఏఎంసీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య ధ్వజం**

వర్ధన్నపేట,ప్రభాతవార్త



కట్రీయాల గ్రామంలోని శ్రీ మల్లిఖార్జున దేవాలయ కమిటీ పేరుతో జరుగుతున్న అక్రమాలపై వర్ధన్నపేట ఏఎంసీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భక్తుల సొమ్మును అన్యాయంగా విందుల కోసం వాడుకుంటున్నారని ఆయన ఆరోపించారు. సర్పంచ్ ఎటువంటి తీర్మానం లేకుండానే చెవ్వల్ల స్వామి చైర్మన్‌గా 12 మందితో అక్రమ కమిటీ వేశారని, పంచాయతీ కార్యదర్శి లేని సమయంలో కార్యాలయంలోకి చొరబడి, ప్రభుత్వ అధికారి వాడాల్సిన రౌండ్ సీల్ ను ప్రైవేట్ కాగితాలపై వేసుకోవడం చట్టవిరుద్ధమని మండిపడ్డారు. జాతర ఆదాయం ..90,418 రాగా, కావాలనే ఖర్చులు పెంచి ..15,242 లోటు చూపించారని ఆరోపించారు. పోలీస్ స్టేషన్ ఖర్చులని, కారు కిరాయిలని దేవుడి సొమ్మును దారి మళ్లించారని పేర్కొన్నారు. దేవాలయ లెక్కల్లో లోటు చూపించి, మేడారం జాతరలో కమిటీ సభ్యులు విందులు (దావత్‌లు) చేసుకోవడం భక్తులను మోసం చేయడమేనన్నారు.ప్రభుత్వ ముద్రను దొంగిలించి, అవినీతికి పాల్పడిన చైర్మన్, సభ్యులు, వారిని నియమించిన సర్పంచ్‌పై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని వర్ధన్నపేట మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య డిమాండ్ చేశారు.

## నాగమణికి అండగా అల్లం స్వప్న బాల కిషోర్ రెడ్డి

గీసుగొండ ప్రభాతవార్త

గీసుగొండ మండలంలోని మచ్చాపూర్ గ్రామానికి చెందిన "కోల నాగమణి" పుట్టుకతోనే అంగవైకల్యంతో బాధపడుతూ తన పనులు తాను చేసుకోలేని పరిస్థితిలో గ్రామానికి చెందిన వేల్పుల సురేష్ ద్వారా ప్రముఖ పారిశ్రామిక వేత్త అల్లం బాల కిషోర్ రెడ్డీకి తెలియజేశారు.ఈ విషయం తెలుసుకున్న వెంటనే స్పందించిన బాల కిషోర్ రెడ్డి మానవత్వంతో ముందుకు వచ్చి నాగమణికి రూ.10,000 ఆర్థిక సహాయం అందించారు. అంతేకాకుండా ప్రతి నెల రూ.3,000 చొప్పున ఆర్థిక సహాయం అందిస్తూ ఆమెకు అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వేల్పుల సురేష్, గోనె మల్లా రెడ్డి, ఎరుకొండ వసుదేవుడు, ఆగయ్య తదితరులు పాల్గొన్నారు.



## పేదవాడి కళ్ళలో కన్నీరు తుడువడమే నా పరమావధి

**కష్టం మీకస్తే అండగా నేనుంటా!**

**అల్లం బాలకిషోర్ రెడ్డి**

గీసుగొండ ప్రభాతవార్త.



మనుగొండ గ్రామానికి చెందిన గొల్లపల్లి రాజ కోమల రమేష్ దంపతుల ద్వితీయ కుమార్తె గాయత్రి వివాహ మహోత్సవానికి తన వంతుగా ..10,000/ ఆర్థిక సహాయం అందజేసి ఆపదలో ఉన్న వారికి నేనున్నానంటూ భరోసా కల్పిస్తున్న బాల కిషోర్ రెడ్డి సేవా గుణం అందరికీ ఆదర్శం. ఒక నిరుపేద కుటుంబంలో పెళ్లి వేడుక వెలుగులు నింపడానికి ఆయన చూపిన చొరవ అభినందనీయం. ..ఈ కార్యక్రమంలో పాల్గొపెద్దలు అల్లం మ్రరెడ్డి గారు.. 1వ వార్డు సభ్యులు యాగోని రజినీకాంత్ ,మాదాసి రాంబాబు, గంగాదేవి పల్లి మాజీ సర్పంచ్ గోనె మల్లారెడ్డి గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందలో దావత్‌ఏఇఫ్తార్ పాల్గొన్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

వర్ధన్నపేట/మార్చి 07 ప్రభాత వార్త

వ్రర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో శనివారం సాయంత్రం దావత్‌ఏఇఫ్తార్ విందును సహృదయ ఆశ్రమ నిర్వహకులు చోటు వలి, జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ అధ్యక్షుడు మొహమ్మద్ చోటే ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముస్లిం సోదరులతో కలిసి ఎమ్మెల్యే ఇఫ్తార్ విందులో పాల్గొని, వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం పవిత్రతకు, త్యాగానికి, సహనానికి మరియు సేవా భావానికి నిదర్శనమని, కఠిన ఉపవాస దీక్షల ద్వారా మనిషిలో స్వీయ నియంత్రణ, పరస్పర గౌరవం, సోదరభావం పెంపొందుతాయని, సమాజంలో అన్ని మతాల వారు ఐక్యతతో, సోదరభావంతో జీవించాలనే గొప్ప సందేశాన్ని రంజాన్ పండుగ అందిస్తుందని, దేశంలో మత సామరస్యాన్ని కాపాడుతూ అందరూ కలిసి మెలిసి ఉండాలని ఆకాంక్షి ంచారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఆయుబ్,స్థానిక సర్పంచ్ బేతి సాంబయ్య, గ్రామ వార్డు సభ్యులు, మైనారిటీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నేతలు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## 99రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా పారిశుధ్యం, విద్య, వైద్య రంగాలను తనిఖీ చేసిన ఆడిషినల్ కలెక్టర్

వర్ధన్నపేట/మార్చి 07 ప్రభాత వార్త




ప్త్రజా పాలనలో భాగంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి శనివారం చెన్నారం గ్రామాన్ని సందర్శించారు. తహసీల్దార్ విజయ్ సాగర్, ఎంపీడీఓ వెంకటరమణలతో కలిసి గ్రామంలోని పారిశుధ్య పరిస్థితులను, ప్రభుత్వ సంస్థల పనితీరును ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన నాణ్యతను, అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లల హాజరు మరియు పౌష్టికాహార నిల్వలను తనిఖీ చేసి సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ఏఎన్ఎం, ఆశా వర్కర్లతో మాట్లాడి గర్భిణీ స్త్రీల వివరాలు, వ్యాక్సినేషన్ అమలు తీరుపై ఆరా తీశారు. గ్రామ నర్సరీని సందర్శించి మొక్కల పెంపకంపై మార్గదర్శకాలు ఇచ్చారు. అనంతరం సర్పంచ్ సింధం లలిత లక్ష్మీ మ్మనారాయణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఇంటిలో తడిపొడి చెత్తను వేరు చేయాలని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలని కోరారు. ఎస్‌హెచ్‌జీ (శీబీబి) మహిళలు పాత బట్టలతో ఎకోఫ్రెండ్లీ బ్యాగులు తయారు చేసి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# ఎస్‌హెచ్‌జీ ద్వారా ఎరువుల విక్రయకేంద్రాలు ఏర్పాటుచేయాలి

## - జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**



జిల్లా రైతులకు విత్తనాలు, ఎరువులు సకాలంలో సులభంగా అందుబాటులో ఉండే విధంగా ప్రతీక్లస్టర్‌లో స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ) ద్వారా ఎరువుల విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ఎస్‌హెచ్‌జీ సభ్యులు ఫర్టిలైజర్ షాప్ నిర్వహణ అంశం మీద శనివారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి సమన్వయ సమావేశం కలెక్టరెట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, ఇతర వ్యవసాయ అవసరాల సామగ్రి రైతులకి మరింత సులభంగా అందించేందుకు వ్యవస్థను బలోపేతం చేయడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రాబోయే సాగు సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన ఇన్‌పుట్‌లు పొందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సంబంధిత అధికారులు డీఆర్‌డీఓతో సమన్వయం చేసుకొని అవసరమైన అర్హతలు, లైసెన్సులు, శిక్షణ, ఇతర ఏర్పాట్లను త్వరితగతిన పూర్తిచేసి ప్రతీక్లస్టర్‌లో ఎరువుల విక్రయకేంద్రం స్థాపనకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాబోయే సాగుసీజన్‌కు ముందుగానే ఈ కేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు సకాలంలో అందుబాటులోకి రావడమే కాకుండా వ్యవసాయ ఉత్పాదకత పెరగడానికి కూడా దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డీఆర్‌డీఓ, జిల్లా వ్యవసాయ అధికారి, సహాయ వ్యవసాయ సంచాలకులు, వ్యవసాయ ప్రాజెక్ట్ మేనేజర్లు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## పారిశుధ్య నిర్వహణ పక్కాగా చేపట్టాలి

**జనగామ టౌన్, మార్చి 7 ప్రభాతవార్త :**



ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని నెల్లుట్ల గ్రామ పంచాయతీ పరిధిలోగల చెరువువద్ద రోడ్డుకు ఇరువైపులా జరుగుతున్న పారిశుధ్య నిర్వహణ పనులను జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా శనివారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా పిచ్చిమొక్కలు, ప్లాస్టిక్ కవర్లు, చెత్త తొలగింపు ప్రక్రియను పక్కాగా చేపట్టాలని సూచించారు. అలాగే రోడ్ల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు పర్యవేక్షించిన కలెక్టర్

**జనగామ రూరల్, మార్చి 7 ప్రభాతవార్త :**



చౌడారం గ్రామ పంచాయతీలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలోని లబ్ధిదారులతో మాట్లాడి ఇళ్లనిర్మాణ పురోగతి గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థికసహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇళ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా పనులు నాణ్యతతో, వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యవేక్షణలో హౌసింగ్ పీడీ మాతృనాయక్, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

**జనగామ టౌన్, మార్చి 7 ప్రభాతవార్త :**



జనగామ జిల్లాకేంద్రంలోని అగాపే గుడ్ షెఫర్డ్ పాఠశాలలో శనివారం స్వయంపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా, ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలను నిర్వహిస్తూ తమ ప్రతిభను చాటుకున్నారు. అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జయమణి జాన్, డైరెక్టర్ డా. కె. ఎం. జాన్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అని పేర్కొన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షిస్తూ వారిని ఆశీర్వదించారు. కార్యక్రమంలో ప్రెస్టన్ కాలేజీ ప్రిన్సిపాల్ పి. ఎజ్రా, హెడ్‌మాస్టర్ టి. రాజు, ఇన్‌చార్జ్ హెడ్‌మాస్టర్ వి. శ్రీనివాస్, నందకిశోర్, శాంతివర్ధన్, మార్టిన్ తోపాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాలయేసులో అంబరాన్నంటిన మహిళా దినోత్సవ వేడుకలు



**దేవరుప్పుల, మార్చి 7 ప్రభాతవార్త :**

దేవరుప్పుల మండలకేంద్రంలోని బాలయేసు ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో శనివారం ముందస్తు మహిళా దినోత్సవ వేడుకలు కన్నుల పండుగగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దేవరుప్పుల ఎంపీడీఓ మేనకా పౌడేల్, విశిష్ట అతిథులుగా ఫాదర్ దిలీప్ కుమార్, ఫాదర్ జోసెఫ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మేనకా పౌడేల్ మాట్లాడుతూ మహిళలందరూ అన్నిరంగాలలో అద్భుతంగా రాణిస్తున్నారన్నారు. మహిళలందరికీ ముందస్తు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో భాగంగా యూనియన్ బడ్జెట్ 2026-27 అనే అంశంపై 9వ తరగతి విద్యార్థినుల చర్చావేదిక, ప్రపంచ వ్యాప్తంగా వివిధ రంగాలలో మహిళలు సాధించిన విషయాలను 6,7,8వ తరగతి విద్యార్థినుల చర్చావేదిక అందరినీ అబ్బురపరిచాయి. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థుల తల్లులందరికీ మహిళా దినోత్సవ కానుకగా సుమారు వెయ్యిచీరెలు అందజేశారు. మహిళలు అన్నిరంగాలలో సృష్టిస్తున్న అద్భుతాలను విద్యార్థులు నృత్య రూపంలో ప్రదర్శించడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులు "రేపటి ప్రపంచం మహిళలదే" అనే ఆకారంలో కూర్చోవడం అందరినీ ఆకట్టుకుంది. మహిళా దినోత్సవ స్లోగన్లతో పాఠశాల ప్రాంగణం మారు మ్రోగింది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మదన్‌మోహన్, మహేష్, కృష్ణ, అనిత, మాధవి, స్వాతి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన వార్డుసభ్యుల శిక్షణ



**బచ్చన్నపేట, మార్చి 7 ప్రభాతవార్త :**

గత ఐదురోజులుగా బచ్చన్నపేట మండల పరిషత్ కార్యాలయంలో కొనసాగుతున్న గ్రామ పంచాయతీ వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమం శనివారం ముగిసింది. ఈ సందర్భంగా ఎంపీడీఓ మమతబాయి మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధి, పారదర్శక పరిపాలన, పంచాయతీ రాజ్ వ్యవస్థలో వార్డు సభ్యుల పాత్రపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసిందని తెలిపారు. గ్రామాల అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందించడం, నిధుల వినియోగం, ప్రజా సమస్యల పరిష్కారం, పారిశుధ్య చర్యలు సంక్షేమ పథకాల అమలు అంశాలపై సభ్యులకు వివరించినట్లు పేర్కొన్నారు. ప్రజలతో సమన్వయం పెంపొందించుకుని పారదర్శకంగా పని చేయాలని సభ్యులకు సూచించారు. అనతరం వార్డు సభ్యులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ శ్రీనాథ్ రెడ్డి, టీఓటీలు, పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# జనగామ వార్త



## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పక్కాగా అమలుచేయాలి





**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖల అధికారులు వారి పరిధిలో గల కార్యక్రమాలను పక్కా యాక్షన్‌ప్లాన్ తో క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అన్నారు. 99రోజుల కార్యక్రమాలకు సంబందించి వివిధ శాఖల అధికారులు రూపొందించిన యాక్షన్ ప్లాన్ ని క్షేత్ర స్థాయి లో నిర్వహించే విధానం పైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వివిధ శాఖల అధికారులతో శనివారం కలెక్టరెట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కి సంబందించిన 99రోజుల కార్యకలాపాలను క్షేత్రస్థాయిలో పక్కాగా అమలు పరచాలన్నారు. ప్రతీశాఖ ప్రభుత్వ ఆదేశాలను తూ.చ. తప్పకుండ పాటిస్తూ 99రోజుల కార్యక్రమాలని దిగ్విజయంగా జిల్లాలో పూర్తయ్యేలా కృషి చేయాలి అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బెన్‌షాలోమ్, డీసీపీ రాజమహేంద్ర నాయక్, విద్య, వైద్య, వ్యవసాయ, ఇరిగేషన్, విద్యుత్, రవాణా తదితర శాఖలకి సంబందించిన అధికారులు పాల్గొన్నారు.

## లక్ష్యానికి అనుగుణంగా ఉన్నతంగా ఎదగాలి



**జనగామ టౌన్, మార్చి 7 ప్రభాతవార్త :**

విద్యార్థినులు నిర్దేశిత లక్ష్యాన్ని ఎంచుకొని అందుకు అనుగుణంగా ఉన్నతంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. జిల్లాలోని చౌడారం (కేజీబీవీ) కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం పాఠశాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో ఉన్న సౌకర్యాలు, విద్యార్థినుల వసతి, భోజన ఏర్పాట్లు, పరిశుభ్రత వంటి అంశాలను పర్యవేక్షించారు. ప్రతీ తరగతి గదికి వెళ్లి విద్యార్థినులతో వారి బోధన సామర్థ్యాలను పరీక్షించి పలు ప్రశ్నలు అడిగారు. గణితంపై పట్టు సాధించాలని సూచించారు. పాఠశాలలో విద్యాప్రమాణాలను మరింత మెరుగుపరచాలని, విద్యార్థినులకు మంచి వాతావరణంలో బోధన అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థినులు బాగా చదివి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ప్రోత్సహించారు. పాఠశాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ పరిశీలనలో ఎస్ఓ రాణి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## కడియం కృషితో వెంకటాయపాలెం అభివృద్ధి

**రఘునాథపల్లి, మార్చి 7 ప్రభాతవార్త**



:వెంకటాయపాలెంను ఎమ్మెల్యే కడియం శ్రీహరి కృషితో అభివృద్ధి చేస్తామని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు అన్నారు. శనివారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణ పనులను పరిశీలించారు. గ్రామ వార్డు సభ్యులు నూనేముంతల శారద సంతోష్ గౌడ్ అక్కడి అంగన్వాడీ సేంటర్‌కు బీరువా, 20కుర్చీలు బహుకరణ చేయగావారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పొనగంటి చైతన్య రాజు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కోళ్ల రవిగౌడ్, తూముకుంట్ల సురేందర్ రెడ్డి, నామాల బుచ్చయ్య, గాదె మహేం దర్ రెడ్డి, తాళ్లపల్లి కుమార్, అంగన్వాడీ టీచర్ అయిలోని శారద పాల్గొన్నారు.

# పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడమే లక్ష్యం

## -చైర్‌పర్సన్ పెండెం లక్ష్మీరామానంద్

నర్సంపేట, మార్చి 7, ప్రభాతవార్త

పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడమే లక్ష్యమని నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం లక్ష్మీరామానంద్ అన్నారు. నర్సంపేట మున్సిపల్ పర్యటనలో భాగంగా శనివారం మున్సిపల్ పరిధిలోని 3వ వార్డు కౌన్సిలర్ ముత్తినేని వెంకన్నతో కలిసి చైర్మన్, వైస్ చైర్మన్ వార్డులో పర్యటించి పలు సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ చైర్ మాట్లాడుతూ వార్డులో పర్యటిస్తున్నప్పుడు వార్డు



ప్రజలతో మాట్లాడుతూ సమస్యలపై అధ్యయనం చేయడం జరుగుతుందన్నారు. వార్డులో పర్యటిస్తున్నప్పుడు స్థానిక కౌన్సిలర్ ముత్తినేని వెంకన్న మా దృష్టికి తీసుకువచ్చిన ప్రతి సమస్య ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో తీరుస్తామన్నారు. వార్డు తోపాటు మున్సిపల్ పరిధిలోని నెలకొన్న తాగునీటి సమస్య, రోడ్లు, డ్రైనేజీలు ఇతర సమస్యలను దశలవారీగా పూర్తి చేస్తామన్నారు. పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే గౌరవ ఎమ్మెల్యే దొంతి, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.. ఈ కార్యక్రమంలో 4వ వార్డు కౌన్సిలర్ బీరం భరత్ రెడ్డి, సానిటేషన్ ఎస్సై శ్యామ్, వాటర్ సప్లై ఇంచార్జ్ కాట శ్రీను, వార్డు ఆఫీసర్ యుగేందర్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కాట ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు లోడే రాజు, కంచు రవి, పూజారి సారంగం, కంచర్ల వెంకన్న, దండిగ రమేష్, పోతేరాజు బాబు, జన్ను మురళీ, వేల్పుల కృష్ణ, కోరే మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డు సొంతం చేసుకున్న వేణు

నర్సంపేట, మార్చి 7, ప్రభాతవార్త

2025 సంవత్సరానికి గాను తెలంగాణ ప్రభుత్వం గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డ్స్ ప్రకటించగా వరంగల్ జిల్లా, చెన్నారావుపేట మండలం, ఉప్పరపల్లి గ్రామ వాస్తవ్యులు వేణు ఊడుగుల నిర్మించిన చిత్రం రాజు వెడ్స్ రాంభాయికి ఉత్తమ చిత్రం అవార్డుతో పాటు ఉత్తమ డైరెక్టర్‌గా సాయిలు కంపాటి, ఉత్తమ నేపథ్య గాయకుడిగా అనురాగ్ ,ఉత్తమ మేల్ యాక్టర్‌గా చైతు జొన్నల గడ్డలకు అవార్డ్స్ రావడం సంతోషకరమైన విషయం అని,ఈ సందర్భంగా ఉప్పరపల్లి ఉద్యోగ వ్యాపార వ్యవసాయదారుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు,బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పులి దేవేందర్ ముదిరాజ్ వేణు



ఊడుగుల టీమ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ అచ్చమైన తెలంగాణ గ్రామీణ నేపథ్యం గల సినిమాలకు ఆదరణ పెరుగుతున్నందుకు సంతోషం అని, వేణు ఊడుగుల కిందిస్థాయి ఎన్నో కష్టాలు పడి ఈ స్థాయికి చేరుకున్నారని, కష్టం విలువ తెలిసిన వ్యక్తిగా సినీ రంగంలో తనలాంటి వాళ్ళని ఎందరినో ప్రోత్సహిస్తున్నారని,ఆ కోవలోకే రాజు వెడ్స్ రాంబాయి డైరెక్టర్ సాయిలు కాంపాటి వస్తారని, ఇంకా సినీ పరిశ్రమలో తనలాంటి ఔత్సాహికులను ప్రోత్సహిస్తున్నారని,సామాజిక విలువలతో సినిమాలు తీస్తున్న వేణు ఊడుగులకు ఉప్పరపల్లి గ్రామస్తులు, మిత్రులు అభిమానులు, బంధువులు,సహచర మిత్రులు ప్రత్యక్షంగా పరోక్షంగా అభినందనలు తెలియజేస్తున్నారని, భవిష్యత్తులో వేణు ఊడుగుల నిర్మాతగా, డైరెక్టర్‌గా మరిన్ని ఉత్తమమైన సినిమాలు తీసి ఇంకా ఉన్నత స్థానానికి ఎదగాలని ఆశిస్తున్నామని అన్నారు.

# కస్తూరిబాయీ మహిళా మండలిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

నర్సంపేట, మార్చి 7, ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నర్సంపేట పట్టణంలోని కస్తూరి బాయీ మహిళా మండలిలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా సంఘం అధ్యక్షురాలు గుర్రం అరుణ పాల్గొని మాట్లాడుతూ అవనిలో సగం ఆకాశంలో సగం ఉన్న మహిళలు అవకాశాలలో కూడా సగభాగం కావాలని కోరారు. అంతర్జాతీయ, జాతీయ స్థాయిలలో మహిళలు ఉద్యోగ, రాజకీ య, శాస్త్ర, సాంకేతిక, ఆర్థిక, అంతరిక్ష, యుద్ధ, రక్షణ రంగాలలో రాని స్తూ తమ ప్రతిభను చాటుతున్నారన్నారు.అయినా



ఆశించిన స్థాయి లో ప్రాతినిద్యం కనిపించడం లేదు. అంతర్జాతీయ, జాతీయ స్థాయిలలో మహిళల హక్కులకు, వాటి రక్షణకు ఎన్నో చట్టాలు చేసినా రన్నారు. వాటిని పూర్తి స్థాయిలో అమలు చేయాలని కోరారు. గృహహింస, లైంగిక దాడి వంటి విషయాలలో చట్టం కఠినంగా వ్యవహారించాలని సూచించారు. రుద్రమదేవి, ఝాన్సీ లక్ష్మీబాయి,సావిత్రి బాయిపూలే,కెప్టెన్ లక్ష్మి సెహెగల్, సరోజినీ నాయుడు, ఇందిరాగాంధీ,కిరణ్ బేడీ, కల్పనా చావ్లా, సునీత విలియం, పిటీ ఉష, కరణం మల్లీశ్వరి, మిథలి రాజ్, చందా కొచ్చర్, లాంటి మహిళల జీవితాలను ఆదర్శంగా తీసుకొని భవిష్యత్ ను నిర్మించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో గుడిపూడి అరుణ,పెండెం రాజేశ్వరి, జయప్రద, ఉమ, శ్యామల, ఉష, సభ్యులు పాల్గొన్నారు.

# మహిళలు సాధికారత సాధించాలి



నర్సంపేట, మార్చి 7, ప్రభాతవార్త

మహిళలు సాధికారత సాధించినప్పుడే సమాజాభివృద్ధి జరుగుతుందని గురిజాల ప్రధా నోపా ధ్యా యులు పాల వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన మాట్లాడుతూ ప్రపంచ జనాభాలో సగభాగమైన మహిళలు సాధికారత సాధించినప్పుడే సమాజాభివృద్ధి జరుగుతుందని అన్నారు. చక్కటి విలువలు గల పౌరులను తీర్చిదిద్దేది కుటుంబంలో అమ్మేనని ఆ అమ్మ నుంచి నేర్చుకున్న సహనం మాట మర్యాద విలువలు లతో పెరిగిన పిల్లలు సమాజాభివృద్ధిలో భాగస్వాములు అవుతారని దేశ అభివృద్ధికి సమాజాభివృద్ధికి తద్వారా ప్రపంచ అభివృద్ధికి శాంతికి దోహదపడతారని వివరించారు. ఎక్కడైతే స్త్రీలు పూజింపబడు తారో అక్కడ సమాజం అత్యంత విలువలతో కూడిన సమాజంగా ఎదిగి మానవీయ పరిమళాలను వెదజల్లుతుందని అన్నారు . ఫ్యామిలీ ఇస్ ద క్రాడిల్ ఆఫ్ ద సివిలైజేషన్ అన్నారు పెద్దలు ఆ ఫ్యామిలీకి చుక్కాని లాంటి వారేనా స్త్రీలు నవ నాగరికతకు సోపానాలు నిర్మించారని ఉదాహరణ సైతంగా చెప్పారు జడ్పిహెచ్ఎస్ గురిజాలలో తమ బోధన సేవలను అందిస్తున్న పి అర్పిత, ఏ చంద్రకళ, నాగరాణిలను ఆయన అభినందించారు. తదనంతరం గణిత ఉపాధ్యాయురాలు పి అర్పిత, జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు ఏ చంద్రకళ తెలుగు ఉపాధ్యాయురాలు ఎం నాగరాణి లను ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఈ చంద్రశేఖర్, ఎం ఏ సాదత్, ఎండి రాయబోస్, వి రవి కుమార్, బి రవీందర్, బి రమేష్, ఎం రాజేష్, సిహెచ్ సంతోష్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కల్వర్టు పనులను ప్రారంభించిన కౌన్సిలర్

నర్సంపేట, మార్చి 7, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణంలోని 26 వార్డులోని వాసవి కళ్యాణ మండపం వీధిలో మున్సిపల్ నిధుల నుండి కల్వర్టులను నిర్మాణంను కౌన్సిలర్ మండల శ్రీదేవి శ్రీనివాస్ శనివారం ప్రారంభించి దగ్గరుండి పనులను పర్యవేక్షించారు. ఆయనతో పాటు స్థానిక నాయకులు దోనాల రవి, బండి వేణు, నీరటి రంజిత్, స్థానిక గృహవాసులు సుమన్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.






## ఉత్తమ డ్రైవర్‌కు ఘన సన్మానం



నర్సంపేట, మార్చి 7, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వరంగల్ రిజియన్‌లో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా ఉత్తమ డ్రైవర్లుగా ఎంపికైన నర్సంపేట డిపో డ్రైవర్లు భాస్కర్,సాంబయ్య,రవి,బిక్షపతిలను శాలువతో ప్రశంసా పత్రంతో వరంగల్ రీజినల్ మేనేజర్ విజయభాను, ఏసీపీ శ్రీనివాస్, డిప్యూటీ ఆర్ఎం(వో) భానుకిరణ్,డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మిలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ రాజశేఖర్, ఏఎంఎఫ్ దేవ దత్తం, సేఫ్టీ డ్రైవర్ బండి బాబుపాల్గొన్నారు.

## రైతులకు పంట సాగుపై అవగాహన



నర్సంపేట, మార్చి 7, ప్రభాతవార్త

మండలంలోని రాములునాయక్‌తండాలో ఎరువాక రైతుసాగుబడి కార్యక్రమంలో భాగంగా శనివారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి కృష్ణ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం వరి పంట లో మొగి పురుగు, పాముపోడ తెగులు ఎక్కువగా ఆశించి పంటకు నష్టం కాలిగిస్తున్నై అని వాటి నివారణకు కార్తోప్ హైడ్రో క్లోరైడ్ మరియు ప్రోపికనోజోలె అనే మందులు పిచికారి చేసి అదుపు చేయవచ్చు అని తెలియజేసారు. రైతులు యూరియను మోతాదు మేరకు వాడడం ద్వార ఈ తెగుల్లాను అదుపులో ఉంచవచ్చు అని తెలియజేసారు. నానో యూరియ, నానో డిఎ పి వాడడం ద్వార పోషకాలను సమర్ధవతంగా ఉపయోగించవచ్చు. రైతు అందరు వానాకాలం లో పచ్చి రొట్ట పంటలు వేయడం ద్వార భూమి ఆరోగ్యం బాగుపడి పంటలు ఆరోగ్యంగా పెరుగుతాయన్నారు. రైతులు అవసరం అయితే తప్ప రసాయన పురుగు మందులు వాడకూడదన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి వినయ్కర్, రైతులు పాల్గొన్నారు.

## శివాజీనగర్‌కు రేషన్‌షాపు మంజూరి చేయాలి

దుగ్గొండి, మార్చి 7, ప్రభాతవార్త



శివాజీనగర్ గ్రామానికి రేషన్ షాపు మంజూరి చేయాలని స్థానిక సర్పంచ్ రాజేశ్వర్‌రావుకు శనివారం సర్పంచ్ సుకినె రాజేశ్వర్‌రావు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివాజీ నగర్ గ్రామస్తులు రేషన్ సరుకులు కావాలంటే రెండు కిలో మీటర్లు వెళ్లి రేకంపల్లి గ్రామానికి వెళ్లి తీసుకోవాలన్నారు. నిత్యవసర సరుకుల కోసం వృద్దులు, వికలాంగులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా శివాజీ నగర్ గ్రామానికి రేషన్ షాపు మంజూరి చేసి ఆదుకోవాలన్నారు. గ్రామ ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బుస్సా రి రామారావు, వార్డు మెంబర్లు బుర్గుల రాజేశ్వర్‌రావు, వాణి, కొలగాని రజిత,మౌనిక, బోల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రతినిధులకు సన్మానం

**భూపాలపల్లి, మార్చి 07, ప్రభాతవార్త**

భూపాలపల్లి సింగరేణి ఎస్సీ ఎస్టీ ఉద్యోగస్తుల వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో మున్సిపాలిటీ ఎన్నికలలో గెలిచిన మున్సిపాలిటీ చైర్మన్, దళిత గిరిజన కౌన్సిలర్లు ను అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగినది . ఈ కార్యక్రమం భూపాలపల్లి బ్రాంచ్ ఉపాధ్యక్షులు గడిపే చక్రపాణి ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో భాగంగా చైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, కౌన్సిలర్లు బౌతు శోభ, కట్ల పూర్ణచందర్, బెజ్జాల శ్యామల, ఇస్లావత్ రాజకుమార్, ధరావత్ శారద, ఒరుగంటి రాధ, వాసాల ఈశ్వరమ్మ, భోగం నరేందర్ లను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అసోసియేషన్ వ్యవస్థాపక



అధ్యక్షులు ఎంవి రావు మరియు భూపాలపల్లి ఎస్సీ లైసెన్ ఆఫీసర్ ఆర్ చంద్రశేఖర రావు హాజరైనారు. ఈ సందర్భంగా కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి మున్సిపాలిటీ చైర్మన్ బుర్ర కొమరయ్య పూలమాల వేయడం జరిగినది. అనంతరం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షుడు ఎంవీ రావు మాట్లాడుతూ భూపాలపల్లి సెంటర్లో ఉన్నటువంటి అంబేద్కర్ గారి విగ్రహం చుట్టూ అన్ని రాజకీయ పార్టీలు వారి కార్యక్రమాల కోసం అంబేద్కర్ విగ్రహం చుట్టూ జెండాలు కట్టడం వలన అంబేద్కర్ కు అవమానంగా మా దళిత సంఘాలు భావిస్తున్నాయి. కాబట్టి ఇక మీదట అంబేద్కర్ విగ్రహం చుట్టూ ఏ రాజకీయ పార్టీలు కూడా జెండాలు కట్టకుండా చట్టబద్ధంగా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్ణయం తీసుకోండి అని వారికి వివరించడం జరిగినది. అదే సందర్భంగా ఈ కార్యక్రమానికి విచ్చేసినటువంటి పలు వక్తలు మాట్లాడడం జరిగినది. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి మండల శ్రీనివాస్, మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ జనగాం రాయమల్లు, ఎస్టి ఎస్టి లైసెన్ ఆఫీసర్ భూక్యా మోహన్ కార్యదర్శి హేమా నాయక్ , సోతుకు సమ్మయ్య, భద్రయ్య , రాజు , కుమ్మరి శ్రీనివాస్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన ప్రెస్ కమిటీ

**చిట్యాల, మార్చి 7 ప్రభాతవార్త ;**




మండలంలోని నవాబుపేట గ్రామానికి చెందిన పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి భార్య రమ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ మేరకు చిట్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కటుకూరి మొగిలి ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. మృతురాలు రమ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ప్రెస్ కమిటీ సభ్యులు బుర్ర చక్రపాణి, ఆకుల హరీష్ గుర్రపు చందు, కోడెల సదానందం, చింతకింది శ్రీనివాస్, చింతల మహేందర్, మాజీ సర్పంచ్ కసిరెడ్డి సాయి సుధా రత్నాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మొగుళ్లపల్లిలో శ్రమదానం

**- ఆసుపత్రి ప్రాంగణం శుభ్రం..**

**మొగుళ్లపల్లి, మార్చి 07 , ప్రభాత వార్త:**

మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వ యునాని డిస్పెన్సరీ మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో నిర్వహించిన శ్రమదానం కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.ఆయుష్ డిపార్ట్మెంట్ డైరెక్టర్ డాక్టర్ శ్రీకాంత్ బాబు మరియు రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ప్రమీల దేవి ఆదేశాల మేరకు ఈ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు జె సునీత,డాక్టర్ నాగరాణి,డాక్టర్ నవతా పంచాయితీ కార్యదర్శి డి. నరేష్,స్థానిక సర్పంచ్ చాట్ల విజయ,ఉప సర్పంచ్ హిమ బిందు అధికారులు పాల్గొని ఆసుపత్రి ప్రాంగణంలోని పిచ్చి మొక్కలను తొలగించి, పరిసరాలను శుభ్రపరిచారు.



## పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచుదాం

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**

**మొగుళ్లపల్లి, మార్చి 07 , ప్రభాత వార్త:**



పాఠశాలలు పరిశుభ్రంగా ఉండటం విద్యార్థుల ఆరోగ్యానికి మరియు చదువుకు ఎంతో అవసరమని భూపాలపల్లి శాసనాసభ్యులు గండ్ర సత్యనారాయణరావు అన్నారు.శనివారం మండలంలోని మొట్లపల్లి గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన శుభ్రత కార్యక్రమంలో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాఠశాల పరిసరాలను స్వయంగా శుభ్రపరిచి, విద్యార్థులకు పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను వివరించారు. పాఠశాలలు పరిశుభ్రంగా ఉండటం విద్యార్థుల ఆరోగ్యానికి మరియు చదువుకు ఎంతో అవసరమని పేర్కొన్నారు.గ్రామ ప్రజలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచాలని పిలుపునిచ్చారు.అనంతరం మొట్లపల్లి గ్రామంలో శ్రీరామోజు బతుకమ్మరాములు ఇందిరమ్మ ఇళ్లను ప్రారంబించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజాహిత పథకాల వల్ల పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా గృహం లేని నిరుపేద కుటుంబాలకు స్వయంగా శుభ్రపరిచి, విద్యార్థులకు పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను వివరించారు. పాఠశాలలు పరిశుభ్రంగా ఉండటం విద్యార్థుల ఆరోగ్యానికి మరియు చదువుకు ఎంతో అవసరమని పేర్కొన్నారు.గ్రామ ప్రజలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచాలని పిలుపునిచ్చారు.అనంతరం మొట్లపల్లి గ్రామంలో శ్రీరామోజు బతుకమ్మరాములు ఇందిరమ్మ ఇళ్లను ప్రారంబించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న,ప్రజాహిత పథకాల వల్ల పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా గృహం లేని నిరుపేద కుటుంబాలకు సొంత ఇల్లు కల్పించడం,కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఈ పథకం ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు గృహ నిర్మాణం కోసం ప్రభుత్వం సహాయం అందిస్తుందని, ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి లోకిలాల్ ఎంపీడీఓ సురేందర్,ఎమ్మార్వో సునీత కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.




## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**టేకుమట్ల మార్చి 07 ప్రభాతవార్త**



టేకుమట్ల మండలంలోని సోమనపల్లి అంగన్వాడి కేంద్రంలో 99 రోజులో భాగంగా శనివారం అంగన్వాడి టీచర్ మారపల్లి తిరుమల ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. అంగన్వాడి టీచర్ తిరుమల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహిళా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సోమన్నపల్లి గ్రామ సర్పంచ్ రామ్ ఉమా దేవేందర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ సరోజ ముఖ్య అతిథులుగా హాజరై. మహిళలకు క్రీడలు నిర్వహించారు. గెలుపొందిన మహిళలకు బహుమతులు పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి మహిళలు సంబరాలు చేసుకున్నారు. అనంతరం టేకుమట్ల సూపర్వైజర్ సరోజ మాట్లాడుతూ. నేటి తరంలో మహిళలు అన్ని రంగాలలో ముందంజలో ఎదిగాలని వారు మహిళలను ప్రోత్సహించారు. ఎన్జీవో ప్రభలత, గర్భిణీ, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశాఖ ఉపకేంద్రము ఆకస్మిక తనిఖీ

**భూపాలపల్లి, మార్చి 07, ప్రభాతవార్త**



భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని జంగేడు వైద్య ఆరోగ్యశాఖ ఉప కేంద్రం ను శనివారం మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీహర్ష తో మాట్లాడుతూ ఉప కేంద్రంలో ప్రజలకు అవసరమైన వైద్య సేవలను మెరుగుగా అందించాలని సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య సిబ్బంది చైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాసు, కౌన్సిలర్ మాకోటి శ్వేత ప్రభాకర్ లను శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రావుల శ్యాం ప్రసాద్, ఏఎన్ఎం చంద్రకళ, ఆశ వర్కర్లు రజిత, రమా, దేవేంద్ర, నిర్మల, తిరుమల పాల్గొన్నారు.

## శ్రీ వివేకానంద పబ్లిక్ స్కూల్లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

**ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శన**

**చిట్యాల, మార్చి 7 ప్రభాతవార్త:**



మండలంలోని ఒడితల శ్రీ వివేకానంద పబ్లిక్ స్కూల్లో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ గోళ్ళ సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వయం పరిపాలన దినోత్సవం ఆద్యాంతం ఆకట్టుకుంది. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి, పాఠ్యాంశాలను బోధించారు. విద్యార్థుల వేషధారణలతో పాఠశాల ప్రాంగణం అంతా పండగ వాతావరణాన్ని సంతరించుకుంది. డి ఈ ఓ గా గోళ్ళ ప్రసాద్ వర్మ, ఎంఈఓ గా విడిదినేని రుచిత, ప్రిన్సిపాల్ గా గూడెపు అంజలి, వైస్ ప్రిన్సిపల్ గా గంజి రుచిత, వ్యవహరించగా, 40 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠ్యాంశాలను బోధించి ఆకట్టుకున్నారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో విద్యార్థులు పాఠ్యాంశాలను బోధించిన అనుభవాలను వివరించారు. తమ భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని కొనియాడారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ సతీష్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి భావిభారత పౌరులుగా ఎదగాలని ఆకాంక్షి ంచారు. అనంతరం బోధనలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు, పాల్గొన్నారు.

# ప్రజాపాలన, ప్రగతి ప్రణాళికను విజయవంతం చేయాలి

## -జిల్లా కలెక్టర్ స్నేహాశబరీష్

**మహబూబాబాద్/డోర్నకల్, మార్చి7, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99రోజుల ప్రజాపాలన, ప్రగతి ప్రణాళికను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ స్నేహాశబరీష్ అన్నారు. శనివారం జిల్లాలోని డోర్నకల్ మండల కేంద్రంలోని పిహెచ్‌సి, ఎంపిడివో, తహశీల్దారు, మార్కెట్ పరిసరాలను సందర్శించి మందుల నిల్వలు, రిజిస్టర్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా



జరిగిన సమావేశంలో ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్‌తో కలసి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి క్షేత్రస్థాయిలో అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు జరిగే వివరాలు, అంశాలను తెలుపాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో డోర్నకల్ మున్సిపల్ చైర్‌పర్సన్ కొండేటి రాజకుమారి, వైస్‌చైర్‌పర్సన్ మాదా లావణ్య, డియంహెచ్‌వో రవిరాథోడ్, మున్సిపల్ కమిషనర్ నిరంజన్, వైద్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డిజిటల్ తరగతి గదిని ప్రారంభించిన సర్పంచ్

**చిన్నగూడూరు, మార్చి7, ప్రభాతవార్త:**



మండలంలోని గుండంరాజుపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం డిజిటల్ తరగతి గదిని గ్రామ సర్పంచ్ గునిగంటి కమలాకర్ శనివారం ప్రారంభించారు. గతంలో ఇదే పాఠశాలలో పనిచేసి పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులు ఎం.డి ఖదిరుద్దిన్ ఇచ్చిన విరాళం, పాఠశాల అభివృద్ధి నిధుల నుండి విద్యార్థులకు ఉపయోగపడే విధంగా టెలివిజన్‌ను తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ పాఠశాల ఉపాధ్యాయ బృందం ఏర్పాటు చేసిన టెలివిజన్ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని దీని ద్వారా విద్యార్థులు చాలా చక్కగా విద్యను అభిసిస్తారని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గతంలో బడిబాటలో ఇచ్చిన హామి మేరకు పాఠశాలలో విద్యార్థులకు డిజిటల్ తరగతులు అందుబాటులో తెస్తామని తెలిపారు. దానిలో భాగంగా ఈరోజు డిజిటల్ తరగతులను గ్రామ సర్పంచ్ ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు మమతాదేవి, పూర్వ విద్యార్థులు వీరన్న, పాఠశాల ఉపాధ్యాయ బృందం సురేష్, హేమ, రాంబాబు, వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:**



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం సెలవు కావడంతో శనివారం కలెక్టరేట్‌లో తెలంగాణ గెజిటేడ్ ఆఫిసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా అధనపు కలెక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతూ సమాజ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నారని తెలిపారు. టిజివో జిల్లా అధ్యక్షుడు ఎం.డి రఫీ మాట్లాడుతూ మహిళల సేవలను కొనియాడారు. పురుషులకు దీటుగా అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహిళా ఉద్యోగులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన వారికి జెసి అనిల్‌కుమార్ మెమోంటోలు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో టిజివో జిల్లా కార్యదర్శి కొప్పు ప్రసాద్, డిపిఆర్‌వో రాజేంద్రప్రసాద్, డాక్టర్ రాజశేఖర్, లావణ్య, సుమలత, డియంసి విజయ, జ్యోతి, ప్రియదర్శిని, సబిత, ఐడిఓసిలో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



## బయ్యారంలో జిల్లా పంచాయతీ అధికారి తనిఖీ

**బయ్యారం, మార్చి7, ప్రభాతవార్త:**



బయ్యారం గ్రామపంచాయతీలో జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్ ఆకస్మికంగా పర్యటించారు. గ్రామంలో త్రాగునీరు, పారిశుధ్యం పనులను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి వీదుల్లో చెత్తాచెదారం, పాలతీన్ కవర్లు వేయకూడదని సర్పంచ్ గుగులోతు శాంతికిషన్‌నాయక్‌కు దిశానిర్దేశం చేశారు. గతంలో చేసిన పనులకు సంతృప్తి వ్యక్తం చేసి రాబోయే వేసవిని దృష్టిలో పెట్టుకొని గ్రామంలో త్రాగునీటి సమస్యను రాకుండా చూసుకోవాలని, ప్రతిరోజు శానిటేషన్ పనులు నిర్వహిస్తూ ప్రజల్లో అవగాహన కల్పించాలని వాటికి కావాల్సిన నిధులు ప్రభుత్వం నుండి మంజూరు అవుతాయని సర్పంచ్ శాంతి, కార్యదర్శి శ్రీధర్‌కు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్‌కుమార్, ఉపసర్పంచ్ ఏనుగుల ఉమ, ఎంపీవో చంద్రమోహన్, సిబ్బంది పాల్గొన్నారు.

## అనంతాద్రిలో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

**మహబూబాబాద్ టౌన్, మార్చి7, ప్రభాతవార్త:**



మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని శ్రీజగన్నాథ వెంకటేశ్వర స్వామి దేవాలయ ఏకవిశంతి వార్షిక బ్రహ్మోత్సవాలు మూడవ రోజు ఘనంగా నిర్వహించారు. సుప్రబాతసేవ, వేదవిన్నపం, తీర్థప్రసాద గోష్టి, ద్వజా కుంభారాధన, చతుసానర్జన, నిత్యవాహనం, శ్రీమహాసుదర్శన, ఇష్టివవాహనము, నిత్య పూర్ణాహుతి నివేదన, బలిహరణ, 25కలశములతో అభిషేకం, వేద విన్నపం, తీర్థప్రసాద గోష్టి నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు గొడవర్తి చక్రధాచార్యులు, శ్రావణ్‌కుమార్‌లు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వమించారు. ఆలయ చైర్మన్ నూకల జ్యోతిరామచంద్రరెడ్డి, నాయిని ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్ ప్రమీల శంకర్, మల్యాల రంగారావు, భక్తులు పాల్గొన్నారు.

## రామాలయంలో సొత్తును దొంగలించిన వ్యక్తి అరెస్ట్

**మహబూబాబాద్ క్రైమ్, మార్చి7, ప్రభాతవార్త:**

మహబూబాబాద్ పట్టణంలోని రామాలయంలో జనవరి నెలలో జరిగిన హుండి దొంగతనంకు సంబందించిన వ్యక్తిపై అరెస్ట్ చేసినట్లు మహబూబాబాద్ టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గట్ల మహేందర్‌రెడ్డి తెలిపారు. శనివారం వారు తెలిపిన వివరాల ప్రకారం రామాలయం దొంగతనం కేసులో విచారణ చేపట్టాగా కురవి మండలం అయ్యగారిపల్లి గ్రామానికి చెందిన అల్లి కార్తిక్ ప్రస్తుతం స్థానిక ఆర్తిగార్డెన్‌లో నివాసం ఉంటున్న వ్యక్తి దొంగతనానికి పాల్పడడంతో అతన్ని అరెస్ట్ చేసి కేసు నమోదు చేశామన్నారు. నిందితుడు దొంగతనం చేసిన 4200నగదులో 2000మిగిలడంతో వాటిని స్వాదీనం చేసుకొని నిందితున్ని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. పట్టణంలో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే తక్షణమే సమీప పోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని సిఐ మహేందర్‌రెడ్డి పెర్కొన్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## వెంకన్న మృతి హమాలీ యూనియన్‌కు తీరనిలోటు

**బయ్యారం, మార్చి7, ప్రభాతవార్త:**



బయ్యారం మండల సిఐటియు హమాలీ రామగిరి వెంకన్న అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతిచెందారు. విషయం తెలుసుకున్న సిఐటియు మండల కన్వీనర్ వల్లాల వెంకన్న, కో కన్వీనర్ అంగిరేకుల నాగేశ్వర్‌రావులు వెంకన్న భౌతికకాయంపై ఎర్రజెండా కప్పి శ్రద్ధాంజలి ఘటించారు. వారి మరణం హమాలీ యూనియన్‌కు, వారి కుటుంబానికి తీరని లోటన్నారు. వెన్నుమోహన్, అప్పయ్య, సోమిరెడ్డి, నాగయ్య, రాము, సురేష్, రామిరెడ్డి, అంజయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవం సందర్భంగా పలువురికి సన్మానం

**బయ్యారం, మార్చి7, ప్రభాతవార్త:**



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి మండలవ్యాప్తంగా వివిధ రంగాలలో విశేష కృషిచేసిన అంగన్వాడి టీచర్‌లు అమల, వర్కర్ కల్పన, కరాటే టీచర్ దివ్య, ఎల్లమ్మ, ఉపేంద్ర, పద్మ, ఉప్పలమ్మ, కోటమ్మ, టైలర్ సుభద్రతో పాటు ఆర్టీసీ కండక్టర్‌ను పిఆర్‌టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు యద్దనపూడి గాయత్రి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మహిళల సంక్షేమం, సాధికారతను ఈ సందర్భంగా వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం లక్ష్మణరావు, రమణమ్మ, సునిత, కరుణ, లావణ్య, మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేటలో మహిళా ఉద్యోగులకు ఘన సన్మానం

**బయ్యారం, మార్చి7, ప్రభాతవార్త:**

బయ్యారం మండలం కొత్తపేట గ్రామపంచాయతీలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యాలయంలో మహిళా వార్డు సభ్యులను, సూపర్‌వైజర్లను ఏఎన్ఎం, అంగన్వాడి టీచర్లు, హెల్పర్స్‌ను పంచాయతీ మహిళా సిబ్బందిని సర్పంచ్ భూక్య ప్రవీణ్‌నాయక్ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌నాయక్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం మహిళలకు సమాన హక్కులను కల్పించిందన్నారు. మహిళలు పురుషులతో పోటీపడి అన్ని రంగాల్లో రాణించడం అభినందనీయం అన్నారు.



## గ్రామ అభివృద్ధికి ప్రజల సహకారం తప్పనిసరి

### సర్పంచ్ బాలు నాయక్

*నర్సింహులపేట మార్చి 7 ప్రభాతవార్త*

గ్రామ అభివృద్ధికి ప్రజల సహకారం తప్పనిసరి అని నరసింహుల పేట



మండలం వంతాడపల గ్రామ సర్పంచ్ బాలు నాయక్ అన్నారు శనివారం శనివారం గ్రామంలో వీధులను శ్రమదానం నిర్వహించి అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి పాలకవర్గం ప్రజల సహకారంతో ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతా అన్నారు.

## గ్రీన్‌ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలి

### పంచాయతి కార్మికుల ఆందోళన

*గూడూరు, మార్చి 7, ప్రభాతవార్త*

ప్రభుత్వం గతంలో హామీ ఇచ్చిన విధంగా పంచాయతి ఉద్యోగులు, కార్మికులకు గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని గ్రామపంచాయతి వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ (సిఐటియు) యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎండి మొయినొద్దీన్ డిమాండ్ చేసారు. ఈమేరకు శనివారం స్థానిక మండల



పరిషత్ కార్యాలయం ముందు మండలంలోని పంచాయతి కార్మికులు ఆందోళన చేపట్టి తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపిడిఓకు అందజేసారు. కార్యాలయ ప్రధాన ద్వారం వద్ద బైఠాయించి నినాదాలు చేసారు. ఈ సందర్భంగా మొయినొద్దీన్ మాట్లాడుతూ పంచాయతి కార్మికుల వేతనాలకు సంబంధించి ఈనెల 2న ప్రభుత్వం జారీ చేసిన జిఓను రద్దు చేయాలని కోరారు. పంచాయతి సిబ్బంది పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని, అన్‌లైన్‌లో లేని సిబ్బంది పేర్లను వెంటనే ఆన్‌లైన్‌లో చేర్చాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేస్తూ కనీస వేతనంగా నెలకు రూ.26 వేలు ప్రభుత్వమే నేరుగా కార్మికులకు చెల్లించాలని, బీమా, ఇఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేసారు. వేతనాల చెల్లింపులకు సంబంధించి ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు బత్తుల వెంకటయ్య, ఎదరబోయిన ముత్తయ్య, ఎ సత్యనారాయణ, వివిధ గ్రామపంచాయతీల సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

*గూడూరు, మార్చి 7, ప్రభాతవార్త*

ఈనెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని చంద్రుగూడెంలో నిర్వహిస్తున్న గిరిజన బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలో శనివారం ముందస్తుగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆశ్రమోన్నత పాఠశాలకు చెందిన మహిళా ఉపాధ్యాయులు, సిబ్బందిని ఆ పాఠశాలలో పని చేసే పురుష ఉపాధ్యాయులు సన్మానించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల హెచ్ఎంతో పాటు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నట్లు ఉపాధ్యాయ సంఘ నాయకుడు అయిలబోయిన వీరయ్య తెలిపారు.

## కస్తూరిబా పాఠశాల సందర్శన

*నెల్లికుదురు మార్చి 07,ప్రభాతవార్త*

జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు శనివారం నెల్లికుదురు మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను మండల ప్రత్యేక అధికారి, జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న తహసీల్దార్ చందా నరేష్, మండల పరిషత్ అభివృద్ది అధికారి ఎస్.



కుమార్ మరియు వైద్యాధికారి డా. చైతన్య లతో సందర్శించి, విద్యా, వసతి, భోజన సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ విద్యార్థులను ఆత్మవిశ్వాసంతో చదువులో ముందుకు సాగాలని ప్రోత్సహించారు. అలాగే మానసిక ఆరోగ్య, క్రీడలు, వ్యాయామం లాంటి తదితర అంశాలు పై కూడా విద్యార్థులకు నిత్యం అవగాహన చేయాలని తెలిపినారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాల పరిశుభ్రతను విద్యార్థులతో పాటు, సిబ్బంది మొత్తం పాటించాలని, తాజా వేడి వేడి ఆహారం అందించాలని, సకల చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల అభివృద్ధి కోసం నిర్విరామంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. జ్వరం, వాంతులు, విరేచనాలు వంటి లక్షణాలు కనపడితే వెంటనే ప్రభుత్వ వైద్యశాలను సంప్రదించాలని, స్వీయచికిత్స చేయరాదని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుమలతతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## మార్చి 11న నర్సింహులపేట అంగడివేలం

*నర్సింహులపేట మార్చి 7 ప్రభాతవార్త*

మార్చి 11న నర్సింహులపేట అంగడి వేలం నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ పెదమాముల యాకయ్య తెలిపారు. 202627 సంవత్సరానికి గాను వేలం పాటలో పాల్గొనేందుకు రూ.50 వేలు చెల్లించాలన్నారు. బహిరంగ టెండర్లల్లో పాల్గొనాలనుకునే వారు డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు తెలిపారు.

## నర్సరీని పరిశీలించిన అదనపు కలెక్టర్

*నర్సింహులపేట మార్చి 7 ప్రభాతవార్త*

నర్సరీల్లోని ప్రతి మొక్కను సంరక్షి ంచాలని అదనపు కలెక్టర్



లెనిన్ వత్సల్ టొప్పో అన్నారు. శనివారం మండలంలోని నర్సింహులపేట జీపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నర్సరీని, సిగ్రిగేషన్ షేడ్ ను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. అనంతరం నర్సరీలో పర్యటించి మొక్కల పెరుగుదలకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పెదమాముల యాకయ్య, ఎంపీడీవో అంజలి, ఎంపీఓ యాకయ్య, ఉప సర్పంచ్ కాసా యాకయ్య, కార్యదర్శి వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






## వధూవరులను ఆశీర్వదించిన ఝాన్సీ రెడ్డి...

*తొర్రూరు మార్చి 07 ప్రభాతవార్త*

తొర్రూరు మండలం జీకే తండా గ్రామ సర్పంచ్ బానోత్ ఐలమ్మ శ్రీనివాస్ కుమారుడు రాజు వెన్నెష వివాహ మహోత్సవంలో టీపీసీసీ ఉపాధ్యక్షురాలు



హ ఝాన్సి రాజేందర్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ నూతన దంపతులు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని కోరారు. నూతన దంపతుల కుటుంబ సభ్యులను అభినందించారు. ఆమె వెంట కాంగ్రెస్ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, ఏఎంసీ డైరెక్టర్ కందాడి అచ్చిరెడ్డి, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు అజ్మీర్ రమేష్ నాయక్, వివిధ గ్రామాల సర్పంచ్ లు ఎర్ర వెంకటరెడ్డి, బంగారు రమేష్, బానోత్ విద్యాసాగర్, బానోత్ బిక్షపతి, జాటోత్ నరేష్, నాయకులు ముద్దం మహబూబ్ రెడ్డి, తాళ్లపల్లి రమేష్ గౌడ్, నరేష్ రెడ్డి, వెంకన్న యాదవ్, మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## తండాల అభివృద్ధి కాంగ్రెస్ లక్ష్యం

*నెల్లికుదురు, మార్చి 7,ప్రభాతవార్త*

తండాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష ్యమని మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, సర్పంచ్ మాధురి ప్రశాంత్ అన్నారు. మండలంలోని శ్రీరామగిరి శివారు పున్నపురాళ్ల తండాలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ ముఖ్య మురళి నాయక్ ఆదేశాల మేరకు ఎం.ఎన్.ఆర్ నిధులు రూ.5 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రామగిరి సుమన్, పంచాయతీ కార్యదర్శులు సూపర్ మధు, ఫీల్డ్ అసిస్టెంట్ గూగులోతు



నాగమణి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బెల్లి నరసయ్య, వార్డు సభ్యులు సంద కృష్ణ లలిత , ఆరేపల్లి మహేష్, ఆంగోత్ పంతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దెల సమ్మయ్య, నర్సింగ్ అశోక్, చీమకుర్తి శ్రీనివాస్, పోతరాజు శ్రీశైలం, గుర్రాల నరేష్, లాలు, యాకుబ్, బూర్గుల అశోక్, బందు రాములు, వెంకట్ రెడ్డి, గుగులోత్ నంద్య తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలసిన డిసిసి అధ్యక్షురాలు ఉమ



*మహబూబాబాద్ టౌన్,మార్చి 7,ప్రభాతవార్త:*

మహబూబాబాద్ జిల్లాకు ఇటీవల నూతనంగా వచ్చిన కలెక్టర్ స్నేహశబరీష్‌ను శనివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా డిసిసి అధ్యక్షురాలు భూక్య ఉమ మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్‌ను శాలువాతో సత్కరించి మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## జాతీయ క్రికెటర్ తాటి కృష్ణవేణికి ఘన సన్మానం

### ఫ్రెండ్స్ ఫరెవరు ఫౌండేషన్ తరపున కృష్ణవేణికి ప్రోత్సాహక ఆర్థిక సహాయం అందజేత

*గంగారం మర్చి 7,ప్రభాతవార్త*

మహబూబాబాద్ జిల్లా, గంగారం మండలం మారుమూల ఏజెన్సీ ప్రాంతంలోని తీర్మాలగండి గ్రామానికి చెందిన జాతీయ స్థాయి క్రికెటర్ తాటి కృష్ణవేణికి ఫ్రెండ్స్ ఫరెవర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మారుమూల చిన్న గ్రామం నుండి పెద్ద కలలతో ముందుకు సాగి జాతీయ స్థాయికి చేరిన కృష్ణవేణి విజయాన్ని ఫ్రెండ్స్ ఫరెవర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ జెండాలతో భారీ ర్యాలీ



నిర్వహించి కృష్ణవేణిని ఘనంగా సత్కరించారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు భరత్, అజ్మీర్ చేతుల మీదుగా కృష్ణవేణిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ... మారుమూల ప్రాంతాల్లో ఎన్నో ప్రతిభలు ఉన్నాయని, సరైన ప్రోత్సాహం లభిస్తే వారు దేశ స్థాయిలో రాణించగలరని కష్టాలు, పేదరికం ఉన్నా లక్ష్యాన్ని వదలకుండా కృషి చేసిన కృష్ణవేణి యువతకు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల అమ్మాయిలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. అనంతరం ఫ్రెండ్స్ ఫరెవర్ ఫౌండేషన్ తరపున కృష్ణవేణికి ప్రోత్సాహక ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తాటి కృష్ణ రావు మాట్లాడుతూ ఫ్రెండ్స్ ఫరెవర్ ఫౌండేషన్ చేస్తున్న సేవలను అభినందించారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ఎంతో గొప్ప విషయం అని అయిన అన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారిణి తాటి కృష్ణవేణి మాట్లాడుతూ ఫ్రెండ్స్ ఫరెవర్ ఫౌండేషన్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనలాంటి క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించడం ఎంతో ఆనందంగా ఉందని, ఈ ప్రోత్సాహం భవిష్యత్తులో ఇంకా మంచి ప్రతిభ కనబర్చేందుకు తనకు బలాన్ని ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి గోపినాథ్, ఫౌండేషన్ లీడర్స్ మహేష్, గణేష్, వంశీ, అఖిల్, అక్రమ్, గణేష్, సంతోష్, మాలోత్ సంతోష్, భూక్యా నందు, భూక్యా సంతోష్, భానోత్ రాజేష్, గుగులోత్ చంద్ర శేఖర్ జరుపుల అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన సర్పంచ్ లు

*గంగారం మర్చి 07,ప్రభాతవార్త*

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ నూతన పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా గంగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు, ఆధ్వర్యంలో శనివారం కలెక్టర్ కార్యాలయం మహబూబాబాద్ లో గంగారం మండల కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లు, కలెక్టర్ స్నేహ శబరిష్ ను మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమం లో గంగారం సర్పంచ్, జేజ్జరీ రాము, కోడిశాలమిట్ట సర్పంచ్, బచ్చల లక్షమయ్య, బావుగ్రొండ సర్పంచ్ మూడీగా విరభద్ర, జంగాలపల్లి సర్పంచ్, బోనోత్ తార, దుబ్బగూడెం సర్పంచ్, పూనెం సంధ్యారాణి, కామరాం సర్పంచ్, ఇక పార్వతి, మర్రిగూడెం సర్పంచ్, మెడ స్వరూప తదితరులు పాల్గొన్నారు



## మా వేతనాలు ఇప్పించండి

*గంగారం మర్చి 7,ప్రభాతవార్త*

తెలంగాణ ప్రభుత్వం నవంబర్, 2024 లో, నిర్వహించిన కుటుంబ సమగ్ర సర్వేలో భాగంగా గంగారం మండలం నుండి ఎన్నిమరేటర్లుగా



ఉపాధ్యాయుల కు సెలవుల్లో విధులు నిర్వహించారు ఒక్కొక్క ఎన్యుమరేటర్ కి రాష్ట్ర ప్రభుత్వం 10వేల రూపాయలు ఇస్తామని ఇప్పటివరకు కూడా అనాపైసా ఇవ్వలేదు, తక్షణమే ఇట్టి రూపాయలను ఇప్పించాలని, శనివారం గంగారం ఎంపిడిఓ, వైష్ణవి కి, టిఎస్ యూ టి ఎఫ్, మండల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు వినతి పత్రం అందజేశారు,

## నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం

*కొత్తగూడ మార్చి 08 ప్రభాత వార్త :*

దినోత్సవాన్ని పురస్కరించుకొని ముందస్తుగా మండల కేంద్రంలోని ఎంపియుపిఎస్, స్పోర్ట్స్ పాఠశాలలో మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించి వాసం రాజమ్మ ఎస్ ఎ , వాసం కొమ్మక్క ,ధనసరి స్వరూప, అసిస్టెంట్ పద్మ రికార్డ్ అసిస్టెంట్,!!!జోగసంధ్య ఏఎన్ఎం మరియు



ఇరు!!!పఇర్ప ప్రత్యూష ఉపాధ్యాయ బృందం తరపున పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయురాన్లకు సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం ఇన్చార్జి హెచ్ఎం సువర్ణపాక సుబ్బారావు, గుమ్మడి లలిత మాట్లాడుతూ మహిళా ఉపాధ్యాయులను సన్మానించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ విద్యార్థిని విద్యార్థులందరూ గొప్పగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయిని పొందాలని, మహిళల గౌరవాన్ని పెంచే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సోషల్ ఆక్టివేట్ డాక్టర్ వాసం వీరస్వామి, అంబెడ్కర్ అవార్డు గ్రహీత పాపయ్య, బోడ మంగీలాల్ ,అల్లం వెంకటయ్య , అయిలబోయిన జంపయ్య, సుంచ శ్రీనివాసులు, దనసరి పాపయ్య, మద్దెల సారయ్య ,ఇరుప దేవేందర్ పులుసం క్రాంతి, వెంకటయ్య, గుమ్మడి లలిత, నామాల మోహన్, తీగల రమేష్, మడప బేబీ, కల్తీ రాధిక, గొగ్గల భారతి, ఆలూరి శంకరయ్య, కేశ బోయిన భరత్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## ఆక్సిజన్ మిషన్ ను అందించిన కోదండరామ సేవ కమిటీ

*గంగారం మర్చి 7,ప్రభాతవార్త*

ఊపిరితిత్తుల వ్యాధి తో గంగారం మండలం కోమాట్లగూడెం గ్రామానికి చెందిన, గోగ్గేలా లక్ష్మయ్య, సునారి నర్సయ్య లకు కోమాట్లగూడెం, కోదండరామ సేవ కమిటీ చైర్మెన్ సైప సురేష్ వైద్య కమిటీ చైర్మన్ ప్రతాపని శ్రీకాంత్ ల, ఆధ్వర్యంలో కమిటీ సభ్యులతో కలిసి వారి ఇద్దరికి ఆక్సిజన్ మిషన్ లను అందజేశారు. ఈ సందర్భంగా చైర్మెన్ సైపా సురేష్ మాట్లాడుతూ, మారుమూల ప్రాంతాల్లో సరైన వైద్య సదుపాయాలు అందుబాటులో లేక రోగుల ఇబ్బందుల పడుతున్న తరుణంలో కోదండరామ



కమిటీ సభ్యులు స్పందించి సోనుసూద్ ఫౌండేషన్ సహకారం తో వారికి అవసరమైన ఆక్సిజన్ మిషన్ లను బాధితులు సునారీ నర్సయ్య, గొగ్గాల లక్ష్మయులు, గత కొన్ని నెలలుగా ఊపిరి తీసుకోవడం ఇబ్బందిగా ఉండగా వైద్యుల సూచన మేరకు ఆక్సిజన్ మిషన్ లు అవసరమవడం తో సోనుసూద్ ఫౌండేషన్ తో మాట్లాడి రెండు ఆక్సిజన్ మిషన్స్ ను తెప్పించి వారికీ అందజేశాము, ఏజెన్సీ ప్రాంతాల ప్రజలకు కోదండరామ సేవ కమిటీ ఎల్లపుడు అండగా ఉంటుందని, వైద్య సేవలు అందించేందుకు అంబులెన్స్ కూడా గత 3, సంవత్సరలుగా అందుబాటులో ఉంచామని అన్నారు. ఈ సందర్భంగా రియల్ హీరో సోను సూద్ కు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్య క్రమం లో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు, జాడి వెంకటేశ్వర్లు, సర్పంచ్, ఈసం రామారావు, గ్రామ పెద్దమనిసి, మెడ సమ్మయ్య, ,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## యూనివర్సిటీ పీజీ కళాశాలలో క్లీనర్ గ్రీన్ కార్యక్రమం

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 7 ప్రభాతవార్త :*

యూనివర్సిటీ పీజీ కళాశాలలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కళాశాల ఆవరణంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ నిర్మల ఆధ్వర్యంలో నిర్వహించారు. అధ్యాపకులు విద్యార్థులు కళాశాల పరిసరాలను పరిశుభ్రంచేసి చెత్తను ఏరివేయడం జరిగిందని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ బ్రహ్మం, డాక్టర్ మధుశ్రీ, డాక్టర్ నిరంజన్, డాక్టర్ రవీందర్, డాక్టర్ రాజు, డాక్టర్ నరేందర్‌నాయక్, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ రాంబాబు, డాక్టర్ భాగ్యమ్మ, డాక్టర్ రమాదేవి, డాక్టర్ సరిత, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలు కుటుంబ సంక్షేమం కోసం శ్రమించే త్యాగశీలులు..

**-సమాజ నిర్మాణంలో స్త్రీల పాత్ర గొప్పది..**

**-సీనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి నాగరాజ్**

*కాటారం, మార్చి 7, ప్రభాతవార్త*

కుటుంబ నిర్మాణం, సంక్షేమంలో మహిళల పాత్ర అనిర్వచనీయమని, సమాజ నిర్మాణంలోనూ వారి కృషి చాలా గొప్పదని సీనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఏ. నాగరాజ్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కాటారం మండలం కేంద్రంలోని ఎల్జి గార్డెన్లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన జడ్జి మాట్లాడుతూ..మహిళ గర్భం దాల్చిన నుండి మరణించే వరకు అనేకమైన కష్టాలు, వివక్షలకు, హింసలకు గురవుతున్నారని, ఆర్థికంగా సామాజికంగా శారీరకంగా వారి యొక్క సర్వం సమాజ శ్రేయస్సు, కుటుంబ శ్రేయస్సు కోసం అర్పిస్తూ సమాజ అభివృద్ధికి వెన్నెముకల తోడ్పాటు అందిస్తున్నారని కొనియాడారు. మద్యపానం, మత్తు, గంజాయి వంటి దురాలవాట్లను రూపుమాపడానికి మహిళలు తమవంతుగా కృషి చేయాలని వారు సూచించారు. మహిళలకు ఆపద వస్తే జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని జడ్జి భరోసానిచ్చారు. అనంతరం జిల్లా కోర్టులో మహిళా దినోత్సవాన్ని నిర్వహించి మహిళా ఉద్యోగులకు జడ్జి సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ ప్లీడర్ బోట్ల సుధాకర్, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి.శ్రీనివాస చారి, డిఆర్‌డిఓ ప్రాజెక్ట్ మేనేజర్ వేణుగోపాల్ రెడ్డి, గైనకాలజిస్ట్ డాక్టర్ ప్రత్యూష రెడ్డి, కాటారం సర్పంచ్ పంతకాని సడవలి, బయ్యారం సర్పంచ్ ఇనుగాల లింగయ్య, మద్దులపల్లి సర్పంచ్ రమేష్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్స్ పుప్పాల శ్రీనివాస్, కంప అక్షయ, సిడిపిఓ ఆర్.రాధిక, న్యాయవాదులు ఆకుల రాము, ఎన్.ప్రశాంత్, అబ్దుల్ కలాంతో పాటు మహిళా సంఘాల సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, సుమారు ఐదు వందలమంది మహిళలు పాల్గొన్నారు.





# వరంగల్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కి గ్రీన్ సిగ్నల్

**వరంగల్ సిటి మార్చి7 ప్రభాతవార్త**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సమగ్ర అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ (యుజిడి) పథకానికి తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తో నగరం ప్రజల కు మోక్షం లభిస్తుంది. ఈ ప్రాజెక్టు కోసం రూ.5,257.20 కోట్ల రూపాయలు మంజూరు చేస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ జారీ చేసిన జి.ఓ.అర్ టి.నెంబర్.322 ప్రకారం, వరంగల్ ఫేజ్1లో సమగ్ర అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పరిపాలన అనుమతుల వ్యవస్థ ఏర్పాటుకు ప్రస్తుతం 4170 కోట్ల నిధులను వినియోగించనున్నారు. నగరంలో కాలుష్యం తగ్గించడం, మురుగు నీటి పారుదల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడం ఈ ప్రాజెక్టు యొక్క ప్రధాన లక్ష్యం. ఈ ప్రాజెక్టుకు అవసరమైన




నిధులను మూడు వనరుల ద్వారా సమకూర్చనున్నారని తెలిపారు. ఇందులో50 శాతం బాహ్య ఆర్థిక సహాయం (లోన్)25 శాతం కేంద్ర ప్రభుత్వం నుంచి అర్బన్ చాలెంజ్ ఫండ్ (యుసిఎఫ్) 25 శాతం రాష్ట్ర ప్రభుత్వ వాటా గా తెలియజేశారు. ప్రాజెక్టు అమలుకు సంబంధించి జర్మనీకి చెందిన డెవలప్మెంట్ బ్యాంక్ కెఎఫ్డబ్ల్యు ఆసక్తి చూపినట్లు అధికారులు తెలిపారు. ఇప్పటికే ప్రాజెక్టు డీపీఆర్ను పరిశీలించిన కెఎఫ్డబ్ల్యు బృందం సూత్రప్రాయంగా ఆర్థిక సహాయం అందించేందుకు అంగీకరించినట్లు సమాచారం. తదుపరి చర్యల కోసం ప్రాథమిక ప్రాజెక్ట్ రిపోర్ట్ ను అప్లోడ్ చేయాలని సూచించింది. ఈ ఉత్తర్వులు ఫైనాన్స్ శాఖ అనుమతితో జారీ చేసినట్లు ప్రభుత్వం తెలిపింది. ఇకపై ఈ ప్రాజెక్టు అమలుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్కు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ ప్రాజెక్టు పూర్తయితే వరంగల్ నగరంలో మురుగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడంతో పాటు, నగర పరిశుభ్రత మరియు పరా మెరుగుపడనున్నాయని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.



## జాతీయ ప్రాముఖ్యత స్మారక చిహ్నాలుగా శివ తారకేశ్వర స్వామి, గుల్లాల గుడి లు ఎంపిక

### నిబంధనలకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే రెండు నెలల లోపు కేంద్ర పురావస్తు శాఖకు తెలియజేయాలి

### ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధికారి డాక్టర్ నిఖిల్ దాస్

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :**



భారత పురావస్తు సర్వేక్షణ సంస్కృతి మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం, ప్రాచీన స్మారక చిహ్నాలు మరియు పురావస్తు స్థలాలు మరియు అవశేషాల చట్టం, 1958 నిబంధనల ప్రకారం భారత గెజిట్ (ఎక్స్ట్రా ర్డినరీ)లో రెండు ప్రకటనలను జారీ చేసింది. తెలంగాణ రాష్ట్రంలోని ములుగు జిల్లాల్లోని పాలంపెటలో ఉన్న రెండు చారిత్రక దేవాలయాలను జాతీయ ప్రాముఖ్యత స్మారక చిహ్నాలుగా ప్రకటించే ఉద్దేశ్యాన్ని ప్రకటించింది. మొదటిది ఎస్వో 790(ఈ) తేదీ 16 ఫెబ్రవరి 2026, పాలంపెటలోని శివ తారకేశ్వర స్వామి దేవస్థానాన్ని, రెండవది రెండోది 1173(ఈ) తేదీ 6 మార్చి 2026, పాలంపెటలోని గొల్లల గుడిని జాతీయ ప్రాముఖ్యత స్మారక చిహ్నంగా ప్రకటించారు. రెండు జాతీయ స్మారక చిహ్నాలు కాకతీయ కాలపు నిర్మాణ చాతుర్యాన్ని ప్రదర్శించే యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశమైన రామప్ప దేవాలయానికి ప్రసిద్ధి చెందిన చారిత్రక ప్రాధాన్యత కలిగిన పాలంపెట ప్రాంతంలో ఉన్నాయని ఆర్గాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా డాక్టర్ నిఖిల్ దాస్ తెలిపారు. ఈ ప్రకటనల జారీకి దోహదపడినందుకు ములుగు జిల్లా పరిపాలన మరియు తెలంగాణ ప్రభుత్వం అందించిన విలువైన మద్దతు మరియు సహకారాన్ని భారత పురావస్తు సర్వేక్షణ అంగీకరిస్తుందని ప్రకటనలో తెలిపారు. ప్రాచీన స్మారక చిహ్నాలు మరియు పురావస్తు స్థలాలు మరియు అవశేషాల చట్టం, 1958 నిబంధనలకు అనుగుణంగా, ఏవైనా అభ్యంతరాలు లేదా సూచనలు, ఉంటే, సంబంధిత ప్రకటనల ప్రచురణ తేదీ నుండి రెండు నెలల్లోపు డైరెక్టర్ జనరల్, ఆర్కియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, 24 తిలక్ మార్గ్, న్యూ ఢిల్లీ 110001 కు సమర్పించాలని అధికారులు తెలిపారు. ప్రస్తుతం, భారత పురావస్తు సర్వేక్షణ అధికారిక ప్రకటనల ప్రకారం తెలంగాణలో జాతీయ ప్రాముఖ్యత కలిగిన ఎనిమిది స్మారక చిహ్నాలను రక్షి స్తోంది. అయితే, ఈ ప్రకటనలు రాష్ట్రంలోని ఏడు జిల్లాల్లో విస్తరించి ఉన్న నలభై కంటే ఎక్కువ వ్యక్తిగత చారిత్రక నిర్మాణాలు మరియు స్థలాలను కలిగి ఉన్నాయి, ఇది ప్రాంతం యొక్క గొప్ప మరియు వివిధ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబిస్తుంది. భారత పురావస్తు సర్వేక్షణ చారిత్రక, నిర్మాణ మరియు పురావస్తు ప్రాముఖ్యత కలిగిన అదనపు వారసత్వ ప్రదేశాలను గుర్తించడం మరియు డాక్యుమెంట్ చేయడం కొనసాగిస్తుంది. మరియు తెలంగాణ నుండి మరిన్ని అర్హత కలిగిన స్మారక చిహ్నాలను జాతీయ ప్రాముఖ్యత కలిగిన రక్షి త స్మారక చిహ్నాల జాబితాలో చేర్చడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. పాలంపెటలోని ఈ స్మారక చిహ్నాల ప్రతిపాదిత ప్రకటన భవిష్యత్ తరాల కోసం దేశం యొక్క అమూల్యమైన సాంస్కృతిక వారసత్వాన్ని రక్షి ంచడానికి మరియు సంరక్షి ంచడానికి భారత పురావస్తు సర్వేక్షణ యొక్క నిరంతర నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.

## తూర్పు కాంగ్రెస్ లోకి చేరికలు

### కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి కొండా సురేఖ

**వరంగల్ సిటి మార్చి7 ప్రభాతవార్త**



వరంగల్ తూర్పు నియోజకవర్గంలో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు చెందిన పలువురు కాంగ్రెస్ లో చేరారు. గ్రేటర్ వరంగల్ 20వ డివిజన్ పరిధిలోని పలువురు నాయకులు ఆయా పార్టీలకు రాజీనామా చేసి, రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రి కొండా సురేఖ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం ఉంటుందని తెలిపారు. పార్టీలో చేరిన వారందరినీ కాపాడుకునే బాధ్యత తనదేనని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కొత్త, పాత అనే భేదం లేకుండా అందరూ ఐక్యంగా పనిచేసి వరంగల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేయాలని మంత్రి సురేఖ పిలుపునిచ్చారు వివిధ డివిజన్లకు చెందిన కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫుడ్ ఇన్స్పెక్టర్ తనిఖీలు

**వర్ధన్నపేట/మార్చి 07 ప్రభాత వార్త**

వర్ధన్నపేట పట్టణంలోని కిరాణా సముదాయంలో పాడైన పప్పు దినుసులు అమ్ముతున్నారని సమాచారంతో ఫుడ్ సేఫ్ట్ అధికారి కృష్ణమూర్తి ద్వయం తనిఖీలు నిర్వహించారు. గాయత్రి కిరణం లో తనిఖీ చేసి ల్యాబ్ కి పంపించారు. అనంతరం బెకరీ లల్లో తనిఖీ లు చేసి చెత్త బుట్టలను క్లోసింగ్ బుట్టలను ఏర్పాటు చేయాలని హెచ్చరించారు.



## కస్తూర్బా పాఠశాలలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆకస్మిక తనిఖీ

### విద్యార్థుల యోగక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**వర్ధన్నపేట/మార్చి 07 ప్రభాత వార్త**



వర్ధన్నపేట మండలం ఇల్లందలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని (రేబితీజు) స్థానిక శాసనసభ్యులు కేఆర్ నాగరాజు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వసతులు, విద్యాబోధన, విద్యార్థినులకు అందుతున్న భోజన నాణ్యతను ఆయన స్వయంగా పర్యవేక్షి ంచి. విద్యార్థినులకు వడ్డిస్తున్న భోజన పదార్థాలను పరిశీలించి, నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని వంట సిబ్బందిని, వార్డెన్ ను ఆదేశించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

**విద్యార్థినులతో ముఖాముఖి:** అనంతరం తరగతి గదులకు వెళ్లిన ఎమ్మెల్యే, విద్యార్థినులతో సరదాగా ముచ్చటించి. పాఠశాలలో ఎదుర్కొంటున్న మౌలిక సదుపాయాల సమస్యలు, పుస్తకాల పంపిణీ, ఇతర ఇబ్బందుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఏదైనా సమస్య ఉంటే భయపడకుండా నా దృష్టికి తీసుకురండి, వెంటనే పరిష్కరిస్తాం అని విద్యార్థిలను ఉద్దేశించి అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యతో పాటు, అన్ని రకాల వసతులను ఉచితంగా అందించడమే ప్రభుత్వ ధ్యేయం అని విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తెలిపారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 7 ప్రభాతవార్త :**

కాకతీయ యూనివర్సిటీ విద్యా కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నల్లాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ నల్లాని శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళలు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని, మహిళలు తమ హక్కుల గురించి అవగాహన పెంపొందించుకొని



ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. అనంతరం మహిళా అధ్యాపకులను, సిబ్బందిని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ షమీమ్ సుల్తానా, డాక్టర్ ఎస్.ఎస్.స్వర్ణలత, పి.శ్రీదేవి, డాక్టర్ డి.కళ్యాణి, జి.అపర్ణదేవి, బి.సునీత, ఏ.లావణ్య, డాక్టర్ వేణుమాధవ్, డాక్టర్ మాణిక్యం, డాక్టర్ బండి వేణు, ఎం.మనోహర్, కె. శ్రీనివాస్, పి.లక్ష్మయ్య విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

**- డీటీఎఫ్ జనగామ జిల్లా శాఖ డిమాండ్**

జనగామ టౌన్, మార్చి 7 ప్రభాతవార్త :




కస్తూర్బాగాంధీ విద్యాలయాల్లో ఉపాధ్యాయులకు రెగ్యులర్ స్కేల్లో మినిమం పే వర్తింప చేయాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డీటీఎఫ్) జనగామ జిల్లాశాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎండి.షరీఫ్, ఇప్పరాంరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ గత 20ఏళ్లుగా కేజీబీవీ ఉపాధ్యాయులు ప్రభుత్వ ఉపాధ్యాయులతో సమానంగా పనిచేస్తున్నప్పటికీ ప్రభుత్వం వారికి అతితక్కువ వేతనం చెల్లించడం అన్యాయం అన్నారు. ప్రభుత్వ మహిళా ఉపాధ్యాయుల మాదిరిగా 27సాధారణ సెలవులు, 5ఐచ్చిక, 3స్థానిక సెలవులు కూడా వాడుకునే అవకాశం లేదని వారు విచారం వ్యక్తంచేశారు. కేజీబీవీలలో వార్డెన్, కేర్ టేకర్లు లేరని, ఆ బాధ్యతలను కూడా ఎస్ఓలు, సిఆర్టీలు నిర్వహిస్తు పనివత్తిడికి లోనవుతున్నారన్నారు. సమస్యలను పరిష్కరించాలని గత వేసవిలో 28రోజులపాటు సమ్మె చేయగా, ప్రభుత్వం సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చి నేటికి ఏ ఒక్క సమస్యను కూడా పరిష్కరించలేదన్నారు. కనీసం 28రోజుల సమ్మె కాలపు జీతాన్ని ఇవ్వకపోవడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించకుంటే డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ఉద్యమం చేపడుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు బి.చొక్కయ్య, టి.శ్రీనివాసులు, బి.శివరాం, ఎం.యాదయ్య, ఎన్.దూడయ్య, కె.యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో 9నుండి అధ్యాపక అభివృద్ధి కార్యక్రమం

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 7 ప్రభాతవార్త :

విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 9 నుండి 13 వరకు 5రోజులపాటు అధ్యాపక అభివృద్ధి కార్యక్రమం నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్, సదస్సు కన్వీనర్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలిపారు. శనివారం కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ఈ 5రోజుల అధ్యాపక అభివృద్ధి కార్యక్రమంలో ఇంటర్ డిసిప్లినరీ సైన్స్ విభాగాలకు చెందిన అధ్యాపకులు పాల్గొనే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా లెక్కలు, ఫార్మసీ, కంప్యూటర్ సైన్స్ విభాగాలకు చెందిన అధ్యాపకులకు పాల్గొనే అవకాశం ఉండదని తెలిపారు. ప్రారంభ సమావేశానికి ముఖ్య అతిథిగా కేయూ ఉపకులపతి ప్రొఫెసర్ కె. ప్రతాపరెడ్డి, ప్రధాన వక్తగా ప్రొఫెసర్ సత్యనారాయణ పాల్గొననున్నారు. డాక్టర్ సి.హెచ్.మోహన్ రావు, స్టేట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ డాక్టర్ సౌందర్య జోషి, ప్రొఫెసర్ సంజీవరెడ్డి, ప్రొఫెసర్ ఎస్.ఎం.రెడ్డి, ప్రొఫెసర్ హనుమంతు, ప్రొఫెసర్ వాసుదేవరెడ్డి పాల్గొననున్నారు. ప్రారంభ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి అధ్యక్షత వహిస్తారు. ఈ 5రోజుల కార్యక్రమంలో మారుతున్న శాస్త్రసాంకేతిక పరిణామాల నేపథ్యంలో అధ్యాపకులకు ఆధునిక బోధనా విధానాలు, మౌళిక పరిశోధనా పద్ధతులపై అవగాహన కలిగించే అవకాశం ఉంటుందని, 110మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. ఈ సమావేశంలో వైస్ ప్రిన్సిపాల్ రెహ్మాన్, విభాగ అధ్యాపకులు డాక్టర్ ఉష, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ వాణి, దేవేందర్, సతీష్, పి.ఆర్.ఓ డాక్టర్ ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పురుషుని విజయంలో మహిళ ప్రాత కీలకం

**-జిల్లా జడ్జి మహ్మద్ అబ్దుల్ రఫి**

మహబూబాబాద్ టౌన్, మార్చి 7, ప్రభాతవార్త:




ప్రతి పురుషుని విజయంలో మహిళ పాత్ర కీలకమని మహబూబాబాద్ జిల్లా కోర్టు జడ్జి మహ్మద్ అబ్దుల్ రఫి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా న్యాయ సేవాధికార అధికార సంస్థ కార్యదర్శి షాలిని షాకెల్లి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జడ్జి మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర వెలకట్టలేనిదన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి తన వ్యక్తిగత జీవితాలను పంచుకున్నారు. అనంతరం గృహహింస, వరకట్న వేదింపులకు వ్యతిరేకంగా పోరాడుతూ బాధితులకు అండగా నిలుస్తున్న జిల్లాన్యాయ సేవాధికార సంస్థ న్యాయవాదులు కమల్‌కుమార్, రాజమణి, మౌనిక, చిన్న మహేందర్, మున్నా, శ్రీనివాస్, బాలాజీలను అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు స్వాతి మురారి, కృష్ణతేజ్, ప్రేమ్‌చందర్, శ్రావణి, కోర్టుపరిపాలన అధికారి క్రాంతికుమార్, అనిత, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## కొత్తపేట గ్రామాభివృద్ధికై గ్రామసభ

బయ్యారం, మార్చి 7, ప్రభాతవార్త:




బయ్యారం మండలం కొత్తపేట గ్రామపంచాయతీలో గ్రామ కార్యదర్శి అలీ ఆధ్వర్యంలో సర్పంచ్ భూక్య ప్రవీణ్‌నాయక్ అధ్యక్షతన శనివారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధికి సంబందించిన పలు సమస్యల పరిష్కారంపై గ్రామ ప్రజలతో విస్తృతంగా చర్చించారు. గ్రామ మౌలిక వసతులు అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యంతో ముందుక సాగాలని సభలో నిర్ణయించారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌నాయక్ మాట్లాడుతూ గ్రామాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తానని, ఒకొక్క సమస్యను విడతల వారిగా పరిష్కరిస్తామని, గ్రామాభివృద్ధికి ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రావు వీరభద్రరావు, డాక్టర్ ఉస్మాన్, ఏఎన్ఎంలు, సూపర్‌వైజర్లు, ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, గ్రామ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## అంగన్వాడి పిల్లలకు స్కూల్‌యూనిఫాం అందజేత

**-ఎమ్మెల్యే భూక్య మురళినాయక్**

మహబూబాబాద్ అగ్రికల్చర్, మార్చి 7, ప్రభాతవార్త:

మహబూబాబాద్ మండలంలోని వేం నూరు శివారు ఉత్తరతండా గ్రామ పంచాయతీ అంగన్వాడి సెంటర్‌లో పిల్లలకు ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ స్కూల్ యూనిఫాం పంపిణీ చేశారు. అనంతరం అక్షర అభ్యాస కార్యక్రమంలో పాల్గొని పిల్లలతో అక్షర అభ్యాసం చేయించారు. ప్రభుత్వం అందజేస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. అంగన్వాడి టీచర్, ఆయా, పిల్లలు పాల్గొన్నారు.



## గడి పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాలు

**మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానం చేసిన హెచ్ యం నునావత్ రాజు**

కోరుట్ల, ప్రభాతవార్త :



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల పాత్ర అమూల్యం అని ప్రధానోపాధ్యాయులు నునావత్ రాజు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమ మహిళా ఉపాధ్యాయులను సన్మానించి, కేక్ కట్ చేసి, తినుబండారాలను అందించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని, కుటుంబం, సమాజం, విద్య, వైద్యం, విజ్ఞానం వంటి ప్రతి రంగంలో మహిళలు ప్రతిభ కనబరుస్తూ దేశ అభివృద్ధికి విశేషంగా దోహదపడుతున్నారని పేర్కొన్నారు. మహిళలు కేవలం కుటుంబ పరిరక్షకులు మాత్రమే కాకుండా సమాజానికి మార్గదర్శకులు అని, బాలికలు విద్యను అభ్యసించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, తమ ప్రతిభతో సమాజంలో ఆదర్శంగా నిలవాలని సూచించారు. మహిళలకు సమాన హక్కులు, గౌరవం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఉపాధ్యాయులు అబ్దుల్ రవూఫ్, పూర్ణ చందర్, ధన లక్ష్మి ౹ , సుమలత , సరస్వతి, భవాని విద్యార్థులు పాల్గొన్నారు.

## కోరుట్ల ఏరియా ఆసుపత్రిలో స్వచ్ఛభారత్ అభియాన్

కోరుట్ల, ప్రభాతవార్త :




పట్టణంలోని కోరుట్ల ఏరియా ఆసుపత్రిలో స్వచ్ఛభారత్ అభియాన్ లో భాగంగా గౌతమ్ హై స్కూల్ ఎన్సీసీ విద్యార్థు లకు అవగాహన సదస్సు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ సునీత రాణి మాట్లాడుతూ పరిశుభ్రమైన పరిసరాలు మంచి ఆరోగ్యానికి మూలమని తెలిపారు. ప్రతి ఒక్కరు తమ ఇల్లు పాఠశాల చుట్టుపక్కల ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం చెత్త డబ్బాలో వేయాలన్నారు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని వివరించారు. విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత పై అలాగే చేతులు తరచుగా కడుక్కోవడం పరిశుభ్రమైన నీళ్లు తాగడం ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం వంటి అలవాట్లు పాటించడం ద్వారా అనేక వ్యాధులు నివారించవచ్చన్నారు. స్వచ్ఛభారత్ లక్ష్యాలను సాధించేందుకు తమ వంతు బాధ్యతగా పరిశుభ్రతను పాటిస్తామని స్వచ్ఛ తెలంగాణ స్వచ్ఛ భారత్ అనే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం గౌతమ్ హై స్కూల్ విద్యార్థులు ఆసుపత్రి కి విచ్చేసి ఆసుపత్రిలో ఉన్న చెత్త చెదారాన్ని ఎన్సీసీ విద్యార్థులు శుభ్రపరచారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆర్ఎంఓ డా. వినోద్ ఇన్ఫెక్షన్ కంట్రోల్ ఆఫీసర్ డా. రమేష్ శానిటేషన్ సూపర్వైజర్ మర్రి సంతోష్, ఐ సి ఎన్ సురేందర్, జ్యోతిర్మయి గౌతమ్ స్కూల్ ప్రిన్సిపాల్ గోపి, కిజార్, క్రిస్టినా, విజయ నాయక్ స్కూల్ విద్యార్థులు ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ.

మంగపేట ఉన్నత పాఠశాలలో

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం.



**మంగపేట మార్చి7, ప్రభాత వార్త.** ములుగు జిల్లా మంగపేట మండలంలోని జెడ్పి హెచ్ ఎస్ మంగపేట పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి, ప్రధానోపాధ్యాయులు పొదేం మేనక ఆధ్వర్యంలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ఒకరోజు పాటు పాఠశాల పరిపాలనా బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థిని ఎం.డీ జువేరియా ప్రధానోపాధ్యాయురాలిగా బాధ్యతలు చేపట్టారు. అలాగే విద్యార్థులు వివిధ అధికారుల పాత్రలను పోషించారు. ఇందులో ఎం.డి.షబానా మినిస్టర్‌గా, నేహ నౌషిన్ ఆర్జేడీగా, అర్చన జిల్లా కలెక్టర్‌గా, సమీరా జిల్లా విద్యాశాఖ అధికారిగా, వందన ఎమ్మార్వోగా, అసిఫా మండల విద్యాశాఖ అధికారిగా వ్యవహరించారు. విద్యార్థులు ఆయా బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ తరగతులు నిర్వహించడం, పాఠశాల క్రమ శిక్షణను పర్యవేక్షించడం వంటి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాభావం, పరిపాలనపై అవగాహన పెంపొందించడమే లక్ష్యమని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించి, మంచి ప్రతిభ పాటవాలు ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులు కూడా అందించడం జరిగింది. ఈకార్య క్రమంలో ఉపాధ్యాయులు క్రాంతి, నాగేందర్, వెంకటేశ్వర్లు, నాగేశ్వర రావు, అనంతరావు, సతీష్, వెంకటేశ్వర్ రెడ్డి, సునీత, అనసూయ,రాజు, రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాంనగర్‌లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

గోవిందరావుపేట ప్రభాతవార్త.



మండలంలోని రాంనగర్ పంచాయతీ పరిధిలో శనివారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని సర్పంచ్ ఆలోత్ స్రవంతి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ స్రవంతి మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిన విధంగా 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా ఈరోజు గ్రామపంచాయతీ అంగన్వాడి సెంటర్ ప్రభుత్వ పాఠశాల తదితర ప్రాంతాలలో పిచ్చి మొక్కలు లేకుండా శుభ్రం చేయడం జరిగింది అన్నారు. జూన్ వరకు జరిగే ఈ 99 రోజుల యాక్షన్ ప్లాన్ ను సమర్థవంతంగా నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పూణెం కమల వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి స్వర్ణ, ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్, అంగన్వాడి టీచర్ ఆశా వర్కర్, మహిళా సంఘాల సభ్యులు, జిపి సిబ్బంది పాల్గొన్నారు.

## దీర్ఘకాల నీటి సమస్యకు చెక్

**దేవరకొండ, మార్చి 07, ప్రభాత వార్త :** దేవరకొండ మండలం కట్ట కొమ్ము తండా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న వడ్డెర కాలనీలో దీర్ఘకాలంగా ఉన్న నీటి సమస్యను సర్పంచ్ నేనావత్ జ్యోతి పాండు నాయక్ ఆధ్వర్యంలో శనివారం బోర్ మోటర్ బిగించి పరిష్కారం చూపారు. గ్రామంలో ప్రజల సంక్షేమం కోసం పార్టీలకు అతీతంగా కలిసి పనిచేయాలని, గ్రామ అభివృద్ధిలో అందరూ పాలుపంచుకోవాలని సర్పంచ్ పిలుపునిచ్చారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని వడ్డెర కాలనీతో పాటు, పక్కనే ఉన్న పల్లె ప్రకృతి వనంలో ఉన్న మొక్కలకు నీటి కొరతను తీర్చేందుకు చెడిపోయిన బోరుకు కొత్త కరెంటు మోటార్ ను బిగించినట్లు తెలిపారు.వేసవిలో నీటిని చాలా జాగ్రత్తగా వాడుకోవాలని,అనవసరంగా వృధా చెయ్యవద్దని కోరారు.

## మృతురాలి కుటుంబానికి సాయం అందజేత

మానవత్వంతో స్పందించడంలో యువత ముందుండాలి.

అడ్వకేట్ కలకోటి మహేందర్

**గోవిందరావుపేట ప్రభాతవార్త.** మండలంలోని బుస్సాపూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన తిప్పారపు దుర్గమ్మ(75) అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకొని, వారి కుటుంబానికి సాయం చేయాలని ఉద్దేశంతో శనివారం వారి ఇంటికి వెళ్లి 25 కిలోల బియ్యం ప్రజా సంఘాల జేఏసీ నాయకుడు ములుగు జిల్లా సాధన సమితి అధ్యక్షుడు ముంజల బిక్షపతి గౌడ్ ఆధ్వర్యంలో కలకోటి మహేందర్ న్యాయవాది అందించడం



జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రజాసంఘాల జేఏసీ ముంజల బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ, వీలైన మేరకు సాయం అందిస్తూ,మానవతా హృదయాన్ని చాటుకుంటూ ప్రజల గుండెల్లో నిలుస్తున్న పేదల వకీల్ సాబ్ కలకోటి మహేందర్ అనీ అన్నారు. రాకెట్ యుగంలో కూడా కనీసం నిలువ నీడలేని ఇలాంటి పేదవాళ్లు ఉండడం బాధాకరమని అర్హులైన వీరికి ప్రభుత్వం అండగా ఉండాలని అసైన్డ్ భూమి సమితి వ్యవస్థాపక అధ్యక్షులు అడ్వకేట్ కలకోటి మహేందర్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కళాకారుల సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు గోల్కొండ బుచ్చన్న, మృతురాలి కుటుంబ సభ్యులు తిప్పారపు నరసయ్య, శంకర్, సునీత, నావిక, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## పీపుల్స్ ప్రోగ్రెస్ ట్రస్ట్ ఉచిత విద్య గోడ పోస్టర్ ఆవిష్కరణ

ప్రభాతవార్త ఏటూర్ నాగారం మార్చి 7:



యుటిఎఫ్, ఎస్ఎఫ్ఐ ఆధ్వరంలో పీపుల్స్ ప్రోగ్రెస్ ట్రస్ట్ వారి ఉచిత విద్య గోడ పోస్టర్ ఆవిష్కరణ స్థానిక జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పో డెంసమ్మయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాబులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే నిరుపేద విద్యార్థులకు పీపుల్స్ ప్రోగ్రెస్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ప్రైవేట్ పాఠశాలలో 6,7 తరగతులకు అడ్మిన్స్ కొరకు దరఖాస్తు లు స్వీకరించడం జరుగు చున్నదని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా కోరారు .దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేది మార్చి 8 అని, తల్లితండ్రులు లేని పిల్లలకు మొదటి ప్రాధాన్యత ఉంటుందన్నారు . ప్రవేశ పరీక్ష మార్చి 15 ఆదివారం జిల్లా పరిషత్ పాఠశాల ఏటూరునాగారం లో ఉందని తెలిపారు. మరిన్ని వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరని తెలిపారు

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వ్యర్థ పదార్థాల కాల్చి వేత.

మెట్పల్లి అర్బన్,ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా శని వారం రోజున కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. వేంకయ్య అధ్వర్యంలో సిబ్బంది వ్యర్థ పదార్థాలను కాల్చి వేశారు.గత కొన్ని సంవత్సరాల నుంచి కళాశాలలో వృధా పదార్థాలైన పుస్తకాలు,గైడ్ లు, జవాబు పత్రాలతో పాటు కాకతీయ యూనివర్సిటీకీ సంబంధించిన ఇతర పేపర్ లు వంటి వ్యర్థ పదార్థాలను కళాశాల సిబ్బంది కాల్చి వేశారు.రాజు దేవసేన సూచనల మేరకు ఎన్నో సంవత్సరాల నుంచి పేరుకుపోయిన దాదాపు 5 క్వింటాళ్ళ వృధా పదార్థాలను ఆ కళాశాల సిబ్బంది దహనం చేశారు. క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో భాగంగా కళాశాలలో చెత్త, చెదారమంతా ఖాళీ అయ్యిందని ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే వేంకయ్య, వైస్ ప్రిన్సిపాల్ దేవన్నలతో పాటు కళాశాల బోధనా, బోధనేతర సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.అదే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామ సభలో గ్రామ సంబంధిత అన్ని శాఖల అధికారులు పాల్గొనాలి

ఎం.పి. ఓ.కి వినతిపత్రం అందజేసి నపసులాది ముఖేష్

బీఎస్పీ జిల్లా ఇంచార్జ్



**గోవిందరావుపేట ప్రభాతవార్త.**చల్వాయి గ్రామంలో నూతన పాలకవర్గం ఏర్పడినకా జరిగే మొదటి గ్రామ సభా రోజున చల్వాయి గ్రామానికి సంబంధించిన అన్ని శాఖల అధికారులు మరియు స్పెషల్ ఆఫీసర్ పరిపాలనలో ఉన్న కార్యదర్శులు పాల్గొని గ్రామపంచాయతీ సంబంధించిన అన్ని అభివృద్ధి పనులకు సంబంధించిన ఖర్చులు వచ్చిన నిధులు పారదర్శకంగా గ్రామసభలో ప్రజలకు ఆయా వివరాలు తెలియ జేయాలని, అదేవిధంగా వారి అనుభవాలతో గ్రామానికి కావలిసిన అబివృద్ధి పనులపైన సూచనలు ఇవ్వాలని గోవిందరావు పేట ఎం. పి ఓ. ని కొరినరు,అదే విధంగా పంచాయతీ రాజ్ చట్టం ప్రకారంగా సమాచారం ఇవ్వాలి అని, కోరం కు సంబంధించిన గ్రామ జనాభా పాల్గొనేలా గ్రామ కార్యదర్శి కి ఆదేశాలు ఇవ్వాలని ఎం.పీ ఓ.కి పసులాది ముఖేశ్ మరియు గ్రామ యువత బీఎస్పీ నాయకులు వినతిపత్రం ఇవ్వడం జరిగింది..ఈ కార్యక్రమంలో బీఎస్పీ అసెంబ్లీ అధ్యక్షులు కోగిల అజయ్ కుమార్ ,మండల అధ్యక్షులు సంగి శివ గ్రామ యువకులు పాల్గొన్నారు...

## ప్రతి విద్యార్థి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

మహిళా దినోత్సవ వేడుకల్లో సర్పంచ్ శ్రీలత

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం మార్చి 7:** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించు కొని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో శనివారం మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ శ్రీమతి కాకులమర్రి శ్రీలత హాజరై మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మహిళలు సంకల్పిస్తే సాధించలేనిది ఏదీ లేదని




చాటిచెప్పారు. "ఆడపిల్లలు ఆత్మవిశ్వాసాన్ని ఆభరణంగా ధరించి, ఉన్నత చదువులతో సమాజంలో తమకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సాధించుకోవాలి" అని ఆకాంక్షించారు. విద్యార్థినులు స్వయంగా ఆహ్వానించి, ఇంతటి గౌరవాన్ని అందించడం తనను ఎంతో సంతోషంగా ఉందని ఆమె పేర్కొన్నారు. అనంతరం కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు . ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం సర్పంచ్ శ్రీలత దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు మరియు బిఆర్ఎస్ నాయకులు ఎండి ఖాజా పాషా, తాడూరి రఘు, కర్ర రవీందర్, కుమ్మరి చంద్రబాబు, జాడి బోజారావు, కొండాయి చిన్ని, దేపాక శ్రీరాములు, వావిలాల రామ్ నర్సయ్య, కటుకూరి రాఖీ, సాగర్, తదితరులు పాల్గొన్నారు

## సీతారామాంజనేయ ఆలయ అధ్యక్షుడిగా రవి

**మెట్ పల్లి,ప్రభాతవార్త:** మండలంలోని ఆత్మకూర్ సీతారామ్నాజనేయ స్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడిగా మెడిచేలిమేల రవి ని శనివారం ఏకగ్రీవంగా ఎ న్నుకున్నారు. ఈసందర్భంగా సర్పంచ్ చిట్యాల రాజారామ్,వీడిసి అధ్యక్షులు పుర్రె రమేష్, గ్రామస్తుల సమక్షంలో ఆలయ కమిటీని ప్రకటించారు. ఈకార్యక్రనమలో ఆలయ తాజా మాజీ అధ్యక్షులు తిపిరెడ్డి జీవన్ రెడ్డి,స్వాములు దుద్దుల తిరుపతి,కాటిపెల్లి సురేష్ రెడ్డి, లక్కం మహిపాల్, పూండ్ర సత్యనారాయణ, కుంట సాయిరెడ్డి,భూమేష్, చౌటుపల్లి మల్లేష్, దేశావేని సత్యనారాయణ, పాలెపు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## సీడ్ ప్రీ అండ్ ప్రైమరీ స్కూల్ లో అంతర్జాతీయ మహిళాదినోత్సవం

కాజీపేట్ మార్చి07(ప్రభాత వార్త)



విష్ణుపురి,సోమిడి,అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సీడ్ ప్రీ అండ్ ప్రైమరీ స్కూల్ ఆధ్వర్యంలో 63వ డివిజన్కార్పొరేటర్,విజయశ్రీ సయ్యద్ రజాలిని కలిసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ ఎం.సుమలత మాట్లాడుతూ,మహిళలు సమాజానికి శక్తి. మహిళలు నాయకత్వం వహించినప్పుడు సమాజ అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుంది." అని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహణ

నడికుడ,మార్చి07(ప్రభత వార్త ):



మార్చి 8న జరుపుకునే ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే సందర్భంగా పులిగిల్ల పాఠశాలలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుల్యాల సంపత్రెడ్డిమాట్లాడుతూ.మహిళలు సమాజ అభివృద్ధికి ఎంతో ముఖ్యమని తెలిపారు. ఒక మహిళ చదివితే ఒక కుటుంబం మాత్రమే కాదు మొత్తం సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. మహిళలకు గౌరవం ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు కటుకోజ్వల సతీష్ మాట్లాడుతూ మహిళలు కుటుంబం మరియు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. బాలికలకు మంచి విద్య అందించాలి, మహిళలను గౌరవించాలి అని విద్యార్థులకు సూచించారు.ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న ఉమా, పద్మ, కవిత, నిరోషా, అంగన్వాడీ టీచర్ రాజేశ్వరి, అటెండర్ సూరమ్మలను శాలువాలు, పూలతో ఘనంగా సన్మానించారు.మన దేశంలో ఎన్నో గొప్ప మహిళలు ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారని, అందులో సరోజినీ నాయుడు , కల్పనా చావ్లా , ఇందిరా గాంధీ వంటి మహిళలు తమ ప్రతిభతో చరిత్ర సృష్టించారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రదీప్, కార్తీక్, విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నానో ఎరువుల వాడకంపై అవగాహన సదస్సు

రామన్నపేట, మార్చి 7 ప్రభాతవార్త

మండలంలోని ఇంద్రపాలనగరం రైతు వేదికలో శనివారం మండల వ్యవసాయ అధికారి అజాజ్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో సమగ్ర వ్యవసాయం, నానో ఎరువుల వాడకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆజాజ్అలీ ఖాన్ తో పాటు గ్రామ సర్పంచ్ గర్దాసు విక్రమ్ లు మాట్లాడుతూ నానో ఎరువుల వాడకంలో రైతులు మెళకువలను తెలుసుకొని సాంకేతిక పరిజ్ఞానం పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నల్ల జయసుధ స్వామి, మందడి విద్యాసాగర్ రెడ్డి ,రాజన్న గారి రమేష్, రవ్వ నరసింహ, జిల్లా ధనంజయ, గర్దాస్ వెంకటేష్, శివగల్లా ముత్యాలు, తుమ్మల శేఖర్ ,బోనగిరి సంజీవ, వెలిమినేటి నరేష్, గడ్డం సాయి, కూసుకుంట్ల సత్తయ్య, వీర్లపల్లి రమేష్ ,జిట్టబోయిన వెంకటేష్, రాధారపు నరసింహ, రాధారపు మల్లేష్, రాస సత్తయ్య,, గిరిబాబు, పగడాల సుదర్శన్, నీరుడు వెంకటేష్, మంటి బిక్షం, భూతం బిక్షం, మేకల నరేందర్, చిందం బిక్షపతి, కూసుకుంట్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

## ధర్మసాగర్ జడ్పీహెచ్ఎస్ బాలికలు లో ఘనంగా వార్షికోత్సవం

ధర్మసాగర్, మార్చి 7 (ప్రభాతవార్త):

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో శనివారం పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంగళ మురళి ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ధర్మసాగర్ సర్పంచ్ మాచర్ల జ్యోతి ఏలియా మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన సకల సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుని అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని సూచించారు. రానున్న పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులను ఉపాధ్యాయులు సమగ్రంగా సిద్ధం చేయాలని, విద్యార్థులు కూడా కష్టపడి




చదివి మంచి ఫలితాలు సాధించాలనిఆకాంక్షి ంచారు.వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, యోగ మరియు కుంగ్ ఫు ప్రదర్శనలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొంతం కొమురమ్మ, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో ర్యాంకు సాధించిన ఆశిష్ ని అభినందించిన విష్ణు



మార్చి 07, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:ఇటీవలే విడుదలైన యూపీఎస్సీ ఫలితాల్లో జాతీయ స్థాయిలో 678 ర్యాంకు సాధించిన హనుమకొండ వాస్తవ్యుడు అయిన అనిశెట్టి ఆశిష్ ని వరంగల్ పశ్చిమనియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అల్లుడు రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డి అభినందించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గంలోని యువత అందరూ చదువుల్లో పోటీ పడాలని ఆశిష్ లాంటి వారికి తమ ప్రోత్సాహం ఎప్పటికీ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన నాయకులు విష్ణు గారితో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు తాడిశెట్టి విద్యాసాగర్, ఆర్టీఐ మెంబర్ కాంగ్రెస్ యూత్ నాయకులు పల్లకొండ సతీష్, రాహుల్ రెడ్డి,నలుబోల సతీష్ బయ్యగోని కుమారస్వామి,నలుబోల కార్తీక్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా చుంచు రాజేందర్ జన్మదిన వేడుకలు

మార్చి 07, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :



సమసమాజ స్థాపనే లక్ష్యంగా పేద ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న నీలి రాజ్య సైనికుడు చుంచు రాజేందర్ అని మహాజన సోషలిస్టు పార్టీ జాతీయ నాయకుడు మంద కుమార్ మాదిగ, జాతీయ మాల మహానాడు ఉపాధ్యక్షుడు మన్నె బాబురావు, ఎంఆర్పీఎస్ రాష్ట్ర నేత పుట్ట రవి మాదిగ పేర్కొన్నారు.శనివారం హనుమకొండలోని హరిత కాకతీయ హోటల్లో దళిత సంఘాల ఆధ్వర్యంలో దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు చుంచు రాజేందర్ చేత కేక్ కట్ చేయించి శాలువాలతో ఘనంగా సత్కరించారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ మహనీయులు కలలు కన్న అసమానతలు లేని సమసమాజం కోసం చుంచు రాజేందర్ అహర్నిశలు శ్రమిస్తున్నారని అన్నారు. ఆయన ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించి పేదలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షి ంచారు.ఈ సందర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడుతూ తన జీవితాంతం పేద ప్రజల సమస్యలపై పోరాడుతూ ఈ దేశ మూలవాసుల ఆశయ సాధన అయిన సమసమాజం కోసం కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్, జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అంకేశ్వరపు రాంచందర్ రావు, సామాజిక న్యాయవేదిక రాష్ట్ర అధ్యక్షుడు సాంబయ్య యాదవ్, ఎంఆర్పీఎస్ సోషల్ మీడియా ఇన్చార్జి మంద వర్ధన్ కుమార్, నాయకుడు నేరెళ్ల బసవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవానికి పటిష్ట ఏర్పాట్లను సిద్ధం చేయాలి



మార్చి 07, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం హనుమకొండలోని కాళోజీ కళా క్షేత్రంలో నిర్వహించే మహిళా దినోత్సవ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు అధికారుల సమన్వయంతో పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ఆదేశించారు.శనివారం హనుమకొండలోని కుడా కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నేపథ్యంలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలపై కలెక్టర్ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం నేపథ్యంలో మహిళా శక్తిని చాటి చెప్పే విధంగా వివిధ కార్యక్రమాల రూపకల్పన, నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షి ంచారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం అని పురస్కరించుకొని సోమవారం(09/03/2026)రోజున సాయంత్రం నాలుగు గంటల నుండి హనుమకొండ బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నేపథ్యంలో ప్రత్యేకంగా పటిష్ట ఏర్పాట్లను అధికారులు సిద్ధం చేయాలన్నారు. హనుమకొండ, జిడబ్ల్యూఎంసి పరిధిలోని మహిళలు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొనేలా చూడాలని అధికారులకు సూచించారు. మహిళలతో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.వివిధ స్టాల్స్ సిద్ధం చేయాలన్నారు. డీఆర్డీఏ, మెప్మా శాఖలు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలన్నారు. కార్యక్రమంలో మహిళలు, ఆర్పీలు హాజరయ్యేలా చూడాలన్నారు. వీఐపీలు మహిళలు అధిక సంఖ్యలో వస్తున్న నేపథ్యంలో ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలన్నారు. వేదిక అలంకరణ, విద్యుత్ దీపాలు, తాగునీరు తదితర సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు. అధికారులకు ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, కుడా సీపీవో అజిత్ రెడ్డి, డీఆర్డీవో మేన శ్రీను, మెప్మా పీడీ జోనా, ఉపాధి కల్పన అధికారి మల్లయ్య, డిడబ్ల్యువో విశ్వజ, తహసిల్దార్ రవీందర్ రెడ్డి, షీ టీం ఇన్స్పెక్టర్ సుజాత , మెప్మా కో ఆర్డినేటర్ రజిత రాణి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ముగిసిన తొలి విడత వార్డు సభ్యుల శిక్షణ

అడ్డగూడూరు,మార్చి 07 ప్రభాత వార్త

:గత ఐదు రోజులుగా పట్టణ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో కొనసాగుతున్న గ్రామ పంచాయతీ వార్డు సభ్యుల మొదటి విడత శిక్షణ కార్యక్రమం శనివారం ముగిసింది. మండల కేంద్రంతో పాటు చౌల్లరామారం, గట్టుసింగారం, లక్ష్మీదేవికాలువ, ధర్మారం, కంచనపల్లి, రేపాక గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న 76మంది వార్డు సభ్యులకు విధులు, బాధ్యతలు, పంచాయతీరాజ్ చట్టంపై శిక్షణ ఇచ్చినట్లు ఎంపీడీవో శంకరయ్య. అనంతరం వార్డు సభ్యులకు శిక్షణ పత్రాలను కూడా అందించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీవో నవీన్, మాస్టర్ ట్రైనర్లు, ఆయా గ్రామాల ఉపసర్పంచ్లు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## సురేఖ మండల సమాఖ్యలో మహిళా దినోత్సవ వేడుకలు

**శాయంపేట, మార్చి 7 (ప్రభాతవార్త):**




శాయంపేట మండల కేంద్రంలోని సురేఖ మండల సమాఖ్య కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ముందస్తుగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ మేరకు సురేఖ మండల సమాఖ్య అధ్యక్షురాలు గడిపే సుమలత కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, మహిళ లేనిదే సృష్టి లేదని పేర్కొన్నారు. నేటి పోటీ ప్రపంచంలో మహిళలు వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచి మహిళా శక్తిని చాటుతున్నారని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తూ కుటుంబ ఆర్థిక స్థితిని బలోపేతం చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా మండల సమాఖ్యలో పనిచేస్తున్న సీసీ జిన్నా మంజుల, అకౌంటెంట్ గోలి అనిత, అటెండర్ పాపని మంజులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం వేణుగోపాలరావు, సీసీలు విజయకుమార్, శ్రీనివాసరావు, సురేఖ మండల సమాఖ్య కోశాధికారి దాసరి కల్పనాదేవి, వివో అధ్యక్షురాళ్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## నిషేధిత గుట్కా పట్టివేత - విక్రయదారుడు అరెస్ట్

**ఆత్మకూరు ప్రభాతవార్త, మార్చి 7**



:ప్రభుత్వం నిషేధించిన గుట్కా ప్యాకెట్లను విక్రయిస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసి గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటన ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని పెంచుకులపేట గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. సీఐ సంతోష్ తెలిపిన వివరాల ప్రకారం, పెంచుకులపేట గ్రామానికి చెందిన బిట్ల మధుకర్ తన శ్రీరామ కిరాణం షాపులో నిషేధిత పొగాకు ఉత్పత్తులైన అంబర్, గుట్కా, ఆర్ ఆర్, అన్నా ఆర్ టొబాకో ప్యాకెట్లను నిల్వ చేసి విక్రయిస్తున్నట్లు సమాచారం అందింది. దీనిపై పోలీసులు దాడి చేసి సుమారు రూ.4,300 విలువైన గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో నిందితుడు మధుకర్‌ను అరెస్టు చేసి అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు సీఐ తెలిపారు. పెట్రోలింగ్ నిర్వహించి నిందితుడిని పట్టుకున్న వారిలో హెడ్ కానిస్టేబుల్ జి. శ్రీనివాస్, కానిస్టేబుళ్లు ప్రవీణ్ మరియు శ్రీనివాస్ ప్రసాద్ పాల్గొన్నారు.

## ముదిరాజ్ సర్పంచులను సన్మానించిన పి ఆర్ ముదిరాజ్ సేవాసమితి

**రాయపర్తి ప్రభాతవార్త మార్చ్ 07**

రాయపర్తి వార్తా ప్రతినిధి:కొద్ది రోజుల క్రితం గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన ముదిరాజ్ బిడ్డలకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందిగట్టికల్లు సర్పంచ్ గా విజయం సాధించి చెవ్వ హేమలత కాశీనాథం మరియు కొండాపురం సర్పంచ్ గా కనుకుంట్ల మంజుల అశోక్ అలాగే మొరిపిరాలఉప సర్పంచ్ గా కుక్కల మహేందర్ ను ముదిరాజ్ మహాసభల రాష్ట్ర కార్యవర్గం సభ్యులు జిల్లా కార్యవర్గం సభ్యుల సమక్షంలో రాయపర్తి మండలం ముదిరాజ్ మహాసభల మండల అధ్యక్షుడు ముద్రబోయిన వెంకటేశ్వర్లు సన్మానించడం జరిగిందిఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా మాజీ కౌన్సిలర్ పెసరరాజు మరియు పులి సదానందం జిల్లా సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందాలి

**ఎం.ఈ.ఓ ఎన్. విజయ్ కుమార్**

**ఆత్మకూరు: ప్రభాతవార్త, మార్చి 7**

విద్యార్థులు బాగా చదువుకొని దేశానికి ఉపయోగపడే మంచి పౌరులుగా ఎదగాలని ఆత్మకూరు మండల విద్యాశాఖ అధికారి ఎన్. విజయ్ కుమార్ అన్నారు. శనివారం పీఎం శ్రీ అక్కంపేట ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వృత్తులకు పునాది వేసే ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనదని తెలిపారు. దేశ భవిష్యత్తు తరగతి గది నాలుగు గోడల మధ్య రూపుదిద్దుకుంటుందని, ఆ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ పెంపొందించేందుకు స్వయం పరిపాలన దినోత్సవం వంటి కార్యక్రమాలు



ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో మంచి ఉపాధ్యాయులుగా ఎదిగి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షి ంచారు. అనంతరం స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కస్తూరిబా పాఠశాలలో గ్రంథాలయం ప్రారంభం

**ధర్మసాగర్ మార్చ్ 8 (ప్రభాతవార్త)**



:మండలంలోని ముప్పారం కస్తూర్బా పాఠశాలలో ఏర్పాటుచేసిన నూతన గ్రంథాలయాన్ని గ్రామ సర్పంచ్ గుంటుపల్లి రేణుక వెంకట్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హై స్కూల్ నుంచి ఇంటర్ విద్యార్థులు చదువుకునే విధంగా అన్ని రకాల పుస్తకాలతో పాటు పోటీ పరీక్షల కోసం విద్యార్థుల్ని నిష్ణాతులుగా తీర్చిదిద్దే పుస్తకాలు కూడా అందుబాటులో ఉండడం ఆహ్వానించగా పరిణామం అని, నూతన గ్రంథాలయాన్ని విద్యార్థులు ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో అనిల్ కుమార్, గ్రామపంచాయతీ సెక్రటరీ ఆకారపు సురేష్, ఎస్ ఓ మాధవి, ఇంద్రభ కమిటీ సభ్యుడు కోతి సాంబరాజు, గ్రామ కాంగ్రెస్ నాయకులు చిట్యాల భరత్ తదితరులు పాల్గొన్నారు

## రాయపర్తి రాజీవ్ చౌరస్తాలో సాయంత్రమైతే వెలగని హైమస్ లైట్లుఇబ్బందులు పడుతున్న వాహనదారులు

**రాయపర్తి ప్రభాతవార్త మార్చి07**

గత ప్రభుత్వ వీధిలైట్ల సుందరీకరణతో ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాల ఏర్పాటు కరెంటు ఆదా చేసేందుకు అతి తక్కువ ఖర్చుతో ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు చేశారు. ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు చేసినారు కానీ, రాయపర్తి రాజీవ్ చౌరస్తా నడికూడలిలో సాయంత్రం అయ్యేసరికి చీకటిగా ఉండి అటు కొండూరు రోడ్డు ఇటు అన్నారం రోడ్డు ఖమ్మం వరంగల్ హైవేపై వాహనాల రద్దీతో రోడ్డు దాటాలంటే ఇబ్బంది పడుతున్న ప్రజలు వాహనదారులు. అప్పుడప్పుడు ఆక్సిడెంట్లు కూడా జరుగుతున్నా పట్టించుకోని ప్రజా ప్రతినిధులు అధికారులు. రాయపర్తి లో నాలుగు మూలల కూడలి వద్ద అన్ని లైట్లు వచ్చే విధంగా చూడాలని రాయపర్తి గ్రామ ప్రజలు కోరుతున్నారు. ప్రజా ప్రతినిధులు అధికారులు తక్షణమే స్పందించి ఈ యొక్క సౌకర్యాన్ని కల్పించాలని ప్రజలు వాపోతున్నారు.

## కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

**భీమదేవరపల్లి: మార్చి 7 (ప్రభాతవార్త)**



హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని గట్ల నర్సింగాపూర్ గ్రామ సర్పంచ్ అజయ్ కుమార్ చేతులమీదుగా కల్యాణ లక్ష్మి ్మ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ పేదింటికి ఇది గొప్ప వరం అందరూ ప్రభుత్వ అందించే పథకాలను వినియోగించుకోవాలని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అదనపు గిర్ధవర్ రాజు, గ్రామ కార్యదర్శి మధు , గ్రామ పాలన అధికారి అరవింద్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తురక కాశ రుణాలకు గడువు పెంచాలి

**ఆత్మకూరు ప్రభాతవార్త మార్చి 7**



తురక కాశ బండ కార్మికులకు పనిముట్లు, జనరేటర్ రుణ దరఖాస్తులకు మరో వారం గడువు పొడిగించాలని తెలంగాణ తురక కాశ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ వలి ప్రభుత్వాన్ని కోరారు. సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఇమామ్ పాషా అధ్యర్థిత రాష్ట్ర కమిటీ సభ్యులు శుక్రవారం సచివాలయంలో మైనార్టీ శాఖ మంత్రి ముహమ్మద్ అజారుద్దీన్‌కు మెమోరెండం సమర్పించారు. సయ్యద్ వలి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా 6 లక్షల తురక కాశ కార్మికులు ఉన్నారని, గత వారం ప్రభుత్వం ఇచ్చిన గడువులో కుల సర్టిఫికెట్లు, ఆన్‌లైన్ దరఖాస్తుల్లో ఇబ్బందులు ఎదురయ్యాయని తెలిపారు. "మరో వారం గడువు పొడిగిస్తే పూర్తిస్థాయిలో లబ్ధి చేకూరుతుంది. అలాగే, 5,000 పనిముట్లు, జనరేటర్ యూనిట్లు కేటాయించాలి" అని మంత్రిని విజ్ఞప్తి చేశారు. గత 10 సంవత్సరాలు మునుపటి ప్రభుత్వాలు తమకు ప్రత్యేక రుణాలు కల్పించలేదని, కానీ కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుర్తించి సహాయం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి అజారుద్దీన్ సానుకూలంగా స్పందించి, "అన్ని విషయాలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తాను" అని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు సయ్యద్ హైదర్ (సిద్దిపేట), షేక్ మోలానా తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కెఆర్.దిలీప్

**కాజీపేట్ మార్చి07(ప్రభాత వార్త)**



45 వ డివిజన్ కీ చెందిన కీ,శే నార్లగిరి కరుణాకర్ కుమార్తె వివాహానికి హాజరైనా జిల్లా యువజన కాంగ్రెస్అధ్యక్షులు, కె.ఆర్ దిలీప్ రాజ్, సౌమ్య హాజరై నూతన వధూవరులను ప్రవళిక, శ్రవణ్ కుమార్ నీ అక్షి ంతలతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ నాయకులు, కర్ర.హరీష్ రెడ్డి, ఆటో యూనియన్ పెద్దలు, మధు, తదితరులు పాల్గున్నారు.